WWW.nindam.co.in
Andhrapradesh
తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, జనవరి 13, 2024 | సంపుటి - 20 | సంచిక 125 | వెల - 6 | పేజీలు - 12

శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

యాగశాల ప్రవేశంతో ఉత్సవాలకు శ్రీకారం

నినాదం, నంద్యాల :

శ్రీశైల మహాక్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభ మయ్యాయి. శుక్రవారం నుంచి పంచాహ్నిక దీక్షలతో 7 రోజులపాటు ఈ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఉదయం శాస్త్రోక్తంగా స్వామివారి యాగశాల ప్రవేశంతో సంక్రాంతి బ్రహ్మోత్స వాలకు ఆలయ ఈవో పెద్దిరాజు, అర్చకులు శ్రీకారం చుట్టారు.

2లో..

వైసిపికి షాకులమీద షాకులు

టిక్కెట్ వ్యవహారంతో జారుకుంటున్న నేతలు

టిడిపిలో చేరనున్న పార్థసారథి, పెండెం దొరబాబు

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల హీటెక్కింది. సర్వేల ఆధారంగా సిట్టింగ్ సీట్లను వైసీపీ మారుస్తుండంతో కొందరి నేతలకు మింగుడు పడడం లేదు. టికెట్ దక్కని నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. కొందరు తెలుగుదేశంపార్టీలో చేరగా, మరి కొందరు చేరేందుకు సిద్ధం అవుతున్నారు.

నినాదం, అమరావతి :

అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు వైసీపీ ఇంచార్జీలను ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. ఆ అభ్యర్థే ఎన్నికల్లో పోటీ చేస్తారని పార్టీ స్పష్టంచేసింది. టికెట్ దక్కదని తెలిసి పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే సీనియర్ నేత సి రామచంద్రయ్య, కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ అధికార పార్టీకి రాజీనామా చేశారు. వారి బాటలో పార్థసారథి, పెండెం దొరబాబు చేరబోతున్నారు. మాజీ మంత్రి, సీనియర్ నేత పార్థసారథి వైసీపీని వీడేందుకు సిద్ధమయ్యారు. పెనమలూర్ టికెట్ విషయంలో హైకమాండ్ నుంచి స్పష్టత లేదు. సీఎం జగన్‌ను కలిసినప్పటికీ హామీ రాలేదు. పెనమలూర్ కాకుండా గన్నవరం టికెట్ ఇస్తామని ప్రతిపాదన చేశారని తెలిసింది. అక్కడి నుంచి పోటీ చేసేందుకు పార్థసారథి సుముఖంగా లేరు. పెనమలూర్ నియోజకవర్గంతో తనకు 25 ఏళ్ల అనుబంధం ఉందని చెబుతున్నారు. ఇక్కడి నుంచి కాకుండా గన్నవరం టికెట్ ఎందుకు ఇస్తానని చెబుతున్నారని అడిగారు. శుక్రవారం హైదరాబాద్‌లో చంద్రబాబుతో భేటీ అవుతారు. తెలుగుదేశం పార్టీలో చేరతారని అతని అనుచరులు చెబుతున్నారు. పెనమలూరు టికెట్ ఇస్తామని మాట ఇచ్చారని, అందుకే టీడీపీలో చేరనున్నారని

2లో..

ఎందుకు దూరం పెట్టారో తెలియదు

అసభ్య పదజాలంతో మాట్లాడకపోవడమే అనర్హతేమో

వైకాపా ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

ఆరోగ్యశ్రీ సేవలు ప్రతి ఒక్కరికీ తెలుపాలి

గ్రామాల వారీగా ప్రజలకు తెలియచేయాలి

సకాలంలో వైద్యం, మందులు అందేలా చేయాలి

ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం జగన్ ఆదేశాలు

2లో..

ఎన్నికల కోసం క్యాడర్ సన్నద్ధత

25 నుంచి రీజినల్ సమావేశాలకు వైసిపి నిర్ణయం

అమరావతి :

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. కీలక సమావేశాల నిర్వహణకు అధికార వైఎస్సార్‌సీపీ సిద్ధమైంది. పార్టీ కేడర్‌కు ఎన్నికలకు సన్నద్ధం చేయడమే లక్ష్యంగా..

2లో..

బెయిల్‌పై నేడు పూచీకత్తు సమర్పించనున్న బాబు

నినాదం, అమరావతి :

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు శనివారం సీఐడీ కార్యాలయానికి వెళ్లనున్నారు. బెయిల్ వచ్చిన క్రమంలో ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇసుక, మద్యం కేసుల్లో పూచీకత్తు సమర్పించనున్నారు. ఇప్పటికే చంద్రబాబుకు హైకోర్టు ఈ మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ ఇచ్చింది. వారం రోజుల్లో దర్యాప్తు అధికారి ఎదుట హాజరై పూచీకత్తు సమర్పించాలని న్యాయ స్థానం ఆదేశించింది. కాగా.. చంద్రబాబుపై ఉన్న మూడు కేసులపై

నేరపూరిత వైసిపితో యుద్ధం చేస్తున్నాం

యువజనోత్సవాల్లో జనసేనాని పవన్

అమరావతి : నేరపూరిత వైసీపీతో బలంగా పోరాడుతున్నానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలిపారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శుక్రవారం

దేశానికి ఆదర్శంగా యువత నిలవాలి

స్వామి వివేకానంద స్ఫూర్తితో సాగాలి

ఆయా రంగాల్లో ఉన్నత శిఖరాలు చేరాలి

యువజనోత్సవాల్లో మంత్రి రోజా పిలుపు

నినాదం,విజయవాడ :

నేటి యువత దేశానికే ఆదర్శంగా నిలవాలని, యూత్ ఐకాన్ లుగా తయారవ్వాలని, స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖా మాత్యులు ఆర్.కే. రోజా పిలుపునిచ్చారు.

మిగతా 2లో

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

పలు రకాలుగా ఆందోళనలు

రోడ్లపై పిండివంటలతో మహిళల నిరసనలు

నినాదం, అమరావతి :

డిమాండ్ల సాధన కోసం గత 32 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్ వాడీల కొనసాగుతోంది. శుక్రవారం జిల్లాలో అంగన్‌వాడీలు పలు విధాలుగా నిరసన తెలిపారు. మామిడి కుదురు తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్ వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా

మిగతా 2లో

లోకేశ్‌ను సిఎం చేయడమే బాబు లక్ష్యం

టీడీపీ నుంచి వైసీపీలో చేరిన విజయవాడ ఎంపీ కేశినేని నాని మరోసారి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయవాడలో శుక్రవారం నిర్వహించిన కార్య క్రమంలో ఆయన మాట్లాడారు.

విజయవాడ ఎంపి కేశినేని నాని విమర్శలు

నినాదం,అమరావతి :

ఏపీలో అధికారం కోసం చంద్రబాబు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కూడా మోసం చేస్తారని, తన కొడుకు నారా లోకేష్‌ను సీఎం చేయాలన్నదే ఆయన లక్ష్యమని పేర్కొన్నారు. రెండు సార్లు టీడీపీ ఎంపీగా గెలిచానని, విజయవాడలో కార్పొరేషన్‌తో పాటు సర్పంచు, ఎంపీటీసీ, జడ్పీ,

2లో..

అత్యంతం పొడవైన సముద్ర సేతు

అటల్ బ్రిడ్జికి ప్రధాని మోడీ ప్రారంభం

నినాదం, ముంబై :

దేశంలోనే అత్యంత పొడవైన సముద్రపు వంతెన అటల్ సేతుని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ముంబయిలోని సేవ్రీ నుంచి రాయ్‌గఢ్ జిల్లాలోని నవా శేవాను కలుపుతూ ఈ బ్రిడ్జ్‌ని నిర్మించారు. సాధారణంగా ముంబయి నుంచి నవీ ముంబయికి చేరుకోవాలంటే గంటన్నర ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఈ వంతెన అందుబాటులోకి రావడం వల్ల 20 నిముషాల్లోనే చేరుకోవచ్చు. మొత్తం 21.8 కిలోమీటర్ల పొడవున్న ఈ వంతెనలో దాదాపు 16 కిలోమీటర్ల మేర నిర్మాణం అరేబియా సముద్రంపైనే ఉంటుంది. భూకంపాలు వచ్చినా చెక్కు చెదరకుండా ఉండేలా పటిష్ఠంగా ఈ వంతెనను నిర్మించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.17,840 కోట్లు ఖర్చు చేసింది. ఆరు లేన్స్ ఉంటాయి. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు వాణిజ్య పరంగానూ ఇది ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు వెల్లడించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ జ్ఞాపకార్థం ప్రభుత్వం ఈ వంతెనకు అటల్ బ్రిడ్జి అని పేరు పెట్టింది. ప్రత్యేకత ఏంటంటే...ఈ వంతెనపై ఓపెన్ టోలింగ్ సిస్టమ్ ఉంటుంది. అంటే...వాహనం ఆగకుండానే ఆ టోల్ గేట్‌ని దాటుకుంటూ వెళ్లిపోవచ్చు. ఆటోమెటిక్‌గా టోల్ ఛార్జ్‌లు డెబిట్ అయిపోతాయి. టోల్ ధర రూ.250గా నిర్ణయించారు. 2016లో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రాజెక్ట్‌కి శంకుస్థాపన చేశారు. దాదాపు ఏడేళ్ల పాటు శ్రమించి దీన్ని పూర్తి చేశారు. ముంబయి ఎయిర్‌పోర్ట్‌కి, జవహర్‌లాల్ ఎయిర్‌పోర్ట్‌ని లింక్ చేయనుంది ఈ వంతెన. అయితే..బైక్‌లు,

2లో..

నినాదం

శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాలలో భాగంగా సకల దేవతలకు ఆహ్వానం పలుకుతూ సాయంత్రం ధ్వజారోహణం, ధ్వజపటం ఆవిష్కరించ నున్నారు. బ్రహ్మోత్సవాలకు భక్తులకు స్వాగతం పలుకుతూ శ్రీశైలం ముఖద్వారం నుంచి శ్రీశైలం వరకు రహదారి మార్గంలో స్వాగతతోరణాలు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు నుంచి స్వామి, అమ్మవార్లకు వాహన సేవలు నిర్వహిస్తారు. 13వ తేదీన భృంగివాహనసేవ, 14న రావణవాహనసేవ, 15వ తేదీ మకరసంక్రాంతి పర్వదినం రోజున నందివాహనసేవ, స్వామి, అమ్మవార్లకు బ్రహ్మోత్సవ కల్యాణం, 16వ తేదీన కైలాసవాహనసేవ, 17 వతేదీన యాగపూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం, సదస్యం, నాగవల్లి, ధ్వజావరోణ కార్యక్రమాలు, 18 వ తేదీన రాత్రి జరిగే పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవలతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఉత్సవాల సందర్భంగా ఈ నెల 12 నుంచి 18 వరకు ఆర్జిత, ప్రత్యక్ష, పరోక్షసేవలైన రుద్రహోమం, చండీహోమం, మృత్యుంజయహోమం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం, స్వామి, అమ్మవార్ల కల్యాణం, ఏకాంతసేవలను నిలుపుదల చేశారు.

దేశానికి ఆదర్శంగా యువత నిలవాలి

జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి జాతీయ యువజన దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత వేడుకగా నిర్వహించారు. యువజన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి రోజా మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక అని నేటి యువత అన్ని రంగాల్లో తమ ప్రాముఖ్యతను చాటుకోవాలని ఆకాంక్షించారు. స్వామి వివేకానంద ప్రసంగాలను ఆదర్శంగా తీసుకుని యువత ఆయా రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. కడివెడు కబుర్ల కన్నా గరిటెడు ఆచరణ మేలు అని అన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్లు యువత శక్తిపై అపార నమ్మకాన్ని ఉంచి వారి అభ్యున్నతి కోసం మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని మంత్రి ఆర్.కె. రోజా తెలిపారు. స్వామి వివేకానంద యువతకు మార్గనిర్దేశం చేశారని, ఆయన ఆశయాలకు, ఆకాంక్షలకు, స్ఫూర్తికి అనుగుణంగా యువత నడిస్తే వారికి తిరుగుండదని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యులు ఆర్.కే. రోజా పేర్కొన్నారు. హిందూ యోగిగా స్వామి వివేకానంద మన దేశ సంస్కృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని విదేశాల్లో చాటి చెప్పిన తొలి వ్యక్తి అని కొనియాడారు. స్వామి వివేకానంద స్థాపించిన రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ లు నేడు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నాయని వివరించారు. అందుకనే 120 సంవత్సరాల తరువాత కూడా స్వామి వివేకానంద గొప్పతనాన్ని ఇప్పటికీ చెప్పుకుంటు న్నామన్నారు. స్వామి వివేకానంద మన దేశంలో జన్మించటం మనం చేసుకున్న అదృష్టమని మంత్రి ఆర్. కె. రోజా పేర్కొన్నారు. నేటి యువత మందలో ఒకరిగా కాదు వందలో ఒకరిగా నిలవటానికి వారి వారి రంగాల్లో విశేష కృషి చేయాలని కోరారు. స్వామి వివేకానంద సముద్ర కెరటం నాకు ఆదర్శమన్నారని, అంటే ప్రయత్నం చేసి ఓడిపోవచ్చు కాని ప్రయత్నం చేయటంలోనే ఓడిపోకూడదని, యువత తమ జీవితంలో ఒక గోల్ నిర్ణయించుకుని నిరంతరం శ్రమిస్తే విజయం తథ్యమని మంత్రి ఆర్. కె. రోజా అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది యువజనోత్సవాలు నిర్వహిస్తున్నామని, అలాగే ఈ ఏడాది థీమ్ యూత్ ఫర్ డిజిటల్ ఇండియా గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిదన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన యువజనోత్సవ పోటీల్లో ప్రథమంగా నిలిచిన విజేలందరినీ, ఈ ఏడాది నాసిక్ లో నిర్వహించే జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో పాల్గొనటానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12 నుంచి 16 వరకు మహారాష్ట్రలోని నాసిక్ లో నిర్వహిస్తున్న జాతీయ యువజనోత్సవాల్లో ప్రతిభ చూపి మన రాష్ట్రానికి మరిన్నీ బహుమతులు తీసుకురావాలని మంత్రి ఆర్.కె. రోజా కోరారు. రండి-మెల్కోండి-లక్ష్యాన్ని చేరుకోండి అన్న స్వామి వివేకానంద స్ఫూర్తిని యువత అందిపుచ్చుకోవాలని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు పిలుపునిచ్చారు. యువతకు మార్గనిర్దేశకులు స్వామి వివేకానంద అని అన్నారు. యువత అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రభుత్వం దేశంలోనే మన ముందు వరుసలో ఉండటం గర్వకారణమని, అందుకు మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపారు. ఆడుదాం ఆంధ్రాకు స్ఫూర్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. యువత మానసిక వికాసం, శారీరక ధారుఢ్యం పెంచుకోవాలని ఎమ్మెల్యే విష్ణు కోరారు. యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్న స్వామి వివేకానంద జీవితానికి సంబంధించిన నాలుగు చిన్న కథలను విద్యార్థులకు వివరించి అందులోనుంచి సమయస్ఫూర్తి, శారీరక బలం, మానసిక బలం, ధైర్యం ప్రాముఖ్యతను యువతకు వివరించారు. ఈ నాలుగు జీవితంలో భాగం చేసుకోవాలని అప్పుడే యువత తమ లక్ష్యాన్ని మరింత త్వరగా చేరుకుంటారన్నారు. స్వామి వివేకానంద దేశ భవిష్యత్ గురించి కూడా చెప్పారని రాబోయే తరాలు మన సంస్కృతికి, సాంప్రదాయలకు పెద్దపీట వేస్తారని అన్నారని గుర్తుచేశారు. రామకృష్ణ మిషన్ స్వామిజీ తాతా మహారాజ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్ప దేశభక్తుడని, ఆయన రచనలు యువతకు ఆదర్శమని అన్నారు. స్వామి వివేకానంద యువతకు దిక్సూచి అని కొనియాడారు. భారతదేశం గొప్పతనాన్ని తెలుచుకోవాలంటే వివేకానందుడి జీవితాన్ని చదివితే తెలుస్తుందన్నారు. సనాతన ధర్మం గొప్ప తనాన్ని నేటి యువత గుర్తించాలన్నారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి అతిథులు ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించిన యువజనోత్సవాల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందచేశారు. అలాగే యువజన శాఖ ఆధ్వర్యంలో అధికారులు మంత్రి రోజాను ఘనంగా సత్కరించారు. ఈ ఏడాది మన రాష్ట్రం సాధించిన యూత్ ఐకాన్ ఫెస్టివల్ అవార్డును మంత్రి రోజా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్నకు అందచేశారు. వేదికపై చెస్ మాస్టర్ ఎం. లలిత్ బాబును మంత్రి రోజా శాలువా, పూలామాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ కమిషనర్ కె. శారదాదేవి, డిప్యూటీ మేయర్ ఎ. శైలజారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ షేక్. ఆసీఫ్, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్లలో నల్గొండ సాగునీటి ప్రాజెక్టుల పూర్తి

సమీక్షలో అధికారులకు మంత్రుల ఆదేశం

హైదరాబాద్,జనవరి12 : రెండేళ్లలో నల్గొండ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు కీలక అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి... గత ప్రభుత్వంలో నల్గొండ సాగునీటి ప్రాజెక్టులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. మెజార్టీ పనులు పూర్తయిన ÷ూఃఅ ప్రాజెక్టును కూడా నిర్లక్ష్యం చేసి వదిలేశారని మండిపడ్డారు. తాను స్వయంగా ఎన్నోసార్లు ఈ ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో మాట్లాడినా ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం స్పందించ లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నల్గొండ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఉదయసముద్రం బ్రహ్మణవెల్లముల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కెనాల్స్‌తో పాటు, పెండింగ్‌లో ఉన్న టన్నెల్ పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టి పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కాలువలను పూర్తిచేసినప్పటికి బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం మెయింటెనెన్స్ కూడా చేయలేదని మండిపడ్డారు. కాలువలకు మరియు వరద కాలువకు గత 10 సంవత్సరాల నుంచి మెయింటెనెన్స్ లేకపోవడంతో చెట్లు, పూడిక పెరిగిందని చెప్పారు. ఉదయ సముద్రం మొదటి దశ భూసేకరణకు సుమారు 100 కోట్లు, పనులకు గానూ మరో 100 కోట్లను త్వరితగతిన విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

వైసిపికి షాకులమీద షాకులు

విశ్వసనీయ సమాచారం. పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా పార్థసారథి బాటలో నడవనున్నారు. వైసీపీకి రాజీనామా చేస్తారని విశ్వసనీయ సమాచారం. వచ్చే ఎన్నికల్లో టికెట్ నిరాకరించడంతో టీడీపీలో చేరతారని తెలిసింది. పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీగా కాకినాడ ఎంపీ గీతకు బాధ్యతలు అప్పగించారు. శుక్రవారం దొరబాబు పుట్టిన రోజు కావడంతో అనుచరులతో సమావేశం నిర్వహించారు. వారి అభీష్టం మేరకు టీడీపీలో చేరే అవకాశం ఉంది. మాజీమంత్రి, సీనియర్ నేత సి రామచంద్రయ్య వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవీకి రాజీనామా చేశారు. మూడేళ్ల పదవీ ఉండగానే ఎమ్మెల్సీ పదవీకి రిజైన్ చేశారు. టీడీపీ-జనసేన కూటమితో రాష్ట్రానికి మంచి, అందుకే తెలుగుదేశం పార్టీలో చేరానని తెలిపారు. తన కోడలు- బ్రాహ్మణి క్లాస్ మేట్స్ అని, అందుకే పార్టీ మారానని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఖండించారు. రాజంపేట ఎమ్మెల్యే టికెట్‌ను తన కుమారుడికి ఇప్పించేందుకు టీడీపీలోకి వచ్చానని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో ఉన్నానని, మధ్యలో ఇతర పార్టీలకు వెళ్లింది వాస్తవమేనని రామచంద్రయ్య వెల్లడించారు. కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ వైసీపీకి రాజీనామా చేశారు. కర్నూలు పార్లమెంట్ పార్టీ ఇంచార్జీ పదవీ నుంచి తప్పించడంతో పార్టీని వీడారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎంపీ పదవీకి రాజీనామా చేశారు. సీఎం జగన్‌ను కలిసేందుకు ప్రయత్నించిన వీలు కాలేదని తెలిపారు. ఇలా ఒక్కో నేత వైసీపీని వీడుతున్నారు. టికెట్ ఇవ్వకపోవడం ఓ కారణమైతే, గుర్తింపు లభించడం లేదని మరొకరు అంటున్నారు.

ఎందుకు దూరం పెట్టారో తెలియదు

విజయవాడ,జనవరి12 : తనను ఎందుకు దూరం పెట్టారో తెలియదని, అసభ్య పదజాలంతో మాట్లాడకపోవడమే అనర్హతేమో అని వైకాపా ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. పార్టీ తీరు తనకు ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. తనకు ఏ అర్హత లేదని మంత్రి పదవి ఇవ్వలేదో తెలియదని వైకాపా ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. పెనమలూరు సమన్వయకర్తగా మంత్రి జోగి రమేశ్‌ను అధిష్ఠానం నియమించింది. ఈ నేపథ్యంలో పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ సొంత పార్టీపై విమర్శలు చేశారు. 'ప్రతిపక్షాలపై దౌర్జన్యాలు చేయకపోవడం, అసభ్య పదజాలం వాడకపోవడమే నా అసమర్థతా? వైకాపాలో బీసీలకు అగ్రతాంబూలం.. నేతి బీరకాయలో నెయ్యి చందమే. గన్నవరంలో పార్టీ గెలిచే పరిస్థితి లేదని నన్ను వెళ్లమన్నారు. బీసీ నేతను కాబట్టి అక్కడ ఓడినా పర్లేదని భావించారు. నేను వెళ్లేందుకు విభేదించడం పార్టీకి నచ్చలేదు. బలహీనవర్గాలకు పార్టీలో గుర్తింపు ఉంటుందని గతంలో చెప్పా. అది తప్పని తెలుసుకోవడానికి ఎంతో సమయం పట్టలేదు. బీసీ, ఎస్సీలు ఎవరి కాళ్లపై వారు నిలబడాలనుకుంటారు. మరొకరి పెత్తనంపై ఆధారపడాల్సి వస్తే ఆత్మాభిమానం చంపుకోరు' అని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు తెదేపాలో పార్థసారథి చేరడం ఖాయమని తెలుస్తోంది. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన పలువురు ముఖ్యనేతలు ఆయనతో చర్చించారు. వారు తెదేపాలోకి ఆహ్వానించగా సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. ఈ నెల 18న కృష్ణా జిల్లా గుడివాడలో తెదేపా అధినేత చంద్రబాబు 'రా.. కదలి రా' బహిరంగ సభ జరగనుంది. ఆ వేదిక మీదే పార్థసారథి తెదేపాలో చేరేందుకు ముహూర్తం ఖరారైనట్లు సమాచారం.

అత్యంత పొడవైన సముద్ర సేతు

ఆటోలు, ట్రాక్టర్‌లకు మాత్రం ఈ బ్రిడ్జ్‌పై అనుమతి లేదు. ముంబై: దేశంలోనే అతిపెద్ద సముద్ర వంతెన 'అటల్ బిహారీ వాజ్‌పేయి సెవ్రి-న్వశేవ అటల్ సేతు' ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ప్రారంభించారు. పట్టణ రవాణా మౌలిక సదుపాయాలు, అనుసంధానాన్ని పటిష్టం చేసి ప్రజలకు రాకపోకల సౌకర్యాన్ని సులభతరం చేయాలనే ప్రధాని విజన్‌లో భాగంగా ఈ వంతెన నిర్మాణం జరిగింది. 2016 డిసెంబర్‌లో ఈ బ్రిడ్జికి మోదీ శంకుస్థాపన చేశారు. రూ.17,840 కోట్ల వ్యయంతో నిర్మించిన 21.8 కిలోమీటర్ల సిక్స్ లేన్ బ్రిడ్జి ఇది.ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం, నవీ ముంబై అంతర్జాతీయ విమానాల మధ్య వేగవంతమైన కనెక్టివిటీ ఉంటుంది. పుణెళి, గోవా, దక్షిమ భారతదేశానికి కూడా తక్కువ సమయంలో ప్రయాణించవచ్చు. ముంబై ట్రాన్స్ హార్బర్ లింగ్ ద్వారా నాలుగు చక్రాల వాహనాలు గంటకు 100 కిలోమీటర్ల వేగంగా ప్రయాణించే వీలుంది. మోటార్ బైక్‌లు, ఆటో రిక్షాలు, ట్రాక్టర్లు ఈ బ్రిడ్జిపై అనుమతించరు. ప్రాజెక్టు కారణంగా ఆవాసం కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం పరిహారం అందిస్తోంది రాష్ట్రంలో రూ.30,500 కోట్లకు పైగా విలువైన పలు ప్రాజెక్టులను ప్రారంభించేందుకు ప్రధాని మహారాష్ట్రలో పర్యటిస్తున్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నాసిక్‌లోని తపోవన్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్రీయ యువ మహోత్సవ్‌ను ప్రధాని మోదీ ఈ సందర్భంగా ప్రారంభించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈరోజు నుంచి 16వ తేదీ వరకూ ఏటా జాతీయ యువజన ఉత్సవాలను దేశమంతటా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది మహారాష్ట్ర ఈ ఉత్సవాలకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఈరోజు భారతదేశంలోని యువశక్తిని చాటే రోజని, బానిసత్వం రోజుల్లో దేశానికి కొత్త శక్తిని నింపిన స్వామి వివేకానందకు అంకితమని అన్నారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. భారతదేశంలో నారీశక్తిని చాటిన రాజమాత జిజాబాయ్ జయంతి కూడా ఇదేరోజని చెప్పారు. ప్రధాని తన పర్యటనలో భాగంగా నాసిక్‌లో రోడ్‌షో నిర్వహించారు. నగంరోలని శ్రీ కాలారామ్ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

మోకాళ్లపై నిల్చుని, తలపై కుర్చీలతో విన్నుత రీతిలో నిరసన తెలిపారు. నిరవధిక సమ్మెలో రామచంద్రపురం, కె.గంగవరం మండలాలకు చెందిన సుమారు నాలుగు వందలు మంది అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని మహిళలంతా మెయిన్ రోడ్లపై పిండి వంటలు తయారు చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని అంగన్‌వాడీ వర్కర్ల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. చర్చలు సఫలం కాకపోతే సమ్మెను మరింతకాలం కొనసాగిస్తామని సందర్భంగా వారు తెలిపారు.మండపేట స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలుగరిటలతో కంచాల వాయిస్తూ నత్యాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం పలువురు అంగన్‌వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించకుండా ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన అంగన్వాడీ కేంద్రాలు తెరిచేది లేదన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలన్నారు. 300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు.వర్కర్లతో సమానంగా మినీ వర్కర్లకు వేతనాలు పెంచాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. బీమా అమలు చేయాలి. సూపర్‌వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు పాల్గొన్నారు. జీతాలు పెంచాలంటూ అంగన్వాడి వర్కర్లు రామచంద్రపురం కే గంగవరం మండలాలకు చెందిన సుమారు నాలుగు వందలు మంది అంగన్వాడి వర్కర్ల సేవలో పాల్గొన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని మహిళలంతా మెయిన్ రోడ్లపై పిండి వంటలు తయారు చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం మండవయకర్ విడనాడాలని అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం అంగన్వాడి వర్కర్ల కార్యదర్శి ఎం దుర్గమ్మ వరలక్ష్మి జహిరా, దేవి తదితరులు సమ్మెను ఉద్దేశించి ప్రసంగించారు. చర్చలు సఫలం కాకపోతే సమ్మెను మరింతకాలం కొనసాగిస్తామని సందర్భంగా వారు తెలిపారు.

నేరపూరిత వైసిపితో యుద్ధం చేస్తున్నాం

నాడు మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో 'జనసేనానితో గ్లాసు టీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ యువతీ యువకుల ఆలోచనలు విన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... 'శక్తివంతమైన యువ సమూహం అండ నాకు ఉంది. నాకు నిరంతరం వెన్నంటి ఉండేది యువత బలమే. సగటు మనిషి ఆవేదనలు తీర్చాలంటే చట్టసభల్లో మన గొంతు బలంగా వినబడాలి. నవతరం ఆలోచనలు ప్రభావితం చేసేలా ఉండాలి. యువతకు భరోసా కల్పించేలా ప్రజా పాలసీలను తీసుకువస్తాం. యువతరానికి కచ్చితంగా నేను పూర్తి స్థాయిలో అండగా నిలిచే బాధ్యత తీసుకుంటానని పవన్ కళ్యాణ్ తెలిపారు. రాజధానితో పాటు అన్ని జిల్లాల్లోనూ ఆర్థిక అభివృద్ధి జరగాలి. అన్ని ప్రాంతాల్లో అవకాశాలు ఉండాలి. ఈ దిశగా నేను ఆలోచిస్తాను. కేవలం ఐటీ సెక్టార్ మాత్రమే గౌరవప్రదమైనది, ఉన్నతమైనది అనే ఆలోచన కాకుండా.. వ్యవసాయం, వ్యాపారం ఇతర రంగాలు కూడా అద్భుతమైనవి అనేలా తీర్చిదిద్దాలి. నేను అధికారంలోకి వస్తే ఇది చేస్తాను అది చేస్తాను... అని చెప్పను. అందరికీ ఉపయోగపడే పనులు మాత్రం కచ్చితంగా చేస్తానని మాట ఇస్తున్నాను. వైసీపీ ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోంది. ఇది నేరాలకు ప్రధాన మూలం. గంజాయి మత్తులో నేరాలు పెరిగాయి. నేరాలను అరికట్టాలంటే ముందుగా గంజాయి ముఠాలను కట్టడి చేయాలి. అధికారంలోకి వచ్చాక యువత గొంతు అవుతా. నేను యువత చెప్పే ప్రతి ఆలోచనలను జాగ్రత్తగా వింటాను. అవసరమైతే అన్నీ ఆలోచించి ప్రజా పాలసీగా తీసుకొస్తాను. వచ్చే ప్రభుత్వంలో జవాబుదారీతనం తీసుకువస్తా. యువతకు మంచి భవిష్యత్ ఇచ్చేలా భరోసా ఇస్తాం' అని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

లోకేశ్‌ను సిఎం చేయడమే బాబు లక్ష్యం

మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను తాను గెలిపించానని వెల్లడించారు. తనను టీడీపీ నుంచి దూరం చేస్తే వైఎస్ జగన్ అక్కున చేర్చుకున్నారని వివరించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీకి 54 సీట్లే వస్తాయని సర్వేలు చెబుతున్నాయని జోస్యం చెప్పారు.అమరావతి పేరిట భూములను తీసుకుని రైతులను మోసం చేశారని ఆరోపించారు. 30 సంవత్సరాలు అయినా అమరావతి అభివఅద్ధి చెందదని బాబుకు వివరించానని, బెజవాడలో ఎయిర్‌పోర్టు రాకుండా చంద్రబాబు కుట్ర చేశారని విమర్శించారు. ఎన్నికల్లో టీడీపీ గెలిస్తే రాష్ట్రంలో గందళగోళ పరిస్థితులే ఉంటాయని పేర్కొన్నారు.

బెయిల్‌పై నేడు పూచీకత్తు సమర్పించనున్న బాబు

విచారణ జరిగిన సందర్భంలో హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఒకేసారి మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. మద్యం కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీ నరేష్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

ఎన్నికల కోసం క్యాడర్ సన్నద్ధత

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఈ భేటీలు జరగనున్నాయి. ఈ నెల 25వ తేదీ నుంచి ఈ రీజనల్ క్యాడర్ సమావేశాలు మొదలు కానుండగా.. తొలి సమావేశానికి విశాఖ భీమిలి వేదిక కానుంది. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో.. ఇప్పటికే వైఎస్సార్‌సీపీ పలు మార్పులతో కూడిన జాబితాల్ని సిద్ధం చేస్తూ వస్తోంది. ఈ క్రమంలో సంక్రాంతి తర్వాత కీలక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా సీఎం జగన్ అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తంగా ఐదు ప్రాంతాల్లో కేడర్ సమావేశాలు జరగనున్నాయి. నాలుగు నుంచి ఆరు జిల్లాలకు కలిపి ఒకే కేడర్ సమావేశంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ భేటీల్లో ఎన్నికల కోసం వ్యవహరించాల్సిన వ్యూహంపై పార్టీ కేడర్‌కు సీఎం జగన్ దిశానిర్దేశర చేయనున్నారు.

ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్

న్యూఢిల్లీ,జనవరి12 : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఢిల్లీ చేరుకున్నారు. హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి శుక్రవారం నాడు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలు దేరి వెళ్లారు. ఢిల్లీ ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా ఏఐసీసీ అగ్ర నేత సోనియా గాంధీని ఆమె నివాసంలో కలవనున్నట్లు తెలుస్తోంది. సోనియాగాంధీ, ఏఐసీసీ అగ్ర నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ కానున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక విషయాలపై చర్చించే అవకాశం ఉంది. అలాగే లోక్‌సభ ఎన్నికల వ్యూహాలపై చర్చించే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి సోనియాగాంధీని పోటీ చేయాలని అడగనున్నట్లు తెలుస్తోంది. కాగా.. రేపు(శనివారం) పలువురు కేంద్రమంత్రులను సీఎం రేవంత్ కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎల్లుండి ఉదయం మణిపూర్‌కి వెళ్లనున్నారు. ఈనెల 14వ తేదీన ఏఐసీసీ అగ్ర నేత రాహుల్‌గాంధీ చేపట్టే భారత్ న్యాయ యాత్రలో పాల్గొనడానికి మణిపూర్ వెళ్లనున్నారు. న్యాయ యాత్రలో పాల్గొన్న అనంతరం అదే రోజు ఢిల్లీకి చేరుకొని దావోస్‌కు సీఎం రేవంత్‌రెడ్డి బయలుదేరి వెళ్లనున్నట్లు సమాచారం.

ఆరోగ్యశ్రీ సేవలు ప్రతి ఒక్కరికీ తెలుపాలి

అమరావతి,జనవరి12(ఆర్ఎన్ఎ) : ఆరోగ్యశ్రీని ఎలా వినియోగించు కోవాలనే దానిపై ముమ్మరంగా ప్రచారం చేయాలని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు వైద్య చికిత్సలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి సకాలంలో మందులు పంపిణీ చేయాలని, ప్రతి ఇంటినీ జ్లలెడ పట్టి అవసరమైన వారికి క్యాంప్‌ల ద్వారా వైద్యసేవలు అందించాలని సీఎం సూచించారు. వైద్య ఆరోగ్య శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సీఎస్ డాక్టర్ జవహర్ రెడ్డి, మంత్రి విడదల రజని, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2పై చర్చించారు. ముందు జాగ్రత్త అనేది చాలా ముఖ్యమని, గ్రామంలో ప్రతి ఇల్లూ మ్యాపింగ్ జరగాలి.. ప్రతి ఆరు నెలలకోసారి డేటా అప్డేట్ చేయాలన్న సీఎం.. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై అధికారులను ఆరా తీశారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా రూ. 25 లక్షల వరకూ వైద్యసేవలు, ఈ సేవలు ఎలా పొందాలన్న విషయంలో ఎవ్వరికీ సందేహాలు ఉండకూడదని.. సమీక్షలో మరోసారి సీఎం స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ వినియోగంపై ముమ్మరంగా ప్రచారం చేయాలని, ఆరోగ్యశ్రీ సేవలను ఎలా వినియోగించు కోవాలన్న అంశంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్

కింది నుంచి నరుక్కు వస్తోన్న కాంగ్రెస్

హైదరాబాద్,జనవరి12 : అధికారంలోకి వచ్చిన తరవాత కాంగ్రెస్ మెల్లగా నరుక్కుంటూ వస్తోంది. కిందినుంచి నరక్కుంటూ పెద్ద దెబ్బ వేసేలా చర్యలకు ఉపక్రమిస్తోంది. ఇందుకు మున్సిపాలిటీల వ్యవహారమే నిదర్శనంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో ఒక్కో మున్సిపాటిలీ బిఆర్ఎస్ నుంచి జారిపోతోంది. కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి. ఈ పరిణామంలో తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో అవిశ్వాస ఘంటికలు మోగుతున్నాయి. బీఆర్ఎస్ ముఖ్య నేతలు ద్వితీయ శ్రేణి నేతల పదవులు కాపాడలేక పోతున్నారు. వారు పార్టీ మారకుండా ఆపలేక పోతున్నారు. ఫలితంగా క్యాడర్ బలహీనం అవుతోంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఇది బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. గత బీఆరెస్ ప్రభుత్వం మూడేళ్ల పదవీకాలం అనంతరం చైర్మన్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం పెట్టవచ్చన్న నిబంధనను నాలుగేళ్లకు మార్చుతూ మున్సిపల్ చట్ట సవరణ చేసింది. అయితే గవర్నర్ తమిళిసై దీనిని ఆమోదించలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మున్సిపాల్టీ పాలక వర్గాల్లో ఒక్కసారిగా అసమ్మతి భగ్గుమన్నది. అవిశ్వాస తీర్మానాలకు తెరలేచింది. మున్సిపాల్టీల్లో కౌన్సిలర్ల బలాబలాల్లో వేగంగా మార్పులు చోటుచేసుకుని అవిశ్వాస తీర్మానాలు పెడుతున్నారు. గత నాలుగు రోజుల్లో నాలుగైదు పెద్ద మున్సిపాల్టీల్లో అధికారం చేతులు మారింది. రాష్ట్రవ్యాప్తంగా 40కిపైగా మున్సిపాల్టీల్లో చైర్మన్, మేయర్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం ప్రతిపాదించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి అధికార బీఆరెస్ రాష్ట్రంలోని 128 మున్సిపాల్టీల్లో, 13 కార్పొరేషన్లలో పాలకవర్గాలను కైవసం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పలువురు బీఆరెస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. దీంతోపాటు సొంత పార్టీలోని అసమ్మతి కారణంగా బీఆరెస్ కౌన్సిలర్లు మెజార్టీగా అవిశ్వాసాలకు మద్దతునిస్తున్నారు. స్థానిక అధికారం చేతుల్లోకి వస్తూండటంతో మున్సిపాల్టీల్లో అధికార సాధనకు పోటాపోటీ నెలకొంది. దీంతో అవిశ్వాస రాజకీయాలు జోరందుకోగా, అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లతో చైర్మన్ పదవులు ఆశిస్తున్న వారు క్యాంపు రాజకీయాలు చేస్తున్నారు. మూడేళ్లపాటు అధికారంలో ఉన్నవారిని చూసి తమకు కూడా అధికారం కావాలన్న లక్ష్యంతో కొందరు కౌన్సిలర్లు ఉన్నారు. మరికొందరు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలోకి మారిపోతున్నారు. హెచ్ఎండీఏ పరిధిలో ఆరు మున్సిపాల్టీల్లో అవిశ్వాసాలు ప్రతిపాదించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథార్టీ పరిధిలో మేడ్చల్, దమ్మాయిగూడ, గుండ్లపోచంపల్లి, ఆదిబట్ల, నాగారం, పెద్ద అంబర్‌పేట్, జవహర్‌నగర్ మున్సిపాల్టీల్లో అవిశ్వాస తీర్మానాలకు నోటీస్‌లు ఇచ్చారు. నల్లగొండ , బెల్లంపల్లి, సర్సాపూర్ లో బీఆర్ఎస్ పదవుల్నికోల్పోయింది. కొన్ని చోట్ల చైర్మన్లే కాంగ్రెస్ లో చేరిపోయి పదవులు కాపాడుకుం టున్నారు. చౌటుప్పల్, యాదగిరిగుట్ట చైర్మన్లు కాంగ్రెస్‌లో చేరిపోవడంతో తాత్కాలికంగా పదవీగండం తప్పింది. జమ్మికుంట, ఇ÷-లలెందు చైర్మన్లపైన, ఆదిబట్ల చైర్‌పర్సన్‌పైన, కామారెడ్డి వైస్ చైర్ పర్సన్‌పైన అవిశ్వాసం నోటీస్‌లు ఇచ్చారు. వైస్ చైర్మన్ ఖలీల్ అహ్మద్‌లపై పెట్టిన అవిశ్వాసం నాటకీయ ఫక్కీలో చివరి నిమిషంలో రద్దయ్యింది. 12మంది కౌన్సిలర్లకుగాను 9మంది అవిశ్వాసంపై సంతకాలు చేశారు. చైర్మన్, వైస్ చైర్మన్లు హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ సాధించడంతో ఓటింగ్ పక్రియ ఆఖరి క్షణంలో నిలిచిపోయింది. నల్లగొండ జిల్లా నందికొండ (నాగార్జున సాగర్) మున్సిపాల్టీ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం తీర్మానం ఓటింగ్ సైతం శు క్రవారం జరుగాల్సివున్న హైకోర్టు స్టేతో అదికూడా ఓటింగ్ రోజునే నిలిచిపోయింది. భువనగిరిలో ఈ నెల 23న అవిశ్వాసంపై ఓటింగ్ జరుగనుంది. ఇప్పటికే కొంతమంది చైర్మన్లు హైకోర్టు స్టేలతో అవిశ్వాస గండాలను తాత్కాలికంగా అధిగమించిన నేపథ్యంలో మిగతావారు కూడా స్టేల కోసం కోర్టులకు పరుగెత్తుతున్నారు.

కాంగ్రెస్‌పై హిందుత్వ వ్యతిరేక ముద్ర

కెటిఆర్ తప్పులను దాచే యత్నం

హైదరాబాద్,జనవరి12 : కాంగ్రెస్ పార్టీపై హిందుత్వ వ్యతిరేక ముద్రవేయాలని చూస్తున్నారని పీసీసీ వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి అన్నారు. అయోధ్య విషయంలో కాంగ్రెస్ నిర్ణయాన్ని ఆయన సమర్థించారు. కాంగ్రెస్ డీఎన్ఏ లోనే హిందుత్వం ఉందని పీసీసీ వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి అన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీవ్ గాంధీ హయాంలోనే అయోధ్యలో రామాలయానికి ఫౌండేషన్ వేశారని తెలిపారు. కొందరు కోర్టులో కేసు వేయడంతో నిర్మాణం ఆగిందన్నారు. దేశంలో హిందువుల సంఖ్య ఎక్కువగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెబుతున్నారని, అయితే ఆనాడు హిందువుల కోసమే కాంగ్రెస్ నేతలు స్వాతంత్ర పోరాటం చేశారని ఆయన చెప్పారు. మతం పేరుతో కిషన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సెక్యులరిజం అంటే అన్ని మతాలను ప్రేమించాలని, ఒకే మతాన్ని కాదని ఆయన హితవు పలికారు. బీజేపీ వాళ్లే రామలయాన్ని రాసినట్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. తలంబ్రాల పంపిణీ పేరుతో రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ అధ్యక్షుడు నడ్డా మాటలను ఆయన ఖండించారు. రాహుల్ చేపట్టే న్యాయ్ యాత్రపై కామెంట్స్ సహించబోమన్నారు. రాజకీయాల కోసం కాకుండా ప్రజల కోసం రాహుల్ యాత్ర చేస్తున్నారని తెలిపారు. చేసిన అభివృద్ధిపై ప్రచారం చేసుకోక పోవడంతోనే ఓడిపోయామని కేటీఆర్‌అనడం సిగ్గుచేటన్నారు. అసలు ప్రజలను పట్టించుకోకుండా ప్రచారానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని ఆయన మండిపడ్డారు. చారాణా కోడికి బారాణా మసాలా అన్నట్లు తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నారని ఆరోపించారు. చేసిన అవినీతిని ఒప్పుకోకుండా ఎదరుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ తప్పుల నుంచి తప్పించుకోలేదని అన్నారు.

ముంబై ఉగ్రదాడి సూత్రధారి హఫీజ్ మృతి

న్యూఢిల్లీ,జనవరి12 : లష్కరే తోయిబా డిప్యూటీ చీఫ్, ముంబయి తాజ్ హోటల్(26/11) పై జరిగిన దాడుల్లో ప్రధాన సూత్రధారి హఫీజ్ అబ్దుల్ సలాం భుట్టవి మృతి చెందినట్లు ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. అతడు పాకిస్థాన్‌లోని మార్కడే జైలులో ప్రభుత్వ కస్టడీలో ఉన్నాడు . జైలులోనే మే 29న గుండెపోటుతో మరణించినట్లు యూఎన్ భద్రతామండలి అల్‌ఖైదా ఆంక్షల కమిటీ తాజాగా ప్రకటించింది. ప్రపంచంలో అనేక ఉగ్రదాడులలో భుట్టవి కీలక పాత్ర పోషించాడు. ఉగ్రవాదులకు మార్గనిర్దేశం చేసేవాడు. ఎల్ఈటీ సంస్థ చీఫ్ హఫీజ్ సయీద్‌ను నిర్బంధించి రెండుమూడు సందర్భాల్లో ఉగ్రకార్యకలపాలకు నాయకత్వం వహించాడు. భారత్‌లో 2008లో ముంబయి తాజ్ హోటల్‌పై జరిగిన దాడుల తర్వాత దాదాపు ఏడాది పాటు సయీద్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఆ తర్వాత లష్కరే తోయిబా చీఫ్‌గా సలాం భుట్టవి వ్యవహరించాడు. ముంబయి దాడికోసం ఉగ్రవాదులకు శిక్షను ఇవ్వడంలో భుట్టవి ప్రమేయం ఉందని భారత ప్రభుత్వం ఆరోపించింది. ఉగ్రవాదులను ఉపన్యాసాలతో రెచ్చగొట్టి సామాన్య ప్రజలపైకి ఉసి గొలిపాడంటూ భారత్ పలుమార్లు ఆరోపించింది. సంస్థలోని మదర్సా నెట్‌వర్క్ బాధ్యతలు కూడా స్వయంగా పర్యవేక్షించేవాడు. లాహోర్‌లో 2002లో లష్కరే తోయిబా సంస్థ స్థావరాన్ని ఏర్పాటు చేయడంలో భుట్టవి కీలక పాత్ర పోషించాడు. మరోవైపు లష్కరే తోయిబా చీఫ్ హఫీజ్ సయీద్ ప్రస్తుతం పాకిస్థాన్ ప్రభుత్వ కస్టడీలోనే ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఉగ్రదాడులకు సంబంధించిన మొత్తం 7 కేసుల్లో అతడు 78 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. 2020 ఫిబ్రవరి 12 నుంచి సయీద్ జైలులో శిక్ష అనుభవిస్తున్నట్లు యూఎన్ తెలిపింది. భారత్‌లో జరిగిన అనేక ఉగ్రదాడులలో కీలక పాత్ర వహించాడు. సయీద్‌ను విచారణకు నిమిత్తం తమ దేశానికి అప్పగించాలని భారత్ చాలాసార్లు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది.

యోగికి అయోధ్య ఆహ్వానం

మరే సిఎంకు అందని పత్రిక

అయోధ్య,జనవరి12 : శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య ముస్తాబైతున్నది. మరో పది రోజులే గడువు ఉండటంతో చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమం ప్రధాని మోదీ చేతుల మీదుగా జరగనుంది. దేశవ్యాప్తంగా వేలాది మంది భక్తులుహాజరుకానున్నారు. ఈ కార్యక్రమం కోసం దళిత ప్రముఖుల కుటుంబాలకు, కరసేవకులకు, పలువురు ఇతర ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి. కానీ సీఎంలలో ఒక్క యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్‌కు తప్ప మరే సీఎంకు ఆహ్వానం అందలేదు. ఆతిథ్య రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మినహా ఇతర ఏ ముఖ్యమంత్రికి ఆహ్వానం అందలేని రామాలయ వర్గాలు వెల్లడించాయి. ఆలాగే కేంద్రమంత్రులకు ఆహ్వానం అందలేదు. ఇక ఆహ్వానం అందిన దళిత ప్రముఖుల కుటుంబాల్లో బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, కాన్షీరామ్ కుటుంబాలు ఉన్నాయి. అదేవిధంగా రామజన్మ భూమి ఉద్యమం సందర్భంగా మరణించిన కరసేవకుల కుటుంబాలకు కూడా ఆహ్వానాలు అందాయి. గుజరాత్‌లోని వారణాసికి చెందిన మిఠాయి తయారీదారులు రామమందిర ప్రారంభోత్సవ వేడుక కోసం 45 టన్నుల లడ్డూలను తయారు చేయనున్నారు. స్వచ్ఛమైన దేశీ నెయ్యితో ఈ లడ్డూలను తయారు చేస్తున్నారు. ఈ నెల 22న రామ్ లాలాకు ప్రసాదంగా వీటిని అందించనున్నారు. ఈ లడ్డూలను వీరు జనవరి 6 నుండి తయారు చేస్తున్నారు. రోజుకు 1200 కిలోల లడ్డూలను తయారుచేస్తున్నారు. జనవరి 22 లోపు 45 టన్నుల లడ్డూలను తయారు చేయాల్సి ఉంటుంది. అనంతరం భక్తులకు వీటిని అందించనున్నారు.

సాగునీటి ప్రాజెక్టులను సద్వినియోగం చేసుకోవాలి

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,జనవరి12 : దేశంలో, రాష్ట్రంలో ఆహార ధాన్యాల కొరత లేకుండా చేయాలంటే.. సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి సూచించారు. ఆహారధాన్యాల కొరత నివారణకు బీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులు చేపట్టిందని అన్నారు. ఏటా వృథాగా పోతున్న వందల టీఎంసీల నీటి సద్వినియోగానికి.. గోదావరికి అడ్డంగా ప్రాజెక్టులు కట్టామని గుర్తు చేశారు. దీంతో 30 లక్షల టన్నులుగా ఉన్న వరి ధాన్యం ఉత్పత్తి 2 కోట్ల టన్నులకు పెరిగిందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం పోచారం మాట్లాడుతూ.. అన్ని వనరులు సద్వినియోగం చేసుకుని పంట దిగుబడి పెంచామని అన్నారు. అనేక ప్రాజెక్టుల కింద రెండో పంట పండుతుందంటే అది కేసీఆర్ దూరదృష్టి ఫలితమే అని పోచారం స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వానికి ఆరోపణలు చేయడం తప్ప ఆలోచన లేదని ఎద్దేవా చేశారు. సకాలంలో సాగునీటిని విడుదల చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. వరి దిగుబడి తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీళ్లు ఉంచుకుని కూడా ఇవ్వకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో ఉన్న రిజర్వాయర్లలో నీళ్లు ఉన్నాయని ఆయన తెలిపారు. నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజి దాకా నీటిని వాడుకోవచ్చని సలహాఇచ్చారు. మహారాష్ట్ర కోయినా ప్రాజెక్టు నుంచి 30 టీఎంసీల నీరు తీసుకురావాలని.. ప్రభుత్వం ప్రతిపాదించడం అనాలోచిత చర్య అని పోచారం అభిప్రాయపడ్డారు. కోయినా డ్యామ్ మనకు 1300 కిలోమీటర్ల దూరంలో ఉందని.. ఆ ప్రాజెక్టు నుంచి నీరు తీసుకోవడమంటే కాలంతో పాటు నీరు వృథా అవుతుందని తెలిపారు. 30 టీఎంసీల నీళ్లు అక్కడ్నుంచి వదిలితే.. ఇక్కడికి వచ్చేసరికి 15 టీఎంసీలు కూడా రావని చెప్పారు. వరి దిగుబడి తగ్గితే కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్య వహించాలని డిమాండ్ చేశారు.

పల్లెకు పయనమైన ప్రజలు

కిక్కిరిసిన విజయవాడ జాతీయ రహదారి

టోల్‌ప్లాజాల వద్ద భారీగా వాహనాలు

హైదరాబాద్/విజయవాడ,జనవరి12 : సంక్రాంతి పండుగకు ప్లలెలు సిద్ధమవుతున్నాయి. పట్టణాల్లో ఉంటున్న వారు తమ సొంతూరికి ఉత్సాహంగా పయనమవుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ తో పాటు పలు కూడళ్లు వద్ద ట్రాఫిక్ నిలిచిపోతుంది. నెమ్మదిగా వాహనాలు కదులుతున్నాయి. పంతంగి వద్ద టోల్ ఎ÷-లాజా దాటేందుకు దాదాపు 10 నుంచి 15 నిమిషాలకు పైనే పడుతోంది. దీంతో ట్రాఫిక్ నియంత్రణకు జీఎమ్మార్ 30 మంది అదనపు సిబ్బందిని నియమించింది. వారు మండల పరిధిలోని దండు మైలారం, దండు మల్కాపురం, ఖైతాపురం, ధర్మోజిగూడెం, అంకిరెడ్డిగూడెం, గుండ్లబావి క్రాసింగ్స్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడుతున్నారు. అలాగే, కొర్లపహాడ్, మాడ్గులపల్లి వద్ద వాహనాల రద్దీ నెలకొనగా.. అదనపు టోల్ బూత్స్ ఏర్పాటు చేశారు. దీంతో ట్రాఫిక్ కొంత మేర తగ్గింది. మొత్తం 18 టోల్ బూత్స్ ఉండగా విజయవాడ మార్గంలోనే 10 బూత్స్ తెరిచి వాహనాలను పంపిస్తున్నారు. వాహనదారులు రహదారి నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. ప్రధాన టోల్ ఎ÷-లాజాల వద్ద రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టారు. రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అటు, ప్రధాన బస్టాండ్లలోనూ రద్దీ నెలకొంది. ఎ÷-లాట్ ఫామ్స్ కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి ప్రాంతాల నుంచి స్వస్థలాలకు ప్రయాణికులు తరలివస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ప్రతి 20 కి.మీ ఓ క్రేన్, 30 కి.మీ అంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే 100 లేదా వాట్సాప్ నెంబర్ 8712662111ను సంప్రదించాలని భువనగిరి ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి సూచించారు. వాహనదారులకు ఏ సమస్య ఉన్నా 1033ను సంప్రదించాలని పేర్కొన్నారు. అటు, సంక్రాంతి రద్దీ దృష్ట్యా ఏపీఎస్ఆర్టీసీ, టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నాయి. తెలంగాణ నుంచి 4.484 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 15వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, ఏపీఎస్ఆర్టీసీ సైతం హైదరాబాద్ నుంచి స్వగ్రామాలకు వెళ్లే వారి కోసం 6,725 బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో హైదరాబాద్ నుంచి సంక్రాంతికి ముందు 1,600 బస్ సర్వీసులు, సంక్రాంతి తరువాత 1,500 బస్ సర్వీసులు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించింది. వీటికి అదనంగా మరో 1000 బస్సులను నడపనుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ, గుంటూరు, రాజమహేంద్రవరం, అమలాపురం, కర్నూవిలు, అనంతపురం, తిరుపతి, నెల్లూవిరు, ఒంగోలు, చీరాల, విశాఖపట్నాలకు అదనపు వెయ్యి బస్సు సర్వీసులు నడుపనున్నట్లు చెప్పారు. అలాగే బెంగళూరు, చెన్నైల నుంచి తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడకు ఆర్టీసీ ప్రత్యేక బస్సువిలు నడిపేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వీటితోపాటు విజయవాడ నుంచి కర్నూలు, అనంతపురం, తిరుపతిలకు అదనపు ప్రత్యేక బస్సులు నడపనున్నారు.

బస్టాపులలో బారులు తీరిన ప్రయాణికులు

టోల్‌గేట్ల వద్ద సాఫీగా వెళ్లేలా చర్యలు

హైదరాబాద్,జనవరి12 : సంక్రాంతి పండుగ సమీపిస్తోంది. విద్యార్థులు, ఉద్యోగులకు సెలవులు కూడా వచ్చేశాయి. జనం ఇప్పటికే సొంతూళ్లకు తరలివెళ్తున్నారు. హైదరాబాద్ నగరంలోని పలు బస్ ప్రయాణ ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి. సొంతూళ్లకు వెళ్లేందుకు నగం వాసులు బస్టాపుల వద్ద పెద్ద సంఖ్యలో బారులు తీరారు. బస్సులతో సహా, ప్రైవేటు ట్రావెల్స్ సంక్రాంతి స్పెషల్ బస్సులకు ప్రయాణికులు పోటెత్తారు. పలు ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించ టంతో పండగకు సొంతూళ్లకు వెళ్లేందుకు జనం క్యూ కట్టారు. శనివారం నుంచి ఈ రద్దీ మరింత పెరగనుంది. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ గేట్ వద్ద వాహనాల రద్దీ నెలకొంది. ఫలితంగా నిమిషాల వ్యవధిలోనే టోల్‌గేట్ దాటుతున్నాయి. గతంతో పోల్చితే టోల్‌గేట్ వద్ద గంటల తరబడి వేచి ఉండే సమస్య లేదు. ఫాస్టాగ్‌లో నగదు చెల్లింపుతో టోల్‌ప్లాజాల వద్ద సాఫీగా రాకపోకలు సాగుతున్నాయి. సాధారణ రోజుల్లో కంటే భారీగా వాహనాల రాకపోకలు పెరిగాయి.

బాబర్ అంటే కాంగ్రెస్‌కు ప్రేమ

సమాధిని సందర్శించిన ఫోటో విడుదల

అయోధ్య,జనవరి12 : అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం బీజేపీ- కాంగ్రెస్ మధ్య అగ్గిరాజేసింది. కార్యక్రమానికి హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు స్వయంగా ఆహ్వానించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యక్రమం అని, రాలేమని కాంగ్రెస్ పార్టీ స్పష్టంచేసింది. కాంగ్రెస్ పార్టీ తీరును అసోం సీఎం హిమంత బిశ్వ శర్వ తప్పుపట్టారు. బాబర్ సమాధి వద్ద రాహుల్ గాంధీ ఉన్న ఫొటోను హిమంత శర్మ షేర్ చేశారు. 'రాహుల్ ఒక్కరే కాదు, మూడు తరాల నేతలు బాబర్ సమాధిని సందర్శించారు. హిందువులు అంటే వారికి అంత ద్వేషం ఎందుకు..? రామ్ లల్లా అంటే విద్వేషంతో ఎందుకు ఉన్నారు' అని ట్వీట్ చేశారు. 2005లో రాహుల్ గాంధీ ఆఫ్ఘనిస్థాన్ వెళ్లిన సమయంలో రాహుల్ గాంధీ ఫొటో దిగారు. ఆ ఫొటోను హిమంత శర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. హిమంత శర్మ తీరును కాంగ్రెస్ పార్టీ ఖండించింది. 'ఆలయం, మసీదుకు వెళ్లడం అనేది ఒకరి ఇష్టానికి సంబంధించిన అంశం. దానిని బీజేపీ ఎందుకు రాజకీయం చేస్తుంది. భక్తిని రాజకీయం చేయడం సరికాదు' అని కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ ఘడ్ కౌంటర్ ఇచ్చారు. అయోధ్యలో ఈ నెల 22వ తేదీన రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. 11 వేల మంది అతిథులను ట్రస్ట్ సభ్యులు స్వయంగా ఆహ్వానించారు. అయోధ్యకు ప్రత్యేక విమానాలు, రైళ్లు కూడా నడుస్తున్నాయి.

కెటిఆర్‌కు ఇంకా జ్ఞానోదయం కావడం లేదు

ఓటమిని అంగకీరించలేని స్థితిలో బిఆర్ఎస్ మీడియా సమావేశంలో జీవన్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్,జనవరి12 : బీఆర్ఎస్ నేతలకు ఇంకా జ్ఞానోదయం కలగలేదని, ఓటమిని అంగీకరించే పరిస్థితిలో మాజీ మంత్రి కేటీఆర్ లేరని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం తప్ప పనులు చేయలేదని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. అహంకారం వీడి అసలు విషయం తెలుసుకుంటే మంచిదన్నారు. ప్రజలను ఎగతాళి చేసేలా, తీర్పును తప్పు పట్టేలా కెటిఆర్ వ్యవహార శైలి ఉందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పెద్ద స్కాం అని, కాళేశ్వరం రీ డిజైన్ పెద్ద బోగస్ అని, కేవలం కమీషన్‌ల కోసం రీ డిజైన్ చేసారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్‌ను ఎస్సీ డెవలప్‌మెంట్ ఫండ్‌గా మార్చి నిధులను మళ్ళించిందన్నారు. నిధుల దారి మళ్ళింపును చర్చకు రాకుండా చేసేందుకు దలితబందును తెరపైకి తెచ్చారన్నారు. గిరిజనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిండా ముంచిందని, అందుకే వాళ్ళు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని జీవన్ రెడ్డి అన్నారు. ఎస్సీ, బీసీ, మైనారిటీ బంధుల పేరుతో ఎన్నికల ముందు హడావిడి చేసారన్నారు. బీఆర్ఎస్ పరోక్ష మిత్ర పక్షంగా భావిస్తున్న బీజేపీ పక్కలో బల్లంలా కాచుకుని ఉందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు రావన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను మార్చడం కాదని.. అధి నాయకుడిని మార్చాలని ప్రజలు డిసైడ్ అయ్యారని.. మార్చారని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

రైతులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు: తుమ్మల

ఖమ్మం,జనవరి12 : రైతులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన తీసుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మం మిర్చి మార్కెట్‌లో అవకతవకలపై మార్కెట్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మిర్చి కొనుగోళ్లు సాగుతున్న తీరుపై మంత్రి తీవ్ర అసంతఅప్తి వ్యక్తం చేశారు. జెండా పాటకు, రైతుకు దక్కే ధరకు పొంతన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నాణ్యతను వ్యాపారులు ఎలా నిర్ధారిస్తారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పొట్ట కొడితే సహించేది లేదని హెచ్చరించారు. ఖమ్మం మార్కెట్ యార్డుకు కార్యదర్శులను నియమిస్తామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర అందేలా చూస్తామని మంత్రి తెలిపారు.

ధాన్యం సేకరణకు నిధుల విడుదల

అమరావతి,జనవరి12 : ధాన్యం రైతులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్రాంతి కానుక అందించారు. ధాన్యం సేకరణ నిధులు 2,006 కోట్లు ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. దళారులు లేకుండా నేరుగా రైతుల ఖాతాలోకి జమ చేశారు. లక్ష 77 వేల రైతుల ఖాతాల్లోకి నిధులు జమ అయ్యాయి. ఇప్పటి వరకు 24.67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరగ్గా, 4 లక్షల 9 వేల మంది రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసింది. రైతులకు మొత్తం రూ.ఐదు వేల కోట్లు ధాన్యం డబ్బులు చెల్లించింది. 21 రోజులు దాటకుండానే నిధులు చెల్లించినట్లు మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు.

నినాదం

సంపాదకీయం

అయోధ్యను రాజకీయం చేయడం తగదు !

రాజు ధర్మ స్వరూపుడే కాకుండా ప్రజలు కూడా ధర్మ స్వరూపులైతే ఎలా ఉంటుందో రామాయణం చెబుతుంది. అందుకే అయోధ్యానగర ప్రజలు రాముడిగురించి ఎంతోగొప్పగా చెప్పుకొంటుండేవారు. ఆ నగరం లోపల వివిధ ఆకారాలు గల రాజభవనాలు, మందిరాలు ముచ్చటగా ఉండి నగర శోభను ఇనుమ డింప చేస్తుండేవి. అక్కడ నిరంతరం అనంఖ్యాక విద్వాంసులు కనిపిస్తుండే వారు. సమస్త సంపదలకు, అంతులేని సుఖంతో పాలకు నిలయంగా అయోధ్యా నగరం భాసిల్లుతూ ఉండేది. అంతటి గొప్ప రాజధాని నగరం ఉన్న దేశమే కోసల దేశం. ప్రజలకు ఆయువు, ఆరోగ్యం, భాగ్యాలకు కొదవలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే అదొక దివ్యభూమి. ఆ దేశంలో ప్రజలలో భక్తిప్రపత్తులను పెంపొందించేందుకు అధిక సంఖ్యలో చక్కటి దేవాలయాలుండేవి. బాటసారులకు దాహం తీరుస్తూ, వారికి హాయినిచ్చే చలివేంద్రాలు ఎన్నెన్నో ఉండేవి. ఆ దేశంలోని చెరువులు ప్రజల స్నానాది అవసరాలను తీర్చుతూ ప్రకృతిసిద్ధమైన సహజసౌంద ర్యంతో అలరారుతుండేవి. ధర్మనిర్ణయ సభలతోనూ, సమాజానికి సంబంధించిన ఉత్సవాల తోనూ కోసల దేశం ప్రతిరోజూ కళకళలాడుతుండేది. రాముడు కోసల దేశపు ప్రభువు. ఆ దేశానికి రాజధాని అయోధ్య. ఆ దేశం, ఆ ముఖ్యపట్టణం అనాడు ఎంత గొప్పగా ఉండేవో రామాయణం అయోధ్యకాండలో అయోధ్య, కోసల దేశాల విశేషాలు వివరంగా ఉన్నాయి. రఘువంశంలో ఉన్న పూర్వులు అసహాయశూరులు. అలాంటి ఎందరెందరో రాజులకు శత్రుదుర్భేద్యమైన అయోధ్యా నగరం రాజధానిగా ఉండేది. అంత పటిష్టంగా ఉండి శత్రువులెవరు ఆ నగరాన్ని సమీపించే పరిస్థితి లేనందువల్లే ఆ నగరానికి అయోధ్య అనే పేరు సార్థకమైంది. నగరం నాలుగు దిక్కులా దృఢమైన ద్వారాలుండేవి. ఎప్పుడూ రథ, అశ్వ, గజ బలాలు సంసిద్ధంగా ఉండేవి. వేల సంఖ్యలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు నిరంతరం తమ తమ ధర్మాలను నిర్వర్తిస్తూ ఉండేవారు. పచ్చని పంటచేలు, పశుసంపద వర్ధిల్లుతుండేది. హింస కానీ, మద్యమాంసాల వినియోగం కానీ కోసల దేశంలో లేనేలేదు. రఘువంశ రాజులేలిన కోసల దేశంలోని ప్రజలు వర్షాల మీద మాత్రమే ఆధారపడి వ్యవసాయం చేసేవారు కాదు. నదీజల సౌకర్యాలను మేలు యోగించుకుంటూ వ్యవసా యాన్ని చక్కగా వృద్ధి చేసుకుంటూ దేశాన్ని రమణీయంగా సస్యశ్యామలంగా ఉంచుతుండేవారు. అగ్నిభయం, చోరభయం ఉండేవేకాదు. పాడిపం టలతోనే కాక సహజవనరులు, ఖనిజసంపదలతో విలసిల్లుతుండేది కోసల దేశం. వ్యవసాయం, పశుపాలన, వాణిజ్యం తదితర వృత్తుల్లో జీవించేవారు. అనాది ప్రజల నాగరికతా విశేషాలు, నగర నిర్మాణ చాతుర్యాలు, కేవలం వర్షాధారిత పంటలేకాక, నదీ జలాలను సద్వినియోగం చేసుకొనే నీటిపారుదల సౌకర్యాలు ఎన్నెన్నో గొప్పగొప్పగా ఉండేవని అవగతమవుతుంది. ధర్మబద్ధమైన పాలనతో ప్రభువులు, అంతే ధర్మబద్ధమైన జీవన విధానాలతో ప్రజలు ఆనాడు నడుచుకున్నారు. అంతటి మహత్తు కలిగిన అయోధ్య కాలక్రమంలో దాడులకు గురయ్యింది. అయోధ్య అంటే రాముడు..అయోధ్య అంటే రామాయణం.. ఇది భారతీయ ఇతిహాసగాథ. భారతీయులు అందరికీ విడదీయరాని అనుబంధం కలిగిన విషయం. అయోధ్య అంటే భారతీయం.. అయోధ్య, కాశీ, మథుర అన్నవి భారత జాతి జీవన్మత్యానికి, అనుబంధానికి, ఆధ్యాత్మికతకు సంకేతాలు. వీటిని ఎవరు ఎందుకు వివాదం చేశారు. చరిత్ర చదివితే తెలుస్తుంది. ఈ దేశంపై ముష్కరుల దాడిలో పవిత్రమైన ఈ ప్రదేశాలు దాడికి గురయ్యాయి. మన జాతికి మాయని మచ్చగా మిగిలాయి. ఇందులో అయోధ్య ఒక్కటే కోర్టు సంకెళ్లు తెంచుకుని సర్వాంగసుందరమైన ఆలయంగా..అవతరించబోతున్నది. దీనిని రాజకీయం చేయడం కోసం కొందరు తెగించడం క్షమించరాని విషయం.

అయోధ్యలో ఆలయం పూర్తి కావస్తున్న తరుణంలో 22న ప్రతిష్ఠాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. భారతీయులు అంతా ఎంతో ఉత్సుకతో ఎదురుచూస్తున్న వేళ కొందరు తమ కుత్సిత బుద్ధిని ప్రదర్శించారు. అయోధ్య ఆలయ ప్రతిష్ఠాపనకు రావాలని కాంగ్రెస్ పెద్దలకు ఆహ్వానం పంపితే..రాజకీయ ప్రకటనలు చేసి తప్పించుకో వడం దారుణం. ఇదేదో బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యక్రమంగా అభివర్ణించడం దారుణం కాక మరోటి కాదు. ఇది భారతజాతికి సంబంధించిన కార్యక్రమం. ఇందులో బిజెపి ముందువరసలో ఉండవచ్చుగాక..కానీ ఇది ప్రజలకు సంబంధించిన విషయం. విషయంలో వందల ఏళ్లుగా అన్యాయం జరుగుతున్నా.. పోరుమెడప కుండా.. ఓటు బ్యాంక్ రాజకీయాలకు పరిమితం అయిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు హిందూ మతాన్ని అవమానించేదిగా ఉంది. రాముడిని అవమానించేదిగా ఉంది. కాంగ్రెస్ నేతలు ప్రతిష్ఠాపనకు వెళ్లడం ద్వారా గొప్ప మనసును చాటుకోలేక పోయారు. ఇకపోతే కొందరు మఠాచార్యులు కూడా ఏవో కారణాలతో రాలేమని చెప్పడంతో ఒరిగిందేమీ లేదు. రామాలయంలో 22న రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి తాను రావడం లేదని పూరీ శంకరాచార్య స్వామి నిశ్చలానంద చెప్పారు. భవిష్యత్‌లో అయోధ్య వెళ్లి రాముడిని సందర్శిస్తానని అన్నారు. ఇకపోతే హైదరాబాద్ ఎంపి ఓవైసీ కూడా నోరు పారేసుకున్నారు. వందల ఏళ్లుగా ప్రార్థనలు చేస్తున్న ప్రాంతం మనది కాకుండా పోతోందని రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారు. అయోధ్య బాబర్ సంస్థానం కాదు. బాబరు ఈ దేశంపై దాడి చేసిన దుర్మార్గుడు అన్న విషయం ఓవైసీ గుర్తిస్తే మంచిది. ఇక్కడ రాజ కీయాలు పక్కనపెట్టి అంతా అయోధ్య గురించే ఆలోచించాలి అయితే అయోధ్య రథయాత్ర చేపట్టిన బిజెపి అగ్రనేత ఎల్‌కె అద్వానీకి ఆహ్వానం ఇస్తూనే అసలు కార్యక్ర మానికి రావద్దని చెప్పినట్లు నిర్వాహకులు ప్రకటించారు. అద్వానీ (96), మురళీమనో హర్ జోషి(90) లాంటిపెద్దవారు వచ్చి ఇబ్బందిపడతారని అందువల్లనే రావద్దని చెప్పామని అంటున్నారు. అలాంటప్పుడు వారిని ప్రత్యేకంగా తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉంది. ఇకపోతే రామాలయ ప్రతిష్ఠాపన గురించి కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలే తీవ్రంగా ఉన్నాయి. రాజకీయ పార్టీగా వారు వెళ్లాలి. ఇది అందరి కార్యక్రమని చెప్పాలి. మమతా బెనర్జీ కూడా వెళ్లనని ప్రకటించారు. ఈ క్రమంలో అందరూ ఒక విషయం అర్థం చేసుకోవాలి. ఇది మోడీ వ్యక్తిగత కార్యక్రమం ఎంతమాత్రం కాదు. వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బిజెపి చూస్తున్నదనే విమర్శలను కాంగ్రెస్ చేయడం కూడా తగదు. వారుకూడా రాముడి పేరుతో ముందుకు సాగితే మంచి ఫలితాలు రవచ్చేమో..!

ప్రతీకారంతోనే పులులను మట్టుబెడుతున్నారా?

మన జాతీయ జంతువు పులి.కానీ వాని జాతి అంతరించి పోయే లా వుంది.ఇటీ వల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరు గుతున్న వరుస పులుల మరణం అందరినీ కలవరానికి గురిచేస్తోంది.ఒకప్పుడు దట్ట మయిన అడవుల లో పులులు వుండేవి.కానీ నేడు అడవులు తగ్గి పోవడం వల్ల పులుల సంఖ్య తగ్గి పోతుంది.వేట గాళ్లు,స్మగ్లర్లు కూడా పులి గోర్లు,చర్మం కోసం వానిని వేటాడి చంపడం జరుగు తుంది. పెద్దపులుల కదలికలు ఆదిలా బాద్ ఉమ్మడి జిల్లాలో అలజడి సృష్టిస్తు న్నాయి. కాగజ్‌నగర్ మండలం దారిగాం శివారులో ఒక అడవుల తీవ్ర గాయాలతో మృత్యువాత పడిన సంఘటన అటవీశాఖ అధికారుల్లో కలకలం రేపుతుండగా, తూర్పు, పశ్చిమ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతాల్లో, ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతంలో పెద్దపులుల సంచారం పెరి గిపోతున్నా అటవీశాఖ యంత్రాంగం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తోందనీ అరోపణలు వస్తున్నాయి.. పొరుగు మహా రాష్ట్రలోని తాడోబా వన్యప్రాణి విభాగం నుండి ప్రాణహిత నది దాటి కాగజ్‌నగర్, జైపూర్, చెన్నూరు వరకు కారిడార్‌గా ఏర్పడి పెద్దపులులు వలస వస్తున్నా వాటి జీవనం, సంరక్షణ గురించి ప్రత్యేక కార్యా చరణ రూపొందించకపోవడం విమర్శలకు తావిస్తోంది.అలాగే సమీప గ్రామాలకు పులులు రావడం పశువులు మీద దాడి చేయడం లాంటి ఘటన ల వల్ల సమీప గ్రామాలలో నివసించే ప్రజలు అవుల కు విషం ఇచ్చి వాని ద్వారా పులులకు ఎర వేసి మట్టుపెడుతూ వున్నట్లు అటవీ శాక అధికారులు అంటున్నారు.ఆదిలాబాద్ జిల్లా పెన్‌గంగ నదీ పరివాహక ప్రాంతం పరిధిలోని తాంసి కె, భీంపూర్ మండలాల్లో రెండునెలల పాటు పులుల సంచారం పెరు గడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు భయ భ్రాంతులకు గురయ్యారు. మైదాన ప్రాంతాల్లోకి పులులు రావడంతో ఇక్కడి ప్రజలు టెన్షన్ పడగా ఆతర్వాత తిరిగి మహారాష్ట్రలోని తాడోబా ప్రాంతానికి వెనక్కి వెళ్లడంతో ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా ప్రాణహిత సరిహద్దులోని కాగజ్‌నగర్ రూరల్ మండలం దారిగాం శివారులో ఆడపులి మృత్యువాత పడ్డ సంఘటన అటవీశాఖాధికారుల్లో అలజడి రేపింది. మరో ఆడ పులితో ఘర్షణ పడి రెండు పులులు దాడి చేసుకున్న ఘటన లోనే రెండుసంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఆడపులి మృత్యువాత పడిరదని, మరో పశువు కూడా చనిపోయిందని అట వీశాఖ అధికారి మీడియా సమావేశంలో వెల్లడిరచారు. అయితే ఇటీవల జరిగిన పులుల సంచారం, పశువులపై దాడుల సంఘటనలు చర్చనీయాంశంగా మారాయి.ముందుగా రెండు పులులు అవాస అధిపత్య పోరులో ఒకటి మరణిం చిందనే ఆరోపణలు వస్తున్నాయి.కానీ పశువుల కళేబరాలు వుండటం అనుమానా లకు తావు ఇచ్చింది.గత రెండు ఏళ్ల నుండి ఈ ప్రాంతం లో ఆరు పశువులు పులుల దాడిలో మరణించినా పశువుల యజమా నులకు నష్ట పరిహారం అందలేదనే విమర్శలు వచ్చాయి.ఇప్పటికైనా పులుల సంరక్షణకు ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని మనవి.పులుల సంతతి పెంచేలా అటవీ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్రం లో వున్న పులుల సంఖ్య ను అధికారికంగా గా వెళ్ళడిరచాలి. వన్య ప్రాణుల సంరక్షణ కోసం కొత్త ప్రభుత్వం పాటు పడాలి.వరుస పులుల మరణాలకు కారకులైన వారిపై అటవీ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని మనవి.ఈ ఘటన మీద సమగ్ర దర్యాప్తు చేయాలని మనవి.

కామిడి సతీష్ రెడ్డి,
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
తెలంగాణ సామాజిక రచయితల
సంఘం రాష్ట్ర అధ్యక్షుడు
9848445134

అయోధ్యలో వైభవంగా ఉత్సవాలు

ఉత్సవాల్లో భాగం కావడం సుకృతం ప్రధాని మోదీ భావోద్వేగం..

న్యూఢిల్లీ: ఈ నెల 22వ తేదీన అయోధ్య ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ వేడుకకు ముందుగా దాదాపు 11 రోజుల పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేప ట్టనుంది. ఈ క్రమంలోనే 'అనుష్ఠానం' కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ మేరకు స్వయంగా మోదీ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో వాయిస్ మెసేజ్‌ని అప్‌లోడ్ చేశారు. ఇలాంటి గొప్ప ఉత్సవాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఇదో చారిత్రక ఘటన అంటూ ఆనందం వ్యక్తం చేశారు. దేశ ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని కోరారు. 'అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి మరో 11 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ వేడుకను నా చేతుల మీదుగా జరగాలనే ఆ దేవుడు నాకీ జన్మ ఇచ్చిన ట్టున్నాడు. దేశ ప్రజలందరికీ ప్రతినిధిగా నేనే ప్రాణప్రతిష్ఠ చేస్తాను. శుక్రవారం నుంచి 11 రోజుల పాటు పలు కీలక కార్యక్రమాలు జరుగుతాయి. అసలు ఈ ఘట్టాన్ని తలుచుకుంటేనే నేను భావోద్వే గానికి లోనవుతున్నాను. నా జీవితంలో ఇలాంటి అనుభూతి కలగడం ఇదే తొలి సారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జీవితంలో ఇలాంటి క్షణాలు చాలా అరుదుగా వస్తాయని, ఇదంతా ఆ దైవ సంకల్పమే అని భావోద్వేగానికి లోనయ్యారు ప్రధాని మోదీ. ప్రపంచవ్యా ప్తంగా ఉన్న రామ భక్తులంతా ఉప్పొంగి పోయే సందర్భమని అన్నారు. ప్రతి చోటా రాముడే కనిపిస్తున్నాడని చెప్పారు. అయోధ్య రామ మందిరాన్ని దేశానికే తలమానికంగా నిలిచేలా నిర్మించారు. ఈ ఆలయ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి కేవలం 11 రోజులు మాత్రమే ఉంది. జనవరి 22న ఈ ఆలయాన్ని పలువురు ప్రముఖుల చేతుల మీదుగా హోమాది క్రతువులు నిర్వహించి శ్రీరాముని విగ్రహా లను ప్రతిష్ఠించబోతున్నారు. ఈ మహోత్తర ఘట్టాన్ని వీక్షించేందుకు యావత్ దేశం సహస్రకోటి కళ్లతో దారు చూస్తోంది. ఈ తరుణంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా ఒక ట్వీట్ చేశారు. అయోధ్య రామలాలా విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11 రోజులు మాత్రమే ఉంది. ఈ అద్భుతమైన ఘట్టంలో మీ అందరి తరఫున పాల్గొనకోవడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను అన్నారు. శ్రీ రామచంద్ర ప్రభువు మీ అందరి ప్రతినిధిగా నన్ను ఎంచుకుని నాకు ఈ మహదావకాశాన్ని కల్పించా రని వివరించారు. అందుకే నేను దీక్ష చేపట్టాలని సంకల్పించానన్నారు. పురాణ ఇతిహాసాల ప్రకారం విగ్రహ ప్రతిష్ఠ అనేది అనేక నియమాలతో కూడిరదని చెప్పారు. అందులో భాగంగా రామ భక్తుడిగా, ఆధ్యాత్మిక సాధన మూర్తితో ప్రధానమంత్రి రామమందిర ప్రతిష్ఠాప నకు అంకితమయ్యారు. దీని కోసం ప్రధా నమంత్రి తన దినచర్యలో బ్రహ్మము హూర్త లేవడం, ప్రాణాయామ సాధన చేయడం, సాత్విక ఆహారాన్ని స్వీకరిం చడం వంటివి పాటించేందుకు సిద్ధమై నట్లు వివరించారు. ఇలా 11 రోజుల పాటు విధిగా కఠోర తపస్సుతో ఉపవాసం దీక్షను పాటించాలని ప్రధాని నిర్ణయించారు. ఈ విషయాన్ని ఎక్స్ ట్విట్టర్ వేదికగా దేశప్రజలకు సందేశాన్ని ఇచ్చారు.

యోగికి అయోధ్య ఆహ్వానం

మరే సిఎంకు అందని పత్రిక రామభక్తుల కోసం గుజరాత్ లడ్డూలు

అయోధ్య: శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య ముస్తాబైతున్నది. మరో పది రోజులే గడువు ఉండటంతో చకచకా ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమం ప్రధాని మోదీ చేతుల మీదుగా జరగనుంది. దేశవ్యాప్తంగా వేలాది మంది భక్తులుహాజరుకానున్నారు. ఈ కార్యక్రమం కోసం దళిత ప్రముఖుల కుటుంబా లకు, కరసేవకులకు, పలువురు ఇతర ప్రముఖు లకు ఆహ్వానాలు అందాయి. కానీ సీఎంలలో ఒక్క యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్‌కు తప్ప మరే సీఎంకు ఆహ్వానం అందలేదు. అతిథ్య రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ మినహా ఇతర ఏ ముఖ్యమంత్రికి ఆహ్వానం అందలేని రామాలయ పర్దాలు వెల్లడిరచాయి. గుజరాత్‌లోని వారణాసికి చెందిన మిఠాయి తయారీదారులు రామమందిర ప్రారంభోత్సవ వేడుక కోసం 45 టన్నుల లడ్డూలను తయారు చేయనున్నారు. స్వచ్ఛమైన దేశీ నెయ్యితో ఈ లడ్డూలను తయారు చేస్తున్నారు. ఈ నెల 22న రామ్ లాలాకు ప్రసాదంగా వీటిని అందించను న్నారు. ఈ లడ్డూలను వీరు జనవరి 6 నుండి తయారు చేస్తున్నారు. రోజుకు 1200 కిలోల లడ్డూలను తయారుచేస్తున్నారు.

బాబర్ అంటే కాంగ్రెస్‌కు ప్రేమ

సమాధిని సందర్శించిన ఫోటో విడుదల

అయోధ్య : అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం బీజేపీ' కాంగ్రెస్ మధ్య అగ్గిరాజేసింది. కార్యక్రమానికి హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు స్వయంగా ఆహ్వానించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యక్రమం అని, రాలేమని కాంగ్రెస్ పార్టీ స్పష్టంచేసింది. కాంగ్రెస్ పార్టీ తీరును అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ తప్పు పట్టారు. బాబర్ సమాధి వద్ద రాహుల్ గాంధీ ఉన్న ఫొటోను హిమంత శర్మ షేర్ చేశారు. 'రాహుల్ ఒక్కరే కాదు, మూడు తరాల నేతలు బాబర్ సమాధిని సందర్శించారు. హిందువులు అంటే వారికి అంత ద్వేషం ఎందుకు..? రామ్ లల్లా అంటే విద్వేషంతో ఎందుకు ఉన్నారు' అని ట్వీట్ చేశారు. 2005లో రాహుల్ గాంధీ అఫ్ఘనిస్తాన్ వెళ్లిన సమయంలో రాహుల్ గాంధీ ఫొటో దిగారు. ఆ ఫొటోను హిమంత శర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. హిమంత శర్మ తీరును కాంగ్రెస్ పార్టీ ఖండిరచింది. 'ఆలయం, మసీదుకు వెళ్లడం అనేది ఒకరి ఇష్టానికి సంబంధిం చిన అంశం. దానిని బీజేపీ ఎందుకు రాజకీయం చేస్తుంది. భక్తిని రాజకీయం చేయడం సరికాదు' అని కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ ఘడ్ కౌంటర్ ఇచ్చారు.

అసలు నిజం

వేటగాడా..
నీ ఇనుప కంచెల పైనుండి ఎగురుతున్న
మా రెక్కల చప్పుడు విని గాబరాపడుతున్నా వెందుకు?
మా స్వేచ్ఛా కువకువలు విన్న మనుషులు
ఆకాశానికేసి తలెత్తి చూస్తే కంగారుపడుతు న్నావెందుకు?
ఆ స్వేచ్ఛా కువకువలు వారిలో
ఎగరాలనే కాంక్షను రగిలిస్తాయనే భయమా?
వేటగాడా..
మా రెక్కలిరిసి నీ ఇనుప గోడల మధ్యనే
మము బంధించినావు కదా? అయినా...
నీవు బెరుకుబెరుకుగానే ఉంటున్నావెందుకు?
గాలితో జరుపుతున్న మా కువకువల సంభాష ణలను నీ నిఘాయంత్రం తర్జుమా చేయలేక పోతున్నందుకా?
వేటగాడా..
నీ ఇనుప గోడల మధ్యనే ఉన్న
మా కుదురు నిదురను తలచి
నీవు నిదురలోనే ఉలిక్కిపడుతున్నావెందుకు?
మా నిదురల్లో నీ ఇనుప గోడలను
బద్దలు చేసే ఆలోచనలేవో చేస్తున్నామని
మా కలల్లో నూతన స్వేచ్ఛా ప్రపంచాలనేవో
కలగంటున్నామనే తలపులు నీ బుర్రను
చిందరవందర చేసి నీ నిదురను చెడగొడుతు న్నాయా?
వేటగాడా..
నీ మొరటు దెబ్బలకు తట్టుకుని నిలబడుతున్న
మా ధైర్యమేదో తెలియక తలను బండకేసి
బాదుకుంటున్నావా?
మృత్యువులోనూ...మరో ప్రపంచాన్ని సృష్టిం చడమే మా ధైర్యం
వేటగాడా..
నీవెరుగని ఓ నిజాన్ని నీకు చెప్పనా...
స్వేచ్ఛగా ఎగరడం, స్వేచ్ఛగా కూయడమనే
మా సహజ గుణాన్ని నిర్మూలించడం
నీవల్ల కాదు... నీ వల్ల కాదు....

బిరప్ వి
జిల్లా ప్రధానకార్యదర్శి
మానవ హక్కుల వేదిక
ఉమ్మడి వరంగల్ జిల్లా

స్వేచ్ఛావాయువులు పీల్చిన తెలంగాణ

పదేళ్ల నిరంకుశం నుంచి బటపడ్డ మన తెలంగాణ సిఎం రేవంత్ పనితీరు...పద్దది బాగుంది నెలరోజుల పాలనపై కోదం డరామ్ విశ్లేషణ

హైదరాబాద్ :
తెలంగాణలో ఆంక్షలు బద్దలయ్యాయని.. ప్రాణం పోతున్న సందర్భంలో ఊపిరి పీల్చు కున్నట్లు అనిపిస్తోందని నెల రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రొఫెసర్ కోదండరాం కామెంట్స్ చేశారు. ప్రజలు స్వేచ్ఛగా బతికే రోజులు వచ్చాయని అన్నారు. గత పదేళ్ల పాలన అంతా నిరంకుశంగా, నిర్బంధాలతో సాగిందని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరకుశం రాజ్యమేలిం దన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. నెల రోజుల కాంగ్రెస్ పాలన బాగుందని కొనియాడారు. వాట్సాప్ కాల్స్ ఆపేసి నార్మల్ కాల్స్ మాట్లాడుకునే స్థితి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్ధతి,పాలనీతీరు బాగుందని.. తీతాలు సమయానికి రావడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని, అన్ని అంశాలపై సమీక్షలు చేస్తూ మార్పు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఉద్యమ సమయంలో పెట్టిన కేసులు ప్రభుత్వం ఎత్తే స్తుందని, ఉద్యమ కేసులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం సేకరిస్తోందని ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలన్న తపనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెర వేర్చడంతో పాటు, పాపక్షాళనకు కూడా పూనుకోవడం అభినందించదగ్గ అంశమని అన్నారు. తెలంగాణ ప్రజలకు మేలు చేసేందుకు ఏ బాధ్యత ఇచ్చినా స్వీకరించను న్నట్లు స్పష్టం చేశారు. పదవులు బాధ్యత తప్ప తమకు అచేమి అధికారాన్ని అనుభ వించే అవకాశం కాదని చెప్పారు. తమ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయబోమని ఆనాడే చెప్పామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తాము పోటీ చేయరు లేదని తమ మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కోదండరాం పార్టీ తెలంగాణ జన సమితి పోటీ చేయకుండా పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిం చింది. ఈ క్రమంలో ఆయన ఆలోచనల్ని.. సేవల్ని తెలంగాణ అభ్యున్నతి కోసం విని యోగించుకోవాలని రేవంత్ రెడ్డి భావిస్తు న్నారు. సీఎం రేవంత్ రెడ్డితో ముందు నుంచీ ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో పాటు మంత్రిని చేయాలని అనుకుంటున్నారన్న ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ప్రస్తుతం రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎమ్మెల్సీ కోటాలో జరగనున్న ఈ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది. ఆ రెండు కాంగ్రెస్ ఖాతాలో పడే అవకాశాలు ఉన్నాయి. ఈ రెండిరటిలో ఒకటి కోదండరాంకు ఇచ్చేలా హైకమాండ్ కు రేవంత్ సిఫారసు చేశారని చెబుతున్నారు. వారి నుంచి అనుమతి రాగానే తన తదుపరి చర్యలు తీసుకుం టారు. రాజ్యసభ ఇస్తారని గతంలో ప్రచారం జరిగినా ఆయనను మంత్రిని చేయాలని కోదండరాం అనుకుంటున్నారని చెబుతు న్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కోదండరాం పాత్ర కీలకం. పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసి అన్ని పార్టీలను ఏకతా టిపైకి తెచ్చారు. కానీ జరిగిన పోరాటాన్ని బీఆర్ఎస్ మాత్రమే క్యాష్ చేసుకుంది. తర్వాత కోదండరాంను మొత్తంగానే దూరం పెట్టింది. ఇటీవల ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించారు. పదవుల కోసం అయితే కేసీఆర్ వెంటే ఉండేవారని.. ఆయన తెలంగాణ బాగు కోసమే పని చేస్తారన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. తెలంగాణ ప్రభుత్వ ఇమేజ్ పెంచుకోవడానికి ఆయన సేవలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి అనుకుం టున్నారు. కోదండరాంను మంత్రిని చేస్తే.. బీఆర్ఎస్ పై నైతికంగా పైచేయి సాధించిన ట్లవుతుంది. కోదండరాం కూడా తెలంగాణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో భాగంగా పని చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

మేడిగడ్డ అక్రమాలపై ప్రభుత్వం సీరియస్

తనిఖీల్లో పలు రికార్డులు స్వాధీనం

హైదరాబాద్,జనవరి12 : మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఈ క్రమంలోనే హైదరాబాద్ జలసౌధ, మేడిగడ్డతో పాటు పలు చోట్ల ఏకకాలంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రైడ్స్ జరిగాయి. భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ నీటిపారుదల శాఖ కార్యాలయంలో నిర్వహించిన తనిఖీల్లో అధికారులు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మేడిగడ్డ బ్యారేజీతోపాటు కన్నెపల్లి పంప్‌హౌస్‌లో రెండు టీఎంసీలు, మూడో టీఎంసీకి చెందిన పనులు, పంప్‌హౌస్‌ల÷ళ్లు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంప్ హౌస్‌లకు చెందిన ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 7 లింక్‌లలో లింక్1 లోని నాలుగు ప్యాకేజీలుగా చేపట్టిన పనులకు సంబంధించిన కీలక÷ళ్లైపై అధికారులు ఫోకస్ పెట్టారు. ప్రాజెక్టు అంచనా వ్యయాలు, సవరించిన అంచనాలు సహా సంబంధిత÷ళ్లైను స్వాధీనం చేసుకున్నారు. ప్రాజెక్టు పనులు ప్రారంభమైన 2016 నుంచి పూర్తయ్యే నాటికి గల రికార్డులు, పత్రాలు÷ళ్లైను, జీవో కాపీలను అధికారులు సీజ్ చేశారు. ఏఈ నుంచి సీఈ, ఈఎన్‌సీల స్థాయి వరకూ ఎంతమంది అధికారులు పని చేశారు? ఎవరైనా సస్పెన్షన్‌కు గురయ్యారా ఏసీబీకి పట్టుబడ్డారా? వారి ఆర్థిక వ్యవహార శైలికి సంబంధించిన డేటా కూడా సేకరిస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ లోపాలపై జ్యుడీషియల్ విచారణ కోసం సిట్టింగ్ జడ్జిని నియమించాలని తెలంగాణ హైకోర్టును రాష్ట్ర ప్రభుత్వం కోరింది. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధేకు లేఖ రాశామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఆధారాలు తారుమారు చేస్తారనే ఉద్దేశంతో విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు ఉత్తమ్ వెల్లడించారు.

ఐపిఎస్ అధికారి నవీన్ కుమార్ అరెస్ట్

హైదరాబాద్,జనవరి12 : ఓ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఇంటి కబ్జాకు యత్నించిన కేసులో ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్ ను శుక్రవారం సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో జాయింట్ డైరెక్టర్ గా ఉన్న నవీన్ కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ భన్వర్ లాల్ ఇంట్లో అ÷–దదెకు ఉన్నారు. అయితే, ఆ ఇంటిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారంటూ భన్వర్ లాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో గతంలో నవీన్ కుమార్ ను విచారించి నోటీసులిచ్చారు. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి నవీన్ కుమార్ అన్న, వదినలను అరెస్ట్ చేసిన సీసీఎస్ పోలీసులు.. తాజాగా నవీన్ కుమార్ ను సైతం అదుపులోకి తీసుకున్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై పోరాటం

భువనగిరి సమీక్షలో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,జనవరి12 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు ప్రజల తరుపున పోరాటం చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఐదేళ్లు కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఆ పార్టీ ఇచ్చిన హామీల పుస్తకంను బైబిల్, ఖురాన్, భగవద్గీత లాగా చదవి, అవి అమలు చేసేంత వరకు వదలొద్దు అని కార్యకర్తలకు కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఒక్క నెలలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ మాత్రమేనని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్ లో జరిగిన భువనగిరి పార్లమెంట్ సమీక్ష సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్నజనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మిగతా 6 నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు.'ఎన్నికల్లో ఎదురు దెబ్బలు, గెలుపులు సహజం. ఈరోజు మనం ఒడిపోయాము అని నిరాశ చెందాల్సిన అవసరం లేదు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్నికరపత్రంలా మాట్లాడించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఇష్టం వచ్చినట్లు దుష్ప్రచారం చేయించారు. మునుగోడు నియోజకవర్గంలో ఎ÷–లోరైడ్ సమస్య తీర్చింది నిజం కాదా!. ఇంటింటికీ మంచి నీళ్ళు ఇచ్చింది నిజం కాదా!.. పదేండ్లల్లో చేసిన అభివృద్ధి కనిపిస్తుంటే, కళ్ళు లేని కబోదిలా కాంగ్రెస్ పార్టీ వ్యహరిస్తుంది. ఇప్పుడే ట్రైలర్ స్టార్ట్ అయింది, కేసీఆర్ ప్రజాశేత్రంలోకి రాగానే అసలు సినిమా స్టార్ట్ అవుతుందని' కేటీఆర్ అన్నారు.

కాలారామ్ ఆలయంలో చీపురు పట్టిన ప్రధాని

ఆలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు

నాసిక్,జనవరి12 : దేశ ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం నాసిక్‌లోని ప్రసిద్ధ ప్రాచీన కాలారాం ఆలయంలో మాప్ పట్టి పరిసరాల పరిశుభ్రతకు దిగారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో శుక్రవారం ఆయన ముందుగా స్థానిక కాలారాం ఆలయంలో పూజలు నిర్వహించారు. సంత్ ఏక్‌నాథ్ విరచిత భావార్థ రామాయణం ప్రవచనాలను ఆలకించారు. భక్తులతో కలిసి చరణాలను పఠిస్తూ చిరుతల వాయిద్యానికి దిగారు. తరువాత ఆవరణలో జరిగిన స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని మోడీ ఇక్కడ శ్రమదానం, రామాయణ పారాయణంలో పాల్గొన్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆవరణలో ఊడ్చి, తరువాత శుభ్రం చేశారు. అయోధ్యలో రామాలయ ప్రాణప్రతిష్ట నేపథ్యంలో పౌరులంతా విధిగా ఆలయాల పరిశుభ్రత పనులలో పాల్గొనాల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇక్కడి కాలారాం ఆలయానికి విశిష్ట చరిత్ర ఉంది. గతంలో మొఘలులు విధ్వంసంలో కూలిన ఆలయాన్ని 1700 సంవత్సరంలో పున ః నిర్మించారు. ఇక్కడి రాముడు కేవలం నిమిషంన్నరలో 14000 మంది రాక్షసులను సంహరించారనే కథ ఉంది. దానవుల అంతానికి పాల్పడిన ఈ రాముడికి తరువాత కాళారాముడు అనే పేరు వచ్చిందని చెపుతారు. నాసిక్‌కు రాముడికి అపూర్వ అనుబంధం ఉందని, శ్రీరాముడు ఎక్కువ కాలం ఇక్కడి పంచవటిలోనే గడిపారని వివరించారు దేశంలోని ప్రతి ఆలయం పరిశుభ్రంగా ఉండాలి. ఇందులో తాను కూడా ఓ పాత్ర వహించడం తనకు ఆనందం కల్గించిందని మోడీ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ విపక్షాలపై విరుచుకుపడ్డారు. దేశంలో కుటుంబ రాజకీయాలను నిర్మూలించాలని పిలుపునిచ్చారు. నాసిక్ లో భారీ రోడ్ షో నిర్వహించిన ప్రధాని.. అక్కడి ప్రజలకు ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఇవాళ నాసిక్ రావడం సంతోషంగా ఉంది. పంచవటి ప్రాంతంలో సీతారాములు గడిపారనే నమ్మకం ఉంది. రాముడు చాలాకాలం పాటు పంచవటిలో ఉన్నారు. అని మోదీ అన్నారు. అనంతరం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తపోవన్ గ్రౌండ్‌లో నేషనల్ యూత్ ఫెస్టివల్‌ను మోదీ ప్రారంభించారు. ఈ నెల 22న అయోధ్య ప్రాణప్రతిష్ట సందర్భంగా అన్ని ఆలయాల్లో క్లీన్ నెస్ డ్రైవ్ ప్రారంభించాలని కోరారు.

అయోధ్యకు అనుకూలమా ..వ్యతిరేకమా?

కాంగ్రెస్‌పై బండి సంజయ్ విమర్శలు

కరీంనగర్,జనవరి12 : అయోధ్య రాముడి విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమాన్ని కాంగ్రెస్ బహిష్కరించడం సిగ్గు చేటని, రామ మందిర నిర్మాణానికి వ్యతిరేకమా అనుకూలమాకాంగ్రెస్ చెప్పాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. కరీంనగర్ లో సీఐటీడీ (సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్) విస్తరణ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రామ మందిరం స్థానంలో బాబ్రీ మసీదును నిర్మిస్తే కాంగ్రెస్ లీడర్లు వెళ్లేవారేమో. ఒక వర్గం ఓట్ల కోసమే కాంగ్రెస్ పాకులాడుతోంది. ఒవైసీకి కోపం వస్తుందనే భయంతోనే కాంగ్రెస్ బహిష్కరించింది. శాసనసభ ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసీని నియమించినప్పుడే కాంగ్రెస్ వైఖరి అర్థమైంది. బొటాబొటి మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్ సర్కార్‌ను కాపాడుకునేందుకు ఒవైసీతో అంటకాగుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడం ఖాయం' అని సంజయ్?అన్నారు.

స్వేచ్ఛావాయువులు పీల్చిన తెలంగాణ

పదేళ్ల నిరంకుశం నుంచి బటపడ్డ మన తెలంగాణ

సిఎం రేవంత్ పనితీరు...పద్ధది బాగుంది

నెలరోజుల పాలనపై కోదండరామ్ విశ్లేషణ

హైదరాబాద్,జనవరి12 : తెలంగాణలో ఆంక్షలు బద్దలయ్యాయని.. ప్రాణం పోతున్న సందర్భంలో ఊపిరి పీల్చుకున్నట్టు అనిపిస్తోందని నెల రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రొఫెసర్ కోదండరాం కామెంట్స్ చేశారు. ప్రజలు స్వేచ్ఛగా బతికే రోజులు వచ్చాయని అన్నారు. గత పదేళ్ల పాలన అంతా నిరంకుశంగా, నిర్బంధాలతో సాగిందని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరకుశం రాజ్యమేలిందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. నెల రోజుల కాంగ్రెస్ పాలన బాగుందని కొనియాడారు. వాట్సాప్ కాల్స్ ఆపేసి నార్మల్ కాల్స్ మాట్లాడుకునే స్థితి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్ధతి,పాలనీతీరు బాగుందని.. జీతాలు సమయానికి రావడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని, అన్ని అంశాలపై సమీక్షలు చేస్తూ మార్పు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఉద్యమ సమయంలో పెట్టిన కేసులు ప్రభుత్వం ఎత్తేస్తుందని, ఉద్యమ కేసులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం సేకరిస్తోందని ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలన్న తపతనో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, పాపప్రక్షాళనకు కూడా పూనుకోవడం ఆహ్వానించదగ్గ అంశమని అన్నారు. తెలంగాణ ప్రజలకు మేలు చేసేందుకు ఏ బాధ్యత ఇచ్చినా స్వీకరించనున్నట్లు స్పష్టం చేశారు. పదవులు బాధ్యత తప్ప తమకు అవేమి అధికారాన్ని అనుభవించే అవకాశం కాదని చెప్పారు. తమ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయబోమని ఆనాడే చెప్పామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తాము పోటీ చేయడం లేదని తమ మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కోదండరాం పార్టీ తెలంగాణ జన సమితి పోటీ చేయకుండా పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించింది. ఈ క్రమంలో ఆయన ఆలోచనల్ని.. సేవల్ని తెలంగాణ అభ్యున్నతి కోసం వినియోగించు కోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో ముందు నుంచీ ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంమలో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో పాటు మంత్రిని చేయాలని అను కుంటున్నారన్న ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ప్రస్తుతం రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎమ్మెల్యే కోటాలో జరగనున్న ఈ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది. ఆ రెండు కాంగ్రెస్ ఖాతాలో పడే అవకాశాలు ఉన్నాయి. ఈ రెండింటిలో ఒకటి కోదండరాంకు ఇచ్చేలా హైకమాండ్ కు రేవంత్ సిఫారసు చేశారని చెబుతున్నారు. వారి నుంచి అనుమతి రాగానే తన తదుపరి చర్యలు తీసుకుంటారు. రాజ్యసభ ఇస్తారని గతంలో ప్రచారం జరిగినా ఆయనను మంత్రిని చేయాలని కోదండరాం అనుకుంటు న్నారని చెబుతున్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కోదండరాం పాత్ర కీలకం. పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసి అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చారు. కానీ జరిగిన పోరాటాన్ని బీఆర్ఎస్ మాత్రమే క్యాష్ చేసుకుంది. తర్వాత కోదండారంను మొత్తంగానే దూరం పెట్టింది. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించారు. పదవుల కోసం అయితే కేసీఆర్ వెంటే ఉండేవారని.. ఆయన తెలంగాణ బాగు కోసమే పని చేస్తారన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. తెలంగాణ ప్రభుత్వ ఇమేజ్ పెంచుకోవడానికి ఆయన సేవలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. కోదండరాంను మంత్రిని చేస్తే.. బీఆర్ఎస్ పై నైతికంగా పైచేయి సాధించినట్లవుతుంది. కోదండరాం కూడా తెలంగాణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో భాగంగా పని చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

ధనుర్మాస ప్రత్యేకతే వేరు

ఘనంగా తిరుప్పావై ప్రవచనాలు

గోదాకళ్యాణంతో ముగియనున్న ధనుర్మాసం

చెన్నై,జనవరి12 : ఆదిత్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించి.. మళ్లీ మకర రాశిలోకి వెళ్లే వరకూ ఉన్న సమయమే ధనుర్మాసం. సూర్యుడు ఏడాదిలో ప్రతి నెలా ఒక్కో రాశిలో సంచరిస్తుంటాడు. సౌరమానం ప్రకారం సూర్యుడు ఏ రాశిలో ఉంటే.. ఆ నెలను ఆ రాశి పేరుతో పిలుస్తారు.మార్గశిరంలోనే ధనుర్మాసం ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి వైష్ణవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతుంటాయి. ధనుర్మాసంలో.. తెల్లవారుజాము నుంచే పండగ వాతావరణం నెలకొంటుంది. పొద్దుపొడవక ముందే కళ్లాపి చల్లడం, ముగ్గులు వేయడం, వూళ్లొని రామాలయానికో, వేంకటేశ్వర ఆలయానికో తరలి వెళుతుంటారు. ధనుర్మాసంలో వైష్ణవాలయాల్లో గోదాదేవి విరచిత తమిళ పాశురాలు వినిపిస్తుంటాయి. దక్షిణాయనం దేవతలకు రాత్రి. ఉత్తరాయణం పగలు. ఉత్తరాయణం ముందు వచ్చే ధనుర్మాసం దేవతలకు బ్రాహ్మీ సమయం. శ్రీరంగనాథుడి భక్తురాలైన గోదాదేవి నెల రోజుల పాటు రోజుకో పాశురం చొప్పున కృష్ణలీలల్ని కీర్తిస్తూ శ్రీవ్రతం ఆచరించింది. ఈ 30 పాశురాలు 'తిరుప్పావై' పేరుతో ప్రఖ్యాతి గాంచాయి.తమిళనాడు లోని శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవి ఆలయం మధురభక్తిని నేటికీ చాటుతోంది. ధనుర్మాసం సందర్భంగా ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. గోదాదేవి జన్మనక్షత్ర సమయంలో ఇక్కడ జరిగే రథోత్సవం, గోదాకల్యాణం వైభవంగా జరుగుతాయి.. ఈ ఆలయం నుంచి ఏటా బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలేశుడికి పూలహారాలు పంపించడం ఆనవాయితీ. మాసాల్లో మార్గశీర్షం నేను అని శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో చెబుతాడు. తమిళనాడు లోని శ్రీవిల్లిపుత్తూరుకు చెందిన విష్ణుచిత్తుడనే శ్రీరంగడి భక్తుడికి గోదాదేవి పసిబాలికగా ఉన్నప్పుడు దొరికింది. చిన్నప్పటి నుంచి ఆమెకు రంగడంటే వల్లమాలిన ప్రేమ. స్వామివారికి సమర్పించమని తన తండ్రి ఇచ్చిన పూలహారాలను ముందు తాను ధరించి స్వామికి ధరింపజేసేది గోదా! చివరకు శ్రీరంగడిని మనువాడి తన జన్మను చరితార్థం చేసుకుంది. తిరుమల శ్రీనివాసుడి సన్నిధిలో ధనుర్మాసమంతా సుప్రభాత సేవలో గోదాదేవి పాశురాలు ఆలపిస్తారు. గోదాదేవి కృష్ణభక్తికి ప్రతీకగా శ్రీవారి పవళింపు సేవ రజత కృష్ణస్వామి మూర్తికి నిర్వహిస్తారు. 12 అంతస్తులున్న విల్లిపుత్తూరు రాజగోపురం ప్రత్యేక ఆకర్షణ. 192 అడుగుల ఎత్తున్న రాజగోపురం నమూనా తమిళనాడు ప్రభుత్వ అధికార ముద్రగా చెలామణీలో ఉంది. ఈ ఆలయంలో శనివారం గోదా కళ్యాణం అత్యంత రమణీయంగా నిర్వహిస్తారు. తెలంగాణతో పాటు, అనేక వైష్ణవాలయాల్లో గోదాకళ్యాణ ఏర్పాట్లు చేశారు.

ఆ కోడిపుంజు నాదే మహాప్రభో

వీడియో విడుదల చేసిన బాధితుడు

కరీంనగర్,జనవరి12 : గత కొన్ని రోజులుగా నడుస్తున్న కరీంనగర్ కోడి పుంజు కథ మలుపు తిరిగింది. అధికారులు కోడి పుంజును వేలం వేద్దామనుకునే సరికి ఆ పుంజు తనదే అని బాధితుడు ఓ వీడియో రిలీజ్ చేశాడు. ఆ కోడి తనదేనని కోడి పందాల కోసం పుంజును సాకుతున్నానని వీడియోలో తెలిపాడు. తనది తనకు ఇవ్వాలని అధికారులను కోరారు. నాలుగు రోజుల క్రితం ఓ ప్రయాణికుడు వరంగల్ నుంచి వేములవాడకు వెళ్లే ఆర్టీసీ బస్సులో ఎక్కి సంచిలో తను తెచ్చుకున్న కోడి పుంజును బస్సులో మరిచిపోయాడు. డ్రైవర్ బస్సులో సంచి ఉందనుకొని ఓపెన్ చేసి చూస్తే అందులో పుంజు ఉంది. వెంటనే అతను ఆ పుంజును తీసుకెళ్లి బస్టాండ్ లోని అధికారులకు అప్పజెపపాడు. ఆ కోడి మంచి దిట్టంగా ఉండటంతో సుమారు 6 కిలోలు ఉండోచ్చని అంచనా వేశారు. పందెం కోడి కావడంతో దాని గురించి ఎవరైనా బధితుడు వస్తే ఇద్దామనుకొని అధికారులు ఆ పుంజును నాలుగు రోజులు బస్టాండ్ లోని ఓ కంచెలో ఉంచారు. కానీ ఎవ్వరూ రాకపోవడంతో శుక్రవారం రోజు వేలం వేయాలని అధికారులు నిర్ణయించుకున్నారు. కరీంనగర్ –2 డిపో పరిధిలో వేలం నిర్వహించబడును అని అధికారులు ప్రకటన చేశారు. ఆసక్తి కలవారు బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆర్టీసీ బస్సులో మరిచిపోయిన పందెం కోడి తనదేనని సిరిసిల్ల జిల్లా రుద్రంగికి చెందిన మహేష్ అనే వ్యక్తి ఓ వీడియో రిలీజ్ చేశాడు. తాను నెల్లూరు వాసినని వృత్తి రిత్యా సిరిసిల్లలో ఉంటున్నానని చెప్పాడు. సంక్రాంతికి ఊరికి తీసుకెళ్దామని కోడిని సాకానని తెలిపాడు. ఈనెల 9న కరీంనగర్ నుంచి వరంగల్ వెళ్తుండగా కోడిని సంచిలో పెట్టి మరిచిపోయానని చెప్పాడు. కోడి తనదేనంటూ ఆధారాలను ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. దీంతో కోడి పుంజు కథలో ట్విస్ట్ ఏర్పడ్డది. ఇప్పుడు అధికారులు ఆ కోడి పుంజును అతనికి ఇస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

ముగ్గురు ఆప్ సభ్యుల ఏకగ్రీవ ఎన్నికల

న్యూఢిల్లీ,జనవరి12 : ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యులు సంజయ్ సింగ్, స్వాతి మలివాల్, ఎన్‌డీ గుప్తా ఏకగ్రీవంగా రాజ్యసభ కు ఎన్నికయ్యారు. వీరికి గెలుపు పత్రాలను రిటర్నింగ్ అధికారి అందజేశారు. సంజయ్ సింగ్, ఎన్‌డీ గుప్తా, సుశీల్ గుప్తాల రాజ్యసభ పదవీకాలం జనవరి 27తో ముగియనుంది. ఈ నేపథ్యంలో సింగ్, గుప్తాలను రెండోసారి రాజ్యసభకు పార్టీ నామినేట్ చేసింది. సుశీల్ గుప్తా స్థానంలో డీసీడబ్ల్యూ మాజీ చీఫ్ స్వాతి మలివాల్‌ను 'ఆప్' నామినేట్ చేసింది. ఆప్ నామినేట్ చేసిన ముగ్గురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, ఆ ముగ్గురు మినహా ఎవరూ నామినేషన్లు దాఖలు చేయలేదనీ రిటర్నింగ్ అధికారి తెలిపారు. నామినేషన్ల గడువు జనవరి 9వ తేదీతో, నామినేషన్ల పరిశీలన జనవరి 10వ తేదీతో ముగిసింది.

కొడుకు బాగోగులపై ఆందోళన

అందుకే హత్య చేసినట్లు గుర్తింపు

బెంగళూరు,జనవరి12 : నాలుగేళ్ల కుమారుడిని హత్య చేసిన బెంగళూరు సీఈవో సుచనా సేథ్ బ్యాగులో ఓ నలిగిపోయిన లేఖ లభించిందని శుక్రవారం గోవా పోలీసులు తెలిపారు. కొడుకు బాగుగులు చూసే విషయంలో ఆందోళనే ఆమెను ఆ దారుణ హత్యకు పురిగొల్పినట్లు అర్థమవుతున్నదని పోలీసులు వెల్లడించారు. అయితే కేసు దర్యాప్తు సాగుతున్నందున ఆ లేఖలో ఏమున్నదో ఇప్పుడే వెల్లడించలేమని చెప్పారు. ఐ లైనర్‌తో టిష్యూ పేపర్‌తో రాసిన నోట్ నిందితురాలు సుచనా సేథ్ బ్యాగులో లభ్యమైందని కేసు దర్యాప్తు చేస్తున్న సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. ఆ నోట్‌ను తాము బయటపెట్ట దల్చుకోలేదని, బాబు బాగోగుల విషయంలో నెలకొన్న ఆందోళనే ఆమెను నేరానికి పురిగొల్పిందనే విషయం మాత్రం స్పష్టమవుతున్నదని ఆయన చెప్పారు. కాగా, ఉత్తరగోవాలోని కండోలిన్ అపార్టుమెంటులో ఇటీవల బెంగళూరుకు చెందిన ఓ స్టార్టప్ సీఈవో సుచనా సేథ్ (39) తన నాలుగేళ్ల కొడుకును హత్య చేసింది. ఆమెకు, ఆమె భర్తకు గత కొన్నాళ్లుగా వివాదం నడుస్తోంది. వారు విడాకుల కోసం ప్రయత్నిస్తున్నారు. ఇంతలో ఆమె ఈ ఘాతుకానికి పాల్పడింది. అనంతరం బాలుడి మృతదేహాన్ని బ్యాగులో కుక్కి బెంగళూరు తీసుకెళ్తుండగా గోవా పోలీసులు అరెస్ట్ చేశారు.

తిరుమల ఘాట్ రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

తిరుమల,జనవరి12 : తిరుమలలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ద్విచక్ర వాహనం.. అదుపుతప్పి ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ఘటనలో మహిళ అక్కడికక్కేడ ప్రాణాలు కోల్పోయింది. తిరుమల మొదటి ఘాట్ రోడ్ లోని 16వ మలుపు వద్ద ఘటన చోటుచేసుకుంది. జనవరి 12వ తేదీ శుక్రవారం తిరుమల నుండి తిరుపతికి వస్తుండగా.. బైక్ కంట్రోల్ తప్పి ..ఎదురుగా వచ్చిన బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు గాయపడ్డారు. క్షతగాత్రుల్లో తీవ్రంగా గాయపడిన జ్యోతి అనే మహిళా మృతి చెందింది. చికిత్స కోసం వెంటనే తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మరో ఇద్దరికి చికిత్స అందిస్తున్నారు. మృతురాలు గుంటూరు జిల్లా మాచర్ల ఎర్రగడ వీధికి చెందిన దాసరి జ్యోతిగా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని స్విమ్స్ ఆసుపత్రి నుండి రుయా మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

దుండగుల దాడిలో ఒకరు మృతి

నిర్మల్,జనవరి12 : నిర్మల్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. బైక్‌పై వెళ్తున్న ఇద్దరిపై గుర్తు తెలియని దుండగులు గొడ్డలితో దాడి చేశారు. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. ఈ విషాకదర సంఘటన నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ జంగల్ హనుమాన్ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. ఈ దాడిలో బుచ్చన్న(55) అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. దాడి అనంతరం దుండగులు పారిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అయోధ్యలో వైభవంగా ఉత్సవాలు

ఉత్సవాల్లో భాగం కావడం సుకృతం

ప్రధాని మోదీ భావోద్వేగం..

న్యూఢిల్లీ,జనవరి12 : ఈ నెల 22వ తేదీన అయోధ్య ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ వేడుకకు ముందుగా దాదాపు 11 రోజుల పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టనుంది. ఈ క్రమంలోనే 'అనుష్ఠానం' కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ మేరకు స్వయంగా మోదీ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో వాయిస్ మెసేజ్‌ని అప్‌లోడ్ చేశారు. ఇలాంటి గొప్ప ఉత్సవాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఇదో చారిత్రక ఘటన అంటూ ఆనందం వ్యక్తం చేశారు. దేశ ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని కోరారు. 'అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి మరో 11 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ వేడుకను నా చేతుల మీదుగా జరగాలనే ఆ దేవుడు నాకీ జన్మ ఇచ్చినట్టున్నాడు. దేశ ప్రజలందరికీ ప్రతినిధిగా నేనీ ప్రాణప్రతిష్ఠ చేస్తాను. శుక్రవారం నుంచి 11 రోజుల పాటు పలు కీలక కార్యక్రమాలు జరుగుతాయి. అసలు ఈ ఘట్టాన్ని తలుచుకుంటేనే నేను భావోద్వేగానికి లోనవు తున్నాను. నా జీవితంలో ఇలాంటి అనుభూతి కలగడం ఇదే తొలిసారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జీవితంలో ఇలాంటి క్షణాలు చాలా అరుదుగా వస్తాయని, ఇదంతా ఆ దైవ సంకల్పమే అని భావోద్వేగానికి లోనయ్యారు ప్రధాని మోదీ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రామ భక్తులంతా ఉప్పొంగిపోయే సందర్భమని అన్నారు. ప్రతి చోటా రాముడే కనిపిస్తున్నాడని చెప్పారు. అయోధ్య రామ మందిరాన్ని దేశానికే తలమానికంగా నిలిచేలా నిర్మించారు. ఈ ఆలయ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి కేవలం 11 రోజులు మాత్రమే ఉంది. జనవరి 22న ఈ ఆలయాన్ని పలువురు ప్రముఖుల చేతుల మీదుగా హోమాది క్రతువులు నిర్వహించి శ్రీరాముని విగ్రహాలను ప్రతిష్ఠించ బోతున్నారు. ఈ మహోత్తర ఘట్టాన్ని వీక్షించేందుకు యావత్ దేశం సహస్రకోటి కళ్లతో దురుచూస్తోంది. ఈ తరుణంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా ఒక ట్వీట్ చేశారు. అయోధ్య రామలాలా విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11 రోజులు మాత్రమే ఉంది. ఈ అద్భుతమైన ఘట్టంలో మీ అందరి తరఫున పాల్పంచుకోవడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను అన్నారు. శ్రీ రామచంద్ర ప్రభువు మీ అందరి ప్రతినిధిగా నన్ను ఎ

యువతి మృతి కేసు కీలక మలుపు

డిప్రెషన్‌లో ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తింపు

నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై సస్పెన్షన్

రంగారెడ్డి,జనవరి12 : మొయినాబాద్‌లో యువతి మృతి కేసు కీలక మలుపు తిరిగింది. బాకరం గ్రామ పరిధిలో సోమవారం మంటల్లో కాలిపోయిన యువతి మృతదేహం ఘటన హత్య కాదు.. ఆత్మహత్యగా పోలీసుల దర్యాప్తులో తేలింది. మృతి చెందిన యువతిని మల్లేపల్లికి చెందిన తైసీల్‌గా (22) గుర్తించారు. డిప్రెషన్, స్నేహితురాలితో ఎడబాటు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు వెల్లడైంది. జనవరి 8వ తేదీని ఇంటి నుంచి ఆటోలో సంఘటన స్థలానికి వచ్చి మధ్యాహ్నం 2 గంటల సమయంలో తానంత తానుగా పెట్రోల్ లేదా డీజిల్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతురాలు చదువు పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉంది. గతంలో రెండు మూడు సార్లు ఇలాగే ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇంట్లో గొడవపడి ఒకటి రెండు రోజుల్లో తిరిగి వచ్చేదని.. అందుకే ఈసారి కూడా అలాగే వస్తుందని భావించి పోలీస్ స్టేషన్‌లో ఆలస్యంగా ఫిర్యాదు చేసినట్లు తలిదండ్రులు పోలీసులకు తెలిపినట్లు సమాచారం. ఘటన సంబంధించి పూర్తి సమాచారాన్ని పోలీసులు సేకరించే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో పోలీసుల విచారణలో పలు కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఘటన జరిగిన తరువాత సీసీ కెమెరాల పరిశీలించిన పోలీసులకు.. ఒక ఆటో అక్కడి పరిసరాలలో అనుమానాస్పదంగా తిరగడం కనిపించింది. దీంతో పోలీసులు ఆటో నడిపిన వ్యక్తిని గుర్తించి విచారించారు. వెయ్యి రూపాయలు ఇచ్చి డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ దగ్గర దింపమని యువతి కోరిందని.. తాను అలాగే అక్కడ దించేసి వెళ్లినట్లు ఆటో డ్రైవర్ పోలీసులతో చెప్పాడు. తరువాత ఎం జరిగిందో తెలియదని అన్నాడు. అయితే యువతి ఆత్మహత్యకు ఒక రోజు ముందే 5 లీటర్ల పెట్రోల్ తీసుకొని ఫ్రెండ్ ఇంట్లో పెట్టినట్లు తెలిసింది. ఘటన జరిగిన రోజు ఉదయం తన వెంట తెచ్చుకోని బలవన్మరణానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు.. మొయినాబాద్‌తోపాటు చేవెళ్ల, శంకర్ పల్లి, షాబాద్ పోలీస్ స్టేషన్ పోలీసులతో కలిసి లో బృందాలుగా విడిపోయి ఈ కేసును ఛేదించాయి. కేసులో హబీబ్ నగర్‌లో పోలీసుల నిర్లక్ష్యంపై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 8న తైసీల్ కనిపించకుండా పోగా.. పదో తేదీనా యువతి సోదరుడు హబీబ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు చేసినా పోలీసులు ఇప్పటి వరకు కేసు నమోదు చేయలేదు. దీంతో హైదరాబాద్ సీపీ స్వయంగా హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కేసు వివరాలను పరిశీలించారు. కేసుపై విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. హబీబ్ నగర్ పోలీసుల నిర్లక్ష్యంపై విచారణ చేస్తామన్నారు. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తామని చెప్పారు. మొయినాబాద్ యువతి మృతి ఘటనపై సౌత్ జోన్ డీసీపీ సాయి చైతన్య సీరియస్ అయ్యారు. ఘటనలో మిస్సింగ్ కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించిన హబీబ్ నగర్ ఎస్సై శివను సస్పెండ్ చేశారు. ఇన్‌స్పెక్టర్ రాంబాబుకు మెమో జారీ చేసినట్లు తెలిపారు.

పాఠ్య ప్రణాళికలో ఫ్యూచర్ స్కిల్స్ అంశం

విద్యాశాఖపై సమీక్షలో సిఎం జగన్ సూచన

అమరావతి,జనవరి12 : ఫ్యూచర్ స్కిల్స్ అంశాన్ని పాఠ్య ప్రణాళికలో పొందుపరిచే కార్యక్రమాన్నీ త్వరగా పూర్తిచేయాలని సీఎం జగన్ అన్నారు. దీనిలో భాగంగా ఫైనాన్షియల్ లిటరసీలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలనన్నారు. దీనివల్ల ఆర్థిక వ్యవహారాలపై అవగాహన ఏర్పడుతుందని సీఎం అన్నారు. 8వ తరగతి నుంచి ఒక సబ్జెక్టుగా ఫ్యూచర్ స్కిల్స్ బోధించేందుకు చర్యలు తీసుకున్నా మన్న అధికారులు. ఇప్పటికే ఒక సెమిస్టర్‌కు సంబంధించి సిలబస్ రూపొందించామని అధికారులు వెల్లడించారు. విద్యాశాఖపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్ కుమార్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. విద్యాశాఖలో అమలు చేస్తున్న పలు కార్యక్రమాల ప్రగతిని సీఎంకు అధికారులు వివరించారు. ఐబీ విద్యా బోధనపై సీఎం సమీక్షించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఐబీ బోధనపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యాశాఖలో టీచర్ల సహా సిబ్బంది, అధికారులకు ఐబీ ప్రతినిధులు శిక్షణ ఇవ్వనున్నారు. టీచర్లు, ఎంఈఓలు, డీఈఓలు సహా సిబ్బంది శిక్షణ పొందనున్నారు. 2025?26 విద్యా సంవత్సరం నుంచి ఐబీ విద్యా బోధన ఒకటో తరగతితో ప్రారంభం కానుంది. ఐబీ.. జాయింట్ సర్టిఫికేషన్ ఇవ్వనుంది. ఫ్యూచర్ స్కిల్స్‌లో ముందడగుపై సీఎం సమీక్ష జరిపారు. ప్రతి మూడు పాఠశాలలకు ఫ్యూచర్ స్కిల్స్‌పై ఒక నిపుణుడు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు.. ఇప్పటికే 2066 మంది ఫ్యూచర్ స్కిల్స్ ఎక్స్‌పర్ట్‌లను వివిధ ఇంజనీరింగ్ కాలేజీల్లో గుర్తించామని వెల్లడించారు. వారికి గౌరవవేతనం చెల్లిస్తున్నామని అధికారులు తెలిపారు.

ఆకాశ్ ఎన్‌జీ క్షిపణి పరీక్ష విజయవంతం

చాందీపుర్,జనవరి12 : డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ప్రమోగించిన ఆకాశ్ ఎన్‌జీ క్షిపణి పరీక్ష విజయవంతమయ్యింది. ఒడిశాలోని చాందీపుర్‌లో సమీకృత పరీక్ష వేదిక నుంచి శుక్రవారం ఉదయం 10:30 నిమిషాలకు ఈ క్షిపణిని ప్రయోగించారు. ఆకాశ్ ఎన్‌జీ క్షిపణి మానవ రహిత విమానాన్ని గాల్లోనే ధ్వంసం చేసింది. విజయవంతంగా ప్రయోగించిన ఈ క్షిపణి రేంజి 80 కిలోమీటర్లని తెలిపింది. చాలా తక్కువ ఎత్తులో ఉన్న హై-స్పీడ్ మానవ రహిత విమానం పై ఆకాశ్ ఎన్‌జీ క్షిపణిని ప్రయోగించారు. లక్ష్యాన్ని గుర్తించిన క్షిపణి.. విజయవంతంగా మానవ రహిత విమానాన్ని ధ్వంసం చేసింది. దేశీయంగా అభివృద్ధి చేసిన రేడియో ఫ్రీక్వెన్సీ సీకర్, లాంచర్, మల్టీ-ఫంక్షన్ రాడార్, కమాండ్, కంట్రోల్ %డ% కమ్యూనికేషన్ సిస్టమ్‌తో కూడిన పూర్తి ఆయుధ వ్యవస్థ పనితీరును పరీక్షించినట్లు %ణ=ణూ% ఒక ప్రకటనలో తెలిపింది. ఆకాశ్ ఎన్‌జీ క్షిపణి పరీక్షను విజయవంతంగా చేపట్టేందుకు కృషి చేసిన డీఆర్‌డీఓకు, భారత వైమానిక దళానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందనలు తెలిపారు.

ధరణిలో దాదాపు రెండున్నర లక్షల అప్లికేషన్లు!!

పరిష్కార మార్గాలపై రాష్ట్ర ప్రభుత్వానికి కమిటీ సిఫార్సులు

హైదరాబాద్,జనవరి12 :ధరణి సమస్యలను సెట్? చేయాలని రేవంత్ సర్కార్? నిర్ణయం తీసుకుంది.పెండిం?గ్ లో రెండున్నర లక్షలకుపైగా అప్లికేషన్లు ఉన్నాయని తేల్చింది. వాటి పరిష్కారం చూపించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఫీల్డ్? విజిట్? చేసి ప్రాబ్లమ్స్? తెలుసుకోవాలని ఆలోచనలో ఉంది. సమస్యలపై ధరణి కమిటీ చర్చించింది. త్వరలో గవర్నమెంట్?కు పలు సిఫార్సులు చేయనుంది. అటవీ,వక్ఫ్?,దేవాదాయ,సర్కార్? భూములపైనా రిపోర్ట్? ఇవ్వనుంది. ఈ నెల 17న మరోసారి ధరణి కమిటీ సమావేశం కానుంది. ధరణి సమస్యలను పరిష్కరించిన తర్వాతే 'ది తెలంగాణ రైట్స్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదార్ పాస్ బుక్ చట్టం-2020'ను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఇందుకోసం ఎలా ముందుకు వెళ్తే బాగుంటుందనే దానిపైనా నిపుణుల నుంచి వివరాలు తెప్పించుకుంది. టైటిల్? గ్యారంటీ ఇచ్చేలా సమగ్ర రెవెన్యూ చట్టంగా ప్రస్తుతం ఉన్న చట్టాన్ని మార్చాలని సర్కారు భావిస్తోంది. అయితే ఈ చట్ట సవరణ కంటే ముందు లక్షల సంఖ్యలో ధరణిలో పెండింగ్?లో ఉన్న అప్లికేషన్లను పరిష్కరించడంతోపాటు ఇప్పటికే ధరణిలో పలుమార్లు రిజెక్ట్? అయిన భూసమస్యల అప్లికేషన్లను ఎలా క్లియర్? చేయాలనే దానిపైనే ఫోకస్? పెట్టింది. గ్రామం, మండలాల వారీగా ఎక్కడ .. ఏ రైతు.. ఏ సమస్య పై ధరణిలో అప్లై చేసుకున్నారో తెలుసుకుని, మండలాల వారీగా సమస్యలకు పరిష్కారం చూపాలని భావిస్తోంది. ధరణి వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎలాంటి వివాదాలు లేకుండా భూమాత పోర్టలను తీసుకువస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్? హామీ ఇచ్చింది. అందుకు తగ్గట్టుగానే ముందుకు సాగుతోంది. ధరణి సమస్యలు, ధరణి పోర్టల్? రీ కన్ స్ట్రక్షన్ పై ?సీసీఎల్?ఏ నవీన్? మిట్టల్ కన్వీన?ర్ గా సీఎంఆర్వో పీడీ లచ్చిరెడ్డి, భూమి సునీల్, కోదండరెడ్డి, మధుసూదన్?, రేమండ్? పీటర్‌తో ఏర్పాటైన కమిటీ గురువారం సెక్రటేరియెట్?లో సమావేశమైంది. సమస్యల పరిష్కారానికి ఏం చేయాలనే దానిపై చర్చించింది. ప్రధానంగా గ్రామాల్లోని సామాన్య రైతులు ధరణి విషయంలో పడుతున్న ఇబ్బందుల పరిష్కారం చూపడంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ధరణిలో దాదాపు రెండున్నర లక్షల అప్లికేషన్లు ప్రాసెస్? లో ఉన్నాయి. ముందుగా వీటన్నింటికి పరిష్కారం ఎట్లా చూపించాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వానికి కమిటీ సిఫార్సులు చేయనుంది. ధరణి పోర్టల్?లో ఎప్పటికప్పుడు మార్పులు చేసి అప్లికేషన్లకు అప్రూవల్? ఇస్తే ఎలా ఉంటుందనే దానిపై కమిటీ చర్చించింది. ఎంతకీ తెగని భూముల పంచాయితీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై కూడా త్వరలోనే కమిటీ పలు సూచనలు చేయనుంది. కోర్టు కేసులకు ఎలాంటి సమస్యలు వెళ్తున్నాయనే దానిపైనా కమిటీ సమావేశంలో చర్చించారు. ధరణి సాఫ్ట్ వేర్ ఏమిటి? ధరణిలో ఇప్పటి వరకు జరిగిన మార్పులు, చేర్పులపైనా కమిటీ సమగ్రంగా రిపోర్ట్? తెప్పించుకొని ప్రభుత్వానికి సిఫార్సులు చేయనుంది. ధరణి వచ్చిన తర్వాత అటు ఇటు అయిన ప్రభుత్వ భూములు, అసైన్డ్? , భూదాన్?, అటవీ, వక్ఫ్?,దేవదాయ భూములపై కమిటీ దృష్టి సారించనుంది. అలా ఎన్ని భూములు పట్టాలుగా మారాయి ? ఎవరెవరికి దేని ప్రకారం చేశారనే దాన్ని కమిటీ పరిశీలించి ప్రభుత్వానికి రిపోర్ట్? ఇవ్వనుంది. అదే సమయంలో పట్టా భూములుగా ఉండాల్సిన రైతుల భూములు ఏవి తప్పుగా నమోదయ్యాయి ? నిషేధిత జాబితాలో ఏమున్నాయో వాటిపైనా దృష్టి పెట్టనుంది. ఫలితంగా పేద రైతులకు ఇబ్బందులు లేకుండా ధరణిలో సవరణలు చేపట్టనున్నారు. ఇక రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం.. అమ్మడానికి వీల్లేని భూములను 22(ఏ) కింద నిషేధిత జాబితాలో పెట్టగా, అందులో పెట్టిన భూములు చాలా చోట్ల మాయమయ్యాయని, వేల కోట్ల విలువైన భూకుంభకోణం జరిగిందని ప్రభుత్వం గుర్తించింది. ఇంకోవైపు కొత్తగా ఏర్పాటైన ధరణి కమిటీ ముందున్న ప్రధాన సమస్యల్లోనిషేధిత జాబితా భూములే కీలకంగా మారాయి. ధరణి రికార్డుల ప్రకారం నిషేధిత జాబితాలో చేరిన రైతుల పట్టా భూములను తిరిగి వారి పేరిట రికార్డు చేయడమే పెద్ద సవాల్‌గా మారనుంది. ధరణిలో పుట్టెడు సమస్యలు ఉన్నాయని ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వ్యవస్థతో లక్షల మంది రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వ్యవస్థనే అప్పటి ప్రభుత్వం పూర్తిగా నాశనం చేసిందని మండిపడ్డారు. అసైన్డ్?, ప్రభుత్వ, వక్ఫ్? భూములు ఎలా ఉన్నాయి? వాటి స్టేటస్? ఏమిటనేది కూడా చూస్తామన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన దాని ప్రకారం ధరణిలో సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా అన్నీ సవరించేలా మార్పులు చేస్తమన్నారు.భూములన్నీ డిజిటలైజ్? చేయాలని.. టైటిల్? గ్యారంటీ ఉండాలనేది 2003లోనే కాంగ్రెస్? పార్టీ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ధరణితో రాష్ట్ర రైతాంగం పెద్ద ఎత్తున ఇబ్బంది పడుతుందని భూమి సునీల్? అన్నారు. ఏ విధంగా కమిటీ రిపోర్ట్? ఇవ్వాలనే దానిపై చర్చించినట్లు చెప్పారు. ఈ నెల 17న మరోసారి కమిటీ సమావేశమవుతుందని, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేలా నివేదికలు ఇస్తామని ఆయన చెప్పారు. ధరణిలోని భూములతో ముడిపడిన ఏ సమస్యనూ పరిష్కరించే అధికారం తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్, భూపరిపాలన ప్రధాన కమిషనర్‌కు లేకుండా గత ప్రభుత్వం చేసింది. 'తెలంగాణ భూమి హక్కులు పట్టాదారు పాస్‌పుస్తకం చట్టం-2020'ను అప్పట్లో తీసుకొచ్చారు. దీంతో రికార్డులతో ముడిపడిన ఏ సమస్యనైనా న్యాయస్థానంలో తేల్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇలా కోర్టుల్లో ధరణి విషయంలో ఏకంగా రెండు లక్షలకు పైగా కేసులు పడ్డాయి. దీంతో కోర్టుకు వెళ్లకుండా.. నెలలు, ఏండ్ల తరబడి సమస్యను జటిలం చేయకుండా అప్పీల్స్‌కు అవకాశం ఇచ్చేలా మార్పులు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

మిషన్ భగీరథ చెల్లింపులు చేయాలి

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచన

నల్గొండ,జనవరి12 : వచ్చే వేసవిలో మంచినీటి సమస్య వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఆ విషయంలో చొరవ చూపాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిఅన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయం కార్యాలయంలో మీడియా చిట్ చాట్‌లో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ కు సంబంధించిన విషయంలో ప్రభుత్వం చొర తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ లో కాంట్రాక్టర్లు చేసిన పనులకు పేమెంట్లు కూడా త్వరగా చెల్లించాలన్నారు. ఈ సంక్రాంతి రైతులకు అనుకూలంగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు లేదని ఏఎంఆర్పీకి నీరు రావడంలేదని చెప్పారు . ఈ సంవత్సరం ప్రతి పంట కూడా బాగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో తన కుమారుడు గుత్తా అమిత్ రెడ్డి నల్గొండ లేదా భువనగిరి ఏదో ఒక నియోజకవర్గ నుంచి ఎంపీగా పోటీ చేస్తారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో 14 లోక్ సభ స్థానాలు గెలుస్తామని అనడం అసమంజ సంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థను అయినా చులకనగా చూడరాదని, సీఎం రేవంత్ రెడ్డి శాసనమండలి పై చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి అన్నారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు చర్యలు సరికావన్నారు. రేవంత్ రెడ్డి ఒక నెల పరిపాలనపై ఇప్పుడే ఏం మాట్లాడలేమని అన్నారు. ఏ ప్రభుత్వమైనా మంచి చేస్తే స్వాగతిస్తామని స్పష్టం చేశారు.

లారీ పర్మిషన్ కోసం లంచం

ఎసిబికి చిక్కిన రవాణా అధికారి

యాదాద్రి భువనగిరి : లారీ నేషనల్ పర్మిట్ క్యాన్సిల్ కోసం 5 వేల రూపాయలు లంచం తీసుకుంటూ యాదాద్రి భువనగిరి రవాణా శాఖ అధికారి సురేందర్‌రెడ్డి ఏసీబికి పట్టుబడ్డారు. ఈ కేసులో ఆయనతోపాటు మరో ఇద్దరు ఏజెంట్లను ఏసీబీ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీఓ)గా సురేందర్‌రెడ్డి ఎనిమిదేండ్ల నుంచి పని చేస్తున్నారు. భూదాన్‌పోచంపల్లి మండలానికి చెందిన ప్రవీణ్ కుమార్ లారీ నేషనల్ పర్మిట్ క్యాన్సిల్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. లంచం ఇస్తేనే పర్మిట్ క్యాన్సిల్ చేస్తానని డీటీఓ డబ్బు డిమాండ్ చేశారు. దాంతో ప్రవీణ్ కుమార్ ఏసీబీని ఆశ్రయించాడు. శుక్రవారం ప్రవీణ్‌కుమార్ రూ.5వేలు తీసుకొని భువనగిరి జిల్లా రవాణా కార్యాలయానికి చేరుకున్నాడు. డబ్బును ఆర్టీఏ ఏజెంట్లు సురేశ్, అనిల్‌కు అప్పగించాలని డీటీఓ సూచించడంతో వారికి అందించాడు. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. డీటీఓతోపాటు ఇద్దరు ఏజెంట్లను అరెస్ట్ చేసి హైదరాబాద్ ఏసీబీ కోర్టులో ప్రవేశ పెట్టి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో సంబంధం ఉన్న ఏ2 మల్లికార్జున్ అనే వ్యక్తి పరారీలో ఉన్నారు. కాగా, హైదరాబాద్ హబ్సిగూడలో నివాసం ఉంటున్న సురేందర్‌రెడ్డి ఇంట్లో కూడా దాడులు చేసినట్లు ఏసీబీ నల్లగొండ డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు

విజయవాడ,జనవరి12 : వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలోని ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం దళారులు ప్రలోభాలకు గురిచేస్తున్నారని.. వారిని నమ్మొద్దని.. ఈ విషయంపై వస్తున్న వదంతులను కూడా నమ్మొద్దని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జే.నివాస్ ప్రకటించారు. శుక్రవారం నాడు తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఒప్పంద ఉద్యోగుల నుంచి దళారీలు డబ్బులు వసూలు చేస్తున్నట్టు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చిందని చెప్పారు. ఇలాంటి వదంతులను ఒప్పంద ఉద్యోగులు నమ్మొద్దని, ఎవరికైనా లంచం ఇచ్చినా, తీసుకున్నా ఇరువురూ శిక్షార్హులే అవుతారన్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఒప్పంద సిబ్బందిని క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 21వ తేదీన ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. అనంతరం సంబంధిత ఒప్పంద సిబ్బందికి చెందిన వివరాలను ఆర్థిక శాఖ వెబ్‌సైట్‌లో పొందుపరిచే ప్రక్రియ ఇంకా కొనసాగుతోందన్నారు. ఈ ప్రక్రియ ఒకవైపు కొనసాగుతుండగా కొంతమంది దళారులు ఒప్పంద ఉద్యోగులను ప్రలోభ పరుస్తున్నారని వీరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియ ఎలాంటి అవకతవకలకు తావులేకుండా సజావుగా, సక్రమంగా కొనసాగుతోందని జే.నివాస్ తెలిపారు.

పైగా ప్యాలెస్‌ను పరిశీలించిన ఉన్నతాధికారులు

హైదరాబాద్,జనవరి12 : సీఎం క్యాంప్ ఆఫీస్ కోసం పైగా ప్యాలెస్‌ను అధికారులు పరిశీలిస్తున్నారు. రెండు రోజుల క్రితం బేగంపేటలోని పైగా ప్యాలెస్ ను సీఎస్, పోలీసు ఉన్నతాధికారులు పరిశీలించారు. పైగా ప్యాలెస్ లో సీఎం క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందన్న దానిపై ఆరా తీశారు. నాలుగు ఎకరాలలో ఉన్న పైగా ప్యాలెస్.. సీఎం భద్రతకు సంబంధించి అనువుగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. పైగా ప్యాలెస్ లో సీఎం క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేస్తే సచివాలయానికి ఐదు నిమిషాల్లో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా సీఎం చేరుకుంటాడని అధికారులు భావిస్తున్నారు. బేగంపేటలోని పైగా ప్యాలెస్ పరిసరాల్లో ఎలాంటి రెసిడెన్షియల్ ఏరియాలేదు. దీంతో సామాన్యులకు ఎలాంటి ఇబ్బందులు కూడా తలెత్తవన్నది అధికారుల ఆలోచన. సీఎం కాన్వాయ్ వెళ్లేటప్పుడు ట్రాఫిక్‌ను ఆపకూడదని, ప్రజలతోనే ప్రయాణం చేద్దామని రేవంత్ రెడ్డి చెప్పడంతో అధికారులు ఈ నిర్ణయానికి వచ్చారు. జూబ్లీహిల్స్ లోని మర్రి చెన్నారెడ్డి ఇనిస్టిట్యూట్ లో సీఎం క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని గతంలో అధికారులు ఆలోచన చేశారు. అయితే జూబ్లీహిల్స్ లోని మర్రి చెన్నారెడ్డి ఇనిస్టి ట్యూట్ ఏరియాలో రెసిడెన్షియల్ ఏరియా ఉంది. దీంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతోంది. ఇక.. అధికారుల చూపు పైగా ప్యాలెస్ పై పడింది. ఇక్కడైతే ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని అధికారులు భావిస్తున్నారు. పైగా ప్యాలెస్ హెచ్ఎండీఏ స్వాధీనంలో ఉంది. ఆరో నిజాం నవాబు పైగా ప్యాలెస్ ను కట్టించాడు. ఇక్కడ పైగా ఫ్యామిలీ ఉండడంతో ఈ ప్యాలెస్ కు పైగా ప్యాలెస్ అని పేరు పెట్టారు.

కాశ్మీర్‌లో రెచ్చిపోయిన ఉగ్రవాదులు

ఆర్మీ వాహనంపై దాడి

శ్రీనగర్,జనవరి12 : సరిహద్దులో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. జమ్ము కశ్మీర్ పూంచ్‌లో శుక్రవారం సాయంత్రం ఆర్మీ వాహనాలపై టెర్రరిస్టులు దాడి చేశారు. అప్రమత్తమైన సైనికులు వారిపై ఎదురుకాల్పులు చేశారు. అయితే పరస్పర దాడుల్లో జరిగిన ప్రాణ నష్టంపై సమాచారం ఇంకా తెలియరాలేదు. రాజౌరీస్ లో ఇటీవలే జరిగిన ఉగ్ర దాడిలో నలుగురు సైనికులు మరణించగా తాజా ఘటన రెండోది. పూంచ్ లోని ఖనేతర్ జిల్లా కేంద్రానికి 40 కి.మీ.ల దూరంలో ఘటన చోటుచేసుకుంది.

కెసిఆర్ పోరాటం వల్లనే తెలంగాణ

చావునోట్లో తలపెట్టి రాష్ట్రం తెచ్చారు

సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వెల్లడి

మెదక్,జనవరి12 : తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ మొక్కవోని పోరాటం వల్లే వచ్చిందని, చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కెసీఆర్ లేకుండా తెలంగాణ లేదని.. కేసీఆర్‌ను తెలంగాణను ఎవరూ వేరు చేయలేరని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టే మన నీళ్లు మనకు వచ్చాయని, మన గ్రామలు అభివృద్ధి చెందాయన్నారు. ప్రజాతీర్పును అంగీకరిస్తూ బీఆర్ఎస్ పార్టీకి వేసిన ప్రతి ఓటు కోసం కృతజ్ఞతతో పనిచేస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ జిల్లా, మనోహరాబాద్ మండలం, జీడిపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఇప్పుడొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త మండలాలను, జిల్లాలను రద్దు చేస్తున్నట్లు తెలిసిందని, కొత్త విద్యుత్ పాలసీ తెస్తామని కాంగ్రెస్ అంటోందని, కొత్త పాలసీ అంటే పాత కాంగ్రెస్ కరెంటు తెస్తారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ రైతులకు ఇచ్చిన 24 గంటల కరెంట్‌పై అబద్ధాలు చెబుతున్నారని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, గజ్వేల్ డెవలప్‌మెంట్ అథారిటీని రద్దు చేశారని విమర్శించారు. మనం చేసిన అభివృద్ధిని కక్షతో అడ్డుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నామని, నెరవేర్చకపోతే ప్రజలు ఊరుకుంటరా? అని అన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలంటే రాజకీయం, బీఆర్ఎస్‌కు ప్రజలంటే బాధ్యత అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఢిల్లీలో కొట్లాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, ఓడినంత మాత్రన ప్రజలను వదిలేయమని.. వారి పక్షాన పోరాడతామని, బీఆర్ఎస్‌కు ప్రజలే దేవుళ్లని అన్నారు. ఎన్నికల హామీల అమలు కోసం ప్రజల పక్షాన అసెంబ్లీలో గట్టిగా పోరాడతామని హరీష్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ వచ్చింది కాబట్టే ఆసరా పెన్షన్ వచ్చింది, రైతుబంధు, రైతు బీమా వచ్చింది. కళ్యాణ లక్ష్మి వచ్చింది, దివ్యాంగుల పెన్షన్ వచ్చింది, కేసీఆర్ కిట్ వచ్చింది. ఇవన్నీ తెచ్చింది మన కేసీఆర్ అని గుర్తు చేశారు. బీఆర్ఎస్‌కు ప్రజలే దేవుళ్లు. బట్ట కాల్చి బీఆర్ఎస్ మీద వేస్తామంటే ప్రజలు ఊరుకోరన్నారు. ఎన్నికల హామీల అమలు కోసం ప్రజల పక్షాన అసెంబ్లీలో గట్టిగా పోరాడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ హేమలత, అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

పరకాల జనవరి 12 (నినాదం న్యూస్) :
నడికూడ మండల కేంద్రానికి చెందిన అంగిలి సారమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఈర రవీందర్ రావు మృతురాలి పార్థివ దేహాన్ని సందర్శించి పార్థివదేహానికి నివాళులర్పించి మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. అనంతరం అనారోగ్య కారణాల వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు .

శారద విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు

పరకాల జనవరి 12 (నినాదం న్యూస్) :
పరకాల పట్టణ కేంద్రంలోని పేరు ప్రఖ్యాతిగాంచిన శారదా విద్యావిద్యాలయంలో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థినులు వేసిన రంగు రంగుల రంగవల్లులు జాతాంలోని సంప్రదాయమును తలపించాయి. గొబ్బెమ్మ భోగిమంటలు, పిల్లల కోలాటాలు సందడి చేశాయి. పిల్లల హరిదాసు వేషం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రకరకాల దేవతామూర్తులతో బొమ్మల కొలువు, దివి నుండి భువికి దిగివచ్చిన దేవతామూర్తుల్లా కనిపించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్క సత్యనారాయణ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఎ. సుజని, యస్ నిరోష, యస్. భాగ్యని, పి.హెచ్. రజని, యం. రజిత, యం, శైలజ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు పటిష్ట బందోబస్తు.. సీఐ మల్లేష్

పరకాల జనవరి 12 (నినాదం న్యూస్) :
దామెర మండలం కోయిల్కాయి గ్రామ శివారులో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని 15 వ తేదీ రాత్రి నుంచి 17 వ తేదీ వరకు నిర్వహించే చెన్నకేశవ లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు ప్రభుత్వపైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు పరకాల రూరల్ సీఐ మల్లేష్ తెలిపారు. శుక్రవారం జాతర జరిగే గుట్ట వద్ద ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్, బందు తిరిగే ప్రదేశం, దుకాణాల ఏర్పాటు తదితర అంశాలపై స్థానిక సర్పంచి సత్యనారాయణ రెడ్డి, ఎస్సై కొంక అశోక్ తో కలిసి పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతర వద్ద తమ సిబ్బందితో బందోబస్తు చేయనున్నామని, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. జాతర వద్ద మద్యం అమ్మకాలు నిషేధమని అన్నారు. జాతరకు సమీపంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. గత జాతర లో రాజకీయ ప్రభ బండ్లను నిషేధించినట్లు గానే ఈ జాతర కు నిషేధించనట్లు సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొంక అశోక్, సర్పంచి సత్యనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ అన్ను విద్యాసాగర్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సారు జాతిపిత పై జర జాలి చూపించండయ్య...! రెండు చేతులు విరిగి ఉన్న గాంధీజీ విగ్రహం..!

పరకాల జనవరి 12 (నినాదం న్యూస్) :
పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి ఘోర అవమానం జరుగుచున్నది. రెండు చేతులు విరిగిపోయి మరియు విగ్రహం శిథిల వ్యవస్థలో ఉండి ఏళ్ల తరబడి గడుస్తున్న అనాటి నుండి నేటి వరకు ఏ పాలకులు జాతిపితను పట్టించుకున్న పాపనా పోలేదు. గత ప్రభుత్వాలు పట్టించుకోలేక పోయినా రాష్ట్రంలో పదేళ్ల తర్వాత ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జాతిపిత పై జాలి చూపించి శిథిల వ్యవస్థలో ఉన్న విగ్రహాన్ని బాగు చేయించి గాంధీజీ విగ్రహం పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తే గాంధీజీ కలలుగన్న రాజ్యాంగ నిలుస్తుంది. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి శిథిల వ్యవస్థలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం పై జాలి చూపించి పట్టణ నడిబొడ్డున గాంధీ విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని అప్పుడే గాంధీజీ అరుగుబాటల్లో నడిచిన వారం అవుతామని పలువురు సీనియర్ విశ్లేషకులు చాటిచెప్తున్నారు. .

కాకతీయ విద్యార్థుల ప్రతిభ

నూర్మాపేట జిల్లా ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):
గురువారం ప్రకటించిన ప్రతిష్టాత్మక డాక్టర్ ఏపీజే రాష్ట్ర టైప్ అవార్డ్ కౌన్సిల్ టాలెంట్ సెర్చ్ పరీక్షలో కాకతీయ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. బాణాల ఆకాష్ పదవ తరగతి, గొరిపెల్లి రామ్ సాయి కొమ్మిదో తరగతి చెందిన విద్యార్థులు సెకండ్ లెవెల్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వైస్ చైర్మన్ గుండా హరి నారాయణ, ప్రిన్సిపల్ గాలి రమేష్, వైస్ ప్రిన్సిపల్ జి వి, అధ్యాపక బృందం అభినందించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

-కలెక్టర్ భవేశ్ మిశ్రా

కాటారం జనవరి 12 నినాదం న్యూస్ : జనవరి 26 న భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి. ఓ.సి. సమావేశంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించుటకు, గ్రౌండ్ ను, డయాస్ ను పోలీస్, రెవెన్యూ, సింగరేణి అధికారులు రక్షణ అలంకరణతో సిద్ధం చేయాలని అన్నారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ అరేంజ్ మెంట్లు ప్రోటోకాల్ ప్రకారం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని, ఆర్డీఓ తహశీల్దార్ ను ఆదేశించారు.వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన శకటాలను స్టాళ్లను, ఫోటో ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించారు. వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చే ప్రజలకు, విద్యార్థిణి,విద్యార్థులకు త్రాగు నీటికి వాటర్ బాటల్స్ సమకూర్చాలని, మున్సిపాల్ అధికారులను ఆదేశించారు. కరోనా దృష్ట్యా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ప్రతి ఒక్కరికి థర్మల్ స్క్రీనింగ్ చేయాలని, వేడులను లైవ్‌లైవ్ చేసుకొనుటకు లైవ్‌లైజర్లను ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరు మాస్కు ధరించేలా మాస్కులను అందుబాటులో ఉంచాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ భావం పెంపొందేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, ఎన్.సి.సి బారి పరేడ్ అవకాశం కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు ప్రసంశ పత్రాలను ప్రదానం చేయుటకు జాబితా పరకు ప్రశంస పత్రములు పొందని ఉత్తమ సేవలందించిన అర్హులైన ఉద్యోగులను ఎంపిక చేసి జనవరి 20 లోగా ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ నరేష్ నాయక్ , ఆర్. డి . ఓ . రమాదేవి, ఏ.ఓ.మహేష్ బాబు , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేశ యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

- **డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్**

పరకాల జనవరి 12 (నినాదం న్యూస్) :
భారతదేశ యువతకు ఆదర్శం స్వామి వివేకానంద అని బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. శనివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బీజెపి పట్టణ అధ్యక్షుడు మార్త దీక్షపతి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన స్వామి వివేకానంద జన్మించిన జనవరి 12న భారతీయులు ప్రతీ సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారని, దేశ విద్యార్థులకి మూల స్తంభంలాంటి యువతరంలో స్ఫూర్తి నింపడానికి స్వామి వివేకానంద అనేక ఉత్తేజకర ప్రసంగాలు చేశారని అన్నారు. భారతదేశ యువతలో స్వామి వివేకానంద పలుకులు ఎన్నటికీ స్ఫూర్తి నింపుతూనే ఉంటాయి. 'మీరు బలహీనులమని భావిస్తే బలహీనులే అవుతారు. బలీయ శక్తులమని భావిస్తే బలీయ శక్తులుగానే ఎదుగుతారు. నిరంతర కృషితో ఉన్నత శిఖరాలకు ఎదగండి' అంటూ ఆయన అయన అన్నిన స్ఫూర్తి మాటలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఆయన అశయాలను, ఆయన చరిత్రను ప్రతి ఒక్క యువత పూర్తిగా అవగాహన చేసుకుని మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ బొజ్జపెల్లి సుభాష్, ప్రధాన కార్యదర్శి అర్ పి జయంత్ లాల్, కౌన్సిలర్ బేతిండి పూర్ణచారి, గాజుల సంపత్ కుమార్ ,గాజుల సదయ్య ఉపాధ్యక్షులు బాసాని సోమరాజ్ , ఉపాధ్యక్షులు పాలకుర్తి తిరుపతి ,మాజీ వైస్సెస్ చార్మన్ మార్త రాజభద్రయ్య ,మెంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి వేడుకలు

కాటారం జనవరి 12, నినాదం న్యూస్ : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ మహాముత్తారం మండల పరిషత్ కార్యాలయంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు రత్నం సుభద్ర, జిల్లా ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు శ్రీమతి లింగమల్ల శారద మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు నీతి ఆయోగ్ జిల్లా టీం లీడర్ సారాకౌషల్, సర్పంచ్ లు, యంపీటీసీలు, మండల వ్యవసాయ శాఖ అధికారి కే నవీన్, ఏపీయం రామకృష్ణ తదితరులు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు మాట్లాడుతూ భారత దేశ గౌరవ ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన వ్యక్తి అన్నారు.ఎంపీటీసీ మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానంద ఆదర్శంగా తీసుకుని చెడు మార్గం వైపు పోకుండా చూడాలని సూచించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ స్వామి వివేకానంద కడు పేద కుటుంబంలో పుట్టి తన తెలివి తేటలతో ప్రపంచ వ్యాప్తంగా యువతకు మార్గ దర్శకుడు అయ్యాడని నేటి యువత కూడా వారి అడుగు అడుగులో నడిచి వారి కుటుంబానికి మరియు ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టాలని అన్నారు.నీతీ ఆయోగ్ టీం లీడర్ సారాకౌషల్ అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం ద్వారా మనకు ఇచ్చిన ప్రాంతాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు యంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు యువత పాల్గొన్నారు.

ఆధార్ ఆధారిత వేతన చెల్లింపులు నూతన విధానం రద్దు చేయాలి

- **బిజెపి ప్రభుత్వం గ్రామీణ పేదలను ఉపాధి పనుల నుండి దూరం చేసింది, కొత్త విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి**
- **తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ డిమాండ్**

కేసముద్రం, జనవరి 12 (నినాదం న్యూస్):
శుక్రవారంకేసముద్రం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీరుటి జలంధర్ అధ్యక్షతన జరిగింది. వ్యాసాన జిల్లా నాయకులు కుర్ర మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. ఉపాధి హామీ పనులలో ఆధార్ ఆధారిత వేతన చెల్లింపులు నూతన విధానం తీసుకొచ్చిందని ఇట్టి విధానంవల్ల 9 కోట్ల గ్రామీణ పేదల జాబు కార్డును తొలగించిందని ఈ నూతన విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కుర్ర మహేష్ డిమాండ్ చేసినారు. బిజెపి మోడీ గవర్నమెంట్ ఏ పౌర సంఘాలతో చర్చించి నూతన విధానం తీసుకొచ్చిందని ప్రశ్నించారు. మోడీ ఈ కొత్త విధానం గత ఏడాది ఆగస్టు 2023 నుండి అమలోకి తెచ్చింది అన్నారు. అనంతరం ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత లబ్ధి పొంది డిసెంబరు 2023, 31వరకు కొనసాగించి, జనవరి1 నుంచి అమలోకి తెచ్చి పేదల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ఉపాధిలో నూతన పాలసీని రద్దు చేయాలని ఢిల్లీలో జంతర్ మంతర్లో నెలలపాటు గ్రామీణ పేదల సంఘాలు పౌర సంఘాలు సన్నద్ధం సంస్థలు ధర్నాలు ఆందోళన పోరాటాలు నిర్వహించారు అన్నారు. గత 4 సంవత్సరాల నుంచి జాబ్ కార్డు కు ఆధార్ కార్డు అనుసంధానం లేదని పేద కోట్ల మందిని తొలగించిందన్నారు. ఒకపక్క బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ప్రజలను విభజిస్తూ ఉపాధి హామీనిధులను పేద బడుగుబలహీనులకు ఇవ్వకుండా, డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించకుండా, నల్లధనాన్ని తేకుండా దేశ ప్రజల ఎకౌంట్లో వెయ్యకుండా జీఎస్టీ పెద్ద నోట్ల రద్దు తో దేశాన్ని ఆర్థికపరంగా దెబ్బతీసిందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక బిజెపి మోడీ ప్రభుత్వాన్ని ఎన్నికలలో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, సూరారెడ్డి దొంతర పోయిన సరిత, పొన్నాల జ్యోతి, ఉప్పలయ్య, యాకయ్య పాల్గొన్నారు...

గోపాలపురం గుడిసెల కూల్చివేత అప్రజాస్వామికం

- **గుడిసెవాసులకు పట్టాలిచ్చి, పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలి**
- **వర్ధన్నపేట ఎమ్మెల్యే కె నాగరాజుకి సిపిఎం వినతి**

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):
వర్ధన్నపేట నియోజవర్గ ఎమ్మెల్యే,మాజీ ఐపీఎస్ అధికారి కె నాగరాజు కి సిపిఎం హన్మకొండ జిల్లా ప్రతినిధి బృందం సుబేదారిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గోపాలపురం చెరువుతీరంలో 2 సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదలపై జనవరి 10న అర్ధరాత్రి పోలీసు బాలగంతో, అధికార యంత్రాంగం బుల్డోజర్లు, ప్రొక్లైన్లతో గుడిసెలను కూల్చివేస్తే పేదలని భయభ్రాంతులకు గురిచేసి నిర్వాసిన్ని సృష్టించాలన్న వారి దృష్టికి తీసుకొచ్చారు. గోపాలపురం చెరువు శిఖం భూమిని కన్వర్షన్ చేసి గుడిసెలను వేసుకున్న పేదలకు వ్యక్తిగత పట్టాలిచ్చి పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలని, సిపిఎం ప్రతినిధి బృందం కోరగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కోట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చక్రయ్య, టి ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు వాండుదోతు వీరన్న, గొడుగు వెంకట్, జి రాములు, మంద సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేది సంక్రాంతి పండుగ

-భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):
సమాజాభివృద్ధిలో మహిళా శక్తి భాగస్వామ్యం అత్యంత ప్రాధాన్యత కలిగినదని వీరిలో సహజంగా ప్రతిభ దాగి ఉంటుందని మహిళలకు అవకాశం కల్పించినప్పుడు దానిని వారు నిరూపించుకుంటారని సంక్రాంతి పండుగ సందర్భంగా జరుగుతున్న ముగ్గుల పోటీలలో అసాధారణ ప్రతిభ కనబరుస్తూ ముగ్గుల పోటీల్లో పాల్గొని విజేతలైన మహిళలను భారత జాతీయ మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అభినందించారు.శుక్రవారం కాజీపేట మండలం ఏ ఆర్ ఆర్ నగర్ లో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొన్న నేదునూరి జ్యోతి, సిమిత జిల్లా కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలు మతసామరస్యానికి, మహిళా శక్తిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి, శాంతి సామరస్యతలకు దిక్సూచిగా, నిలుస్తాయని నేదునూరి జ్యోతి అన్నారు. నైపుణ్యము తెలివితేటలు ప్రతిభ ఏ ఒక్కరి సొంతం కాదని సాధనతో మంచి లక్ష్యాన్ని పెట్టుకొని చేస్తున్న పనిలో విజేతలుగా నిలవాలని తెలిపారు.ఏది తనంతట తానై రాదని సాధించి శోధించాలని, శ్రీశ్రీ చెప్పారని దానిని మన నిత్యజీవితంలో అన్వయించుకోవడం ద్వారా విజయమంటే ఒక ప్రయాణం లాంటిది తప్ప, గమ్యం కాదని ఓటమి నుంచి నేర్చుకొని విజయం వైపు ప్రయాణం చేయాలని అన్నారు.భారతీయ సంస్కృతి సంప్రదాయా లు సంక్రాంతి పండుగ విశిష్టత అన్నారు.ఇంటిముందు పిండి వంటలతో ఉత్సాహంగా ఉల్లాసంగా నిర్వహించుకునే పండుగ సంక్రాంతి పండుగ అని అన్నారు. పోటీలలో నిలిచిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామల్ల దీన, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ శంకర్, ధర్మసాగర్ మండల సిమిత కార్యదర్శి కాట్టేపాక వెంకటేష్, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి బండ్రోళ రాజమణి, వెన్నెల, ప్రతిభ, ఎస్ వద్ద, బి ఉష, లావణ్య, వనజ, పోనిక సన, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను ప్రోత్సహించరాదు

చింతపల్లి, జనవరి 12 (నినాదం న్యూస్):
తల్లిదండ్రులు బాల్యవివాహాలను ప్రోత్సహించరాదని అంగన్వాడీ సూపర్వైజర్ సుగుణ కోరారు. మండల కేంద్రంలోని టీడీ కాలనీలో ఉన్న నాల్గవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఫేజీ బరావో పేజీ పరావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్ష చూపడం సరైనది,లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోరాదని సూచించారు. రక్త హీనత నివారణకు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా విద్యార్థులకు భోగి పళ్ళు పోయడంతో కేంద్రంలో భోగి పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమం లో అంగన్వాడి ఉపాధ్యాయురాలు వనం పద్మావతి, హెల్పర్ పుష్పమ, తల్లులు, కిషోర్ బాలికలు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత ప్రజా ఉద్యమంలా మారాలి: కళాశాల వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి

నూర్మాపేట జిల్లా ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):
రోడ్డు భద్రత ప్రజా ఉద్యమంగా మారాలని ఎస్సీ డిగ్రీ కళాశాల వైస్ చైర్మన్ కే రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాల ఎన్ సి సి విద్యార్థులు 31 బెటాలియన్ నాయక్ సుబేదార్ జగన్నాథం, కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి .వెంకటేశులు పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ కుమార్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కర్నాటి కిషన్ , ఎన్ సి సి కాంట్రాక్టర్ పద్మానం శ్రీనివాస్ తో కలిసి పట్టణంలోని ముప్పిపటేల్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..... మన దైనందిన జీవితంలో రోడ్డు భద్రత ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. రహదారుల భద్రతను మెరుగుపరచడానికి ట్రాఫిక్ నియమ నిబంధనలను తెలుసుకోవడానికి ఈ అవగాహన ర్యాలీ ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. మానవ తప్పిదాలతో తొంభై శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని.రోడ్డు భద్రత అందరి బాధ్యతని గుర్తు చేశారు. అదేవిధంగా స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా కళాశాలలోని వివేకానంద విగ్రహానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు.

నినాదం

పెబ్బేరు అభివృద్ధి చేసేందుకు పనిచేస్తాం: వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 12(నినాదం న్యూస్).పెబ్బేరును అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పురపాలక సంఘం కమీషనర్ ఆదిశేషు అధ్యర్యంలో కౌన్సిలర్ల అత్యవసర సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వివాదానికి దారి తీసిన 30 ఎకరాలభూమి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుని, సంతకు శాశ్వతంచేందుకు కృషి చేస్తానని చెప్పారు. 2వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రియదర్శిని కాలనీ ప్రాతెక్క కాల్వపైపుల కంటె నిర్మాణం చేసేందుకు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పారు. మూడవ వార్డులో విలేకరుల భవనాల వద్ద మురుగు కాలువ ,రోడ్డు నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తానని చెప్పారు. పౌర సరఫరాల శాఖ అధ్యర్యంలో చౌకధరల దుకాణం ఏర్పాటు చేయించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పారు. పెబ్బేరు గ్రామ సంత టెండర్లు ముందుగానే వేయాలని, గ్రామాలలో 250 విద్యుత్ స్థంభాలు వేయించేందుకు ఇ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పారు.బాలాజీ సాగర్ వెంచర్ యందు రోడ్లు తగ్గించి వేయుచున్నారని తెలిపినారు పదో వార్డ్ కౌన్సిలర్ అంగన్వాడి బిల్డింగ్ అవసరం ఉన్నదని చెప్పగా సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించి కూలీలకు ఉపాధి కల్పిస్తానని చెప్పారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ పెబ్బేరు పురపాలక సంఘం వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేం దుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ ఉన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ధర్మారం జనవరి 12 (నినాదం న్యూస్): మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎలగందుల రాజేశం కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పరామర్శించారు మృతుడి సోదరులైన ఎలగం దుల భూమయ్య ఎలగందుల అశోక్కు.మనోధైర్యాన్ని నింపాడు. ఈశ్వర్ వెంట స్థానికసర్పంచ్ పుష్పారి జితేందర్రావు అవుల శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైనా క్షత్రియ విద్యార్థులు

ఆర్మూర్, జనవరి 12 (నినాదం న్యూస్): ఆర్మూర్ విజయ్ న్యూల్ క్రీడా మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో క్షత్రియ పాఠశాల చేపూర్ 7 గురు విద్యార్థులు ప్రభంజనం సృష్టించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ లక్ష్మి నరసింహా స్వామి ఒక ప్రకటనలో తెలియజేసారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 14 నుండి కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత పొందినారని పేర్కొన్నారు.ఎంపికైన విద్యార్థులు సుమత, ప్రీతిక, హారిణి, శ్రీనిధి, నిత్య, హారిణి, శృతిక, లను అభినందనలను తెలియజేసారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పి.ఇ.టిలు సాయినాథ్, అనూష, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ లోకల్ బాడీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్).ఆసుపత్రిలో మెరుగైన సేవలుఅందిస్తున్న వైద్యులను అభినందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్తో సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి స్వయంగా బాలింతలను అడిగి తెలుసుకున్నారు అనంతరం రోగులకు అందిస్తున్న భోజనం పై ఆరా తీశారు అదేవిధంగా అన్నత్తి అవరణలో

క్రిటికల్ కేర్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యతపంతంగా పనులు జరపాలని నాణ్యతపంతమైన సిమెంట్ సీకులు ఉపయోగించాలని కలెక్టర్ కాంట్రాక్టర్ సూచించారు టీ హబ్లో జరుగుతున్న టెస్టుల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నరేంద్ర కుమార్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ రవిశంకర్ ఆర్ఎంఓ డాక్టర్ బంగారయ్య హెచ్ ఓ డి శిరజ్మి అరుణ కుమారి, పిడిఆర్డిహెచ్ఓ డి చంద్రమోహన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

స్వామి వివేకానంద ఆశయాలు కొనసాగిద్దాం

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 12(నినాదం న్యూస్). స్వామి వివేకానంద ఆశయాలు కొనసాగిద్దామని ఆయన భారతీయులందరికి ఆదర్శంగా నిలిచారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జిల్లా హిందూ వాహిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహానికి.జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్,అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ (లోకల్ బాడీస్) తో కలసి ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని స్వామి వివేకానంద చౌరస్తా అనంతరం జిల్లాలోని స్వామి వివేకానంద విగ్రహానికి వారుపూలమాలలేసి మనంగానివాళులు.అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో సాహసవంతంగా ఉండాలని తెలిపారు. నా సొంతం అనే భావన కాకుండా మనం అనే కలిగి ఉండాలని అన్నారు. ప్రజల కోసం మంచి పనులనే లక్ష్యము పెనుకొని మార్గదర్శకులుగా ముందుకు సాగాలని చెప్పారు. నేటి యువతే భావి భారత సంపదగా ఉండాలనే నేడు నేషనల్ యూత్ డేగా వేడుకలు జరుపుతో వడం అభినందనీయమని అందరికి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులకు దిశ, దశ నిర్దేశం చేసిన స్వామి వివేకానంద దివ్యస్మరణీయునిగా గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. భారతదేశ అభివృద్ధికి యువతీ, యువకులు.కృషిచేయాలనిపిలుపునిచ్చారు. ఈ జిల్లా పరిషత్తు చైర్మన్ అల్ లోకి నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ కార్యక్రమంలో హిందూ వాహిని ఆర్గనైజేషన్ వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, గద్వాల జిల్లాల విభాగ్ కన్వీనర్ అభిలాష్, వనపర్తి జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్, మహిళ విభాగం కన్వీనర్ మమత కార్యకర్తలు నంద, హర్ష, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సిమెంట్ ఫ్యాక్టరీ అధ్యక్షులు

మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్): బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను రేవాపూర్ ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ కంపెనీ అధ్యక్షులు సత్యప్రకాష్ శర్మ కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ అధ్యర్యంలో శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బెల్లంపల్లి ఎమ్మెల్యే సిమెంట్ ఫ్యాక్టరీ అధ్యక్షులు ఇరువురు కాసిపేట మండల అభివృద్ధి కోసం,అదేవిధంగా సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల శ్రేయస్సు కొరకు కలిసి పనిచేసి ముందుకు పోవాలని చర్చించుకున్నట్లు తెలిపారు.

పూలే దంపతులకు భారతరత్న అవార్డును ప్రకటించాలి

- సూర్యచంద్రులు ఉన్నన్ని రోజులు మహనీయులు మనతోటే ఉంటారు
- 80 మంది ఉత్తమ మహిళ ఉద్యోగులకు పురస్కారాలు అందజేత..
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 12 (నినాదం న్యూస్) : పూలే దంపతులకు భారతరత్న అవార్డును ప్రకటించి వారి విగ్రహాలను పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సావిత్రిబాయి పూలేను మహిళలు మహిళ లోకం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శుక్రవారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో బీసీ టిస్యూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 80 మంది ఉత్తమ ఉపాధ్యాయిని, ఉత్తమ ఉద్యోగిని పురస్కారాలు - 2024 మహిళ ఉపాధ్యాయ, ఉద్యోగ సమ్మాన సభ బీసీ టి యు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మాడ వేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి అల్ గోపాల కృష్ణ అధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, విశిష్ట అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నగర మేయర్ నీతు కిరణ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయిని ఉత్తమ ఉద్యోగిని పురస్కారాలు 80 మందికి అందజేయడం అభినందనీయం అన్నారు. ఇంత పెద్ద కార్యాన్ని తమ భుజస్కందాలపై వేసుకొని విజయవంతం చేసిన ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్. గోపాలకృష్ణ ను అభినందిస్తున్నామన్నారు. మహిళలు ఎక్కువగా చదువుకొని అక్షరాలను ఆయుధాలుగా చేసుకోవాలని తెలియచెప్పిన మహానుభావులు జ్యోతిబాపూలే అన్నారు. మహిళలకు చదువు అత్యవసరమని మహిళలు చదువుకుంటే ఇంటితోపాటు సమాజం బాగుపడుతుందని నమ్మిన గొప్ప మహనీయులు అన్నారు. మహిళల చదువు గురించి ఆనాటి ఆలోచించి సావిత్రిబాయి పూలేను చదివించడం గొప్ప విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పూలే దంపతులకు భారతరత్న అవార్డును ప్రకటించి వారి విగ్రహాలను పార్లమెంట్ భవనంలో ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని గుర్తు చేశారు. అవార్డుల వల్ల బాధ్యత ఎంతో పెరుగుతుంది అన్నారు. బీసీ చైర్మన్ మాట్లాడుతూ వికల్ రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని ఆనాటి సావిత్రిబాయి పూలే రుజువు చేసిందని అన్నారు. జ్యోతిబాపూలే మహిళల చదువు ఎంతో ముఖ్యమని గ్రహించి తన భార్య అయిన సావిత్రిబాయి పూలేను చదివించడం గొప్ప విషయం అన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత మాట్లాడుతూ మహిళలే మహారాణులని, మహిళలు చదువుకుంటే ఆ ఇంటి తో పాటు సమాజం బాగుపడుతుందని అన్నారు. ఇంత మంది ఉపాధ్యాయులు ఈరోజు ఇంత మంది మహిళలు, ఉద్యోగాలు సాధించి ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారంటే అందుకు సావిత్రి బాయి పూలే కారణం అన్నారు. ఒక మహిళగా మేము కూడా రాజకీయంగా ఎదుగుతున్నామంటే, రాణిస్తున్నామంటే వారి అడుగు జాడల్లో నడవడం, సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకుంటున్నా మన్నారు. బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయిని ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు అందజేస్తామని ఈసారి కూడా 80 మంది ఉత్తమ సేవలు అందించిన వారికి పురస్కారాలు అందజేయడం జరిగిందన్నారు. బిసిటియు సంఘం మహిళా అభ్యున్నతి కోసం, మహిళా ఉద్యోగుల కోసం ఎల్లపుడు ముందుంటుందన్నారు. మహిళలకు ఉద్యోగులకు పురస్కారాలు అందజేయడం మాకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి విద్యావంతుల వేదిక ఎం. మారయ్య గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బీసీ ఉపాధ్యాయ సంఘం సుంకర శ్రీనివాస్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్సా అంజనేయులు, మేడిదల ప్రవీణ్ గౌడ్, బీసీ ఉద్యోగ సంఘం నారాయణరెడ్డి, బీసీ ఉపాధ్యాయ సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, రాష్ట్ర గౌరవ సలహాదారులు రమణస్వామి, కొత్తూరు రమేష్ జిల్లా గౌరవ అధ్యక్షులు, బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ అధ్యక్షులు ఏ మోహన్, బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కోశాధికారి రాజు పాల్గొన్నారు.

హ్యాండ్బాల్ పోటీలకు నారాయణ విద్యార్థినులు ఎంపిక

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 12 (నినాదం న్యూస్) : నారాయణ పాఠశాలలో ఎనిమిదో తరగతికి చెందిన శ్రీహిత, శృతికా అనే ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయి హ్యాండ్బాల్ పోటీలకు ఎంపికయ్యారని పీఈటీ రజిత, మోహన్ లు తెలిపారు. ఈనెల 15 నుంచి అసిఫాబాద్ లో జరిగే హ్యాండ్బాల్ పోటీల్లో పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు. శ్రీదాతారులను జీఎం గోపాల్ రెడ్డి , ఏజీఎం శివాజీ పటేల్, ప్రధానోపాధ్యాయులు రాణి కుమారి, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపల్ వాట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బిఎల్ టియు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 12 (నినాదం న్యూస్) : మున్సిపల్ వాట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ యూనియన్స్ టి ఎల్ టి యు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దండి వెంకట్ మాట్లాడుతూ మున్సిపల్ వాట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పి సంవత్సరాలు గడిచినా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడం వారి కార్మిక వర్గ వ్యతిరేక దోపిడి స్వభావాన్ని తెలియజేస్తుందని విమర్శించారు.నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో వాహనాలకు వాడే డీజిల్ కొందరు అధికారుల లబ్ధి పొందేందుకు ఒకటి రెండు పెట్రోల్ బంక్ లోనే డీజిల్ కొంటున్నారని ఆరోపించారు. నగరంలో చాలాగు ప్రాంతాల నుండి టెండర్ ప్రక్రియ ద్వారా పెట్రోల్ బంక్ లను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.వాహనాల రిపేర్ లలో అధిక బిల్లుల ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ ఆర్థిక నష్టం చేస్తున్నారని డీజిల్, వాహనాల రిపేర్ లపై విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారి నుండి సొమ్ము రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్దిరాములు,యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, నగర అధ్యక్షులు కె.రాహుల్, కార్యదర్శి గంగ శంకర్, డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సమీర్, ఉపాధ్యక్షులు , మోహన్ గౌడ్ నాయకులు హరీష్,బి.యాదయ్య, సుదేష్, మురళి, రిజ్వాన్ వసంత్,శ్రీశైలం, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం ప్రతీ గడపకు చెరవేస్తాం

ఎమ్మెల్యే విజయరమణ రావు..

పెద్దపల్లి, జనవరి 12: (నినాదం న్యూస్): సంక్షేమ పథకాలు అరు గ్యారెంటీలు ప్రతి ఇంటికి చేరవేస్తామని ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ పూర్తయి అప్లికేషన్ రివిలి దశలో ఉందని అప్లికేషన్ వేసిన అనంతరం లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందుతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మొత్తం 41 మంది లబ్ధిదారులకు 41 లక్షల 4 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల ఎంపీపీ రేణుక, తహసిల్దార్ అధికారులు కాంగ్రెస్ నాయకులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతి నిధులు నాయకులు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి వేడుకలు

మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్): మంచిర్యాల జిల్లా కేంద్రంలో జిల్లాయువజన క్రీడాశాఖ అధ్యర్యంలో జిల్లా యువజన క్రీడాశాఖాధికారి బొల్లిని శ్రీకాంత్ రెడ్డి అధ్యర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన ఉత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్లో ఘనంగా యువ దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్,ఎన్సి కార్పొరేషన్ ఈడి దుర్గాప్రసాద్,జిల్లా సమీకృత విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతు యువత అన్ని రంగాలలో ముందుండాలని పిలుపునిచ్చారు.నేటి యువతీ యువకులు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని, ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా 20యువజన సంఘాలకు చెందిన యువకులకు రక్తదాన కార్యక్రమాలు,పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొన్న వారికి శాలువాలు మేమెంటోలు,సర్టిఫికెట్ లతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చివ్వాలి అకిరా జాను చేసిన నృత్యం అందరిని అకట్టుకుంది.

కోళ్ళ పందెం రాయల అరెస్టు

మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్): పందెం కోళ్ళతో పందెం కాయడానికి వెళ్ళిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కన్నెపల్లి ఎస్ఐ నరేష్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం కన్నెపల్లి సబ్ స్టేషన్ వద్ద ఒక ఆటోలోని 4వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని తనిఖీ చేయగా వారివద్ద 2పందెం కోళ్ళు,3650రూపాయలు దొరికాయని ఎస్ఐ తెలిపారు. వారిని విచారించగా వేమనపల్లి మండలంలోని నూతనంలో కోడి పందాలు ఆడటానికి వెళ్తున్నామని ఒప్పుకున్నారని ఎస్ఐ తెలిపారు.వారి వద్దనుండి 2కోళ్ళు,3650రూపాయలు,4 సెల్ ఫోన్ లు,టిఎస్ 02యుఎస్5385 నంబర్ గల ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.వారు మరోసారి ఇలాంటి పనులకు పాల్పడకుండా ఉండడానికి తహసిల్దార్ ముందు బండి చేసినట్లు ఆయన తెలిపారు.పట్టుబడిన వారిలో సోమిపెల్లి కోటేష్,పెద్దపల్లి కోటేష్,దోళ్ళ సాయికృష్ణ,పూదరి ఆకాష్ లు ఉన్నారని ఆయన తెలిపారు.

యువత వివేకానంద స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

- వివేకనందుని జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

సుల్తానాబాద్, జనవరి 12 (నినాదం న్యూస్): యువత స్వామి వివేకానందుని స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలియజేశారు. శుక్రవారం స్వామి వివేకానందుని 162 వ జయంతి సందర్భంగా మంథనిలోని రేగడి మద్ది కుంట,సుల్తానాబాద్ పట్టణంలో మీ నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సామల రాజేం ద్రప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివేకానందుని విగ్రహానికి ఎమ్మెల్యే విజయ రమణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ యువతకు మార్గదర్శకుడు, దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వివేకానందుడి నీ నేటి యువ త ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. యువత కు స్ఫూర్తిదాయకుడు వివేకానందుని బోధనలు యువత అలరిస్తూ సన్మార్గంలో నడుచుకోవాలని అన్నారు.

వివేకానందుని బోధనలకు సంబంధించిన పుస్తకములను విద్యార్థినిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మీ నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సామల రాజేంద్రప్రసాద్, సీని యర్ జర్నలిస్టు సామల హరికృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్‌లు త్రీగిరి శ్రీనివాస్, గడ్డం మహిపాల్ రెడ్డి, శ్రీవాణి విద్యా సంస్థల అధినేత రేకులపల్లి శశాంక్, కాంగ్రెస్ నాయకులు దామోదర్ రావు, దున్నపో తుల రాజయ్య, చింతల రాజు, చిలుక నరేష్, మేగోకం అన్నయ్య గౌడ్, కర్నెపల్లి జాని, శ్రీవాణి కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, శ్రీవాణి కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దేవానంద ఆశ్రమంలో పతాకావిష్కరణ

సిర్పూర్, జనవరి 12(నినాదం న్యూస్): కాగజ్‌నగర్‌లోని సర్ సిల్క్ లో గల సద్గురు దేవానంద ఆశ్రమంలో 24వ ఆరాధనోత్సవాల సందర్భంగా శుక్రవారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పతాకావిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆధ్యాత్మిక కోణం కూడా చాలా అవసరమన్నారు. యువతను ఆధ్యాత్మికత వైపు మళ్ళించి వ్యసనాలకు దూరంగా ఉంచే ప్రయత్నం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు, భక్తులు పాల్గొన్నారు.

వివేకానంద జయంతి వేడుకలు

మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల బెల్లంపల్లిలో శ్రీస్వామి వివేకానంద జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి కోడిప్యాక విద్యాసాగర్, ఉపాధ్యక్షులు సూరం లక్ష్మీనారాయణలు మాట్లాడుతు నేటి యువతరం ఆయనను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకు సాగాలని సూచించారు.ముఖ్యంగా ఆయన రచించిన సూక్తులు భవిష్యత్ తరాలకు తరగని భాండాగారాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు పల్లాను సంతోష్,పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షులు పులూరి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి బాల సంతోష్,బాల ప్రశాంత్, దయాకర్,తణుకు సందయ్య,పూర్వవిద్యార్థి పద్మిని రామకృష్ణ, సుగుణాకర్, మంచి ర్యాల విభాగ్ అకాడమిక్ ఇంచార్జి పూదరి సత్యనారాయణ, పాఠశాల ప్రధానాచార్యులు అమ్మిడి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు అన్నదానం

మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక షంషీర్ నగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు గర్భిణీలకు శుక్రవారం అన్నదానం చేశారు.అన్నదాత శ్రావణి ఆధ్వర్యంలో కీర్తిశేషులు పంగ వైభవ్ శ్రీజ్ఞపకార్థం ప్రతి శుక్రవారం ఈ అన్నదాన కార్యక్రమం ఉంటుందని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు మరిన్ని చేయాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కంటిబాబ నాగేష్ కుమార్,కందుల సత్యయ్య,వెంకట్రాజం,సత్యనారాయణ, సంజీవ్ పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో వ్యక్తికి 3 ఏళ్లు జైలు

సిర్పూర్, జనవరి 12(నినాదం న్యూస్): హత్యాయత్నం చేసిన కేసులో నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ ఆదిలాబాద్ మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి యువరాజ్ తీర్పు ఇచ్చారు. కోర్టు బ్రైసానింగ్ అధికారి సాగర్ ఎస్ఐ, కాగజ్ నగర్ సబ్ డివిజనల్ పోలీసింగ్ ఆఫీసర్ బాలజీ ఎ.ఎస్.ఐ తెలిపిన వివరాల ప్రకారం...కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ పోలీస్ స్టేషన్ (ఆప్పటి ఐ.పి.ఎస్.సాగర్ ప్రస్తుతం వాంకిడి ఎస్.ఐ) పరిధిలో 2021 లో హత్య చేయడానికి ప్రయత్నించిన ఘటనలో తోగరం పరదేశి అనే వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపారు. పోలీసుల విచారణ అనంతరం సాక్ష్యాధారాలతో ఛార్జిషీట్ దాఖలు చేయడంతో కోర్టు కేసులో పోలీసులు సాక్ష్యులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసాద్ ప్రవేశపెట్టిన సాక్షుల విచారణ అనంతరం కేసు పూర్వపరాలను పరిశీలించిన అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి యువరాజ్ నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష, సెక్షన్ 307 ఐపీసీ, కింద రూ.మూడు వేల జరిమానా విధించడం జరిగింది అని జెడ్జర్ ఎస్.ఐ విక్రమ్ తెలిపారు.

బెల్లంపల్లి మున్సిపల్ పీఠం దక్కించుకున్న కాంగ్రెస్

మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్): బెల్లంపల్లి మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీకి దక్కించాలని గత పారం రోజుల నుండి క్యాంపులో కౌన్సిలర్‌లతోపాటు ఉంటు అందరని సమన్వయ పరుస్తు అవిశ్వాస తీర్మానం వీగి పోయేలా చాక చక్యంగా చక్రం తిప్పి మున్సిపల్ పీఠాన్ని తిరిగి కాంగ్రెస్ కే దక్కించిన ఘనత చిప్ప మనోహర్ కే దక్కుతుందని ఆ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ విజయంపై మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల శ్వేత మాట్లాడుతు అవిశ్వాసం అనే పేరుతో ఎన్నో కుట్రలు కుతంత్రాలు పన్నినా తన వెంటే ఉండి తన గెలుపుకు కృషి చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,కాంగ్రెస్ పార్టీ నాయకులచిప్ప మనోహర్,తోటి కౌన్సిలర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజుల్లోబెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆమె అన్నారు.ఈ విజయంలో పాలుపంచుకున్న మాజీ కౌన్సిలర్పత్తిపాక రాజ్ కుమార్,మాజీ కో ఆప్షన్ సభ్యులు నిజాం,నాయకులు కుందాల రాజేష్,పిల్లి ఆనంద్ లకుశుభాకాంక్షలు తెలిపారు.ఆమే వెంట కౌన్సిలర్ లు అంది ప్రభాకర్,గుజ్జ రవి,బొడ్డు విజయ తిరుమల, రాములు నాయక్,కొమ్ముల సురేష్,మాటూరి మధు,సీలి కృష్ణ, సూరం సంగీత,పత్తి పాక రేణుక,కెమిశెట్టి సరిత శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

క్రీడాకారులకు, యువతకు అందుబాటులో ఉండి సేవలందిస్తా

- క్రీడల ద్వారా అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది
- క్రీడల ద్వారా దేహదారుఢ్యం పెంపొందుతుంది
- సుల్తానాబాద్ సిఐ కర్ర జగదీష్

సుల్తానాబాద్, జనవరి 12 (నినాదం న్యూస్): క్రీడాకారులకు యువతకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని,క్రీడల ద్వారా అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని సుల్తానాబాద్ సిఐ కర్ర జగదీష్ వ్యక్తం చేశారు. శుక్రవారం సుల్తానాబాద్ పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలో జూలపల్లి కాల్వ శ్రీరాంపూర్, ఓదెల నాలుగు పోలీస్ స్టేషన్ల క్రీడాకారులతో వలీబ్ టోర్నమెంట్ నిర్వహించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడ లపై మక్కువ పెంచుకోవాలని ప్రస్తుత తరుణంలో యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని అలాంటి వాటిని దూరంపెట్టి క్రీడల్లో రాణిస్తే వివిధ రంగాలలో ప్రాధాన్యత లభిస్తుందని యువత క్రీడలపై మక్కువ పెంచు కొని క్రీడల్లో రాణించాలని అన్నారు. తాను గతంలో సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలో అనేక క్రీడలు నిర్వహించాలని తాను సహజంగా క్రీడాకారుడని క్రీడాకారులకు యువతకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎస్సైనినిత ,కాల్వశ్రీరాంపూర్ ఎస్సై శ్రీనివాస్, జూలపల్లి ఎస్సై వెంకట కృష్ణ ,పాత్రపల్లి ఎస్సై శ్రీధర్,మాజీసర్పంచ్ అంతటి అన్నయ్యగౌడ్ పోలీస్ సిబ్బంది క్రీడాకారులుపాల్గొన్నారు.

సంక్రాంతి విశిష్టత తెలిపేందుకే ఈ వేడుకలు

- ఫాదర్ తుమ్మ జోసెఫ్ అశోక్..
- సెయింట్ మేరీస్ స్కూల్లో సంక్రాంతి వేడుకలు

సుల్తానాబాద్, జనవరి 12 (నినాదం న్యూస్): విద్యార్థులకు సంక్రాంతి పండగ విశిష్టత తెలిపేందుకే ఈవేడుకలు నిర్వహించామని సెయింట్ మేరీస్ స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ తుమ్మ జో సెఫ్ అశోక్ తెలియజేశారు.ఈమేరకుసంక్రాంతి సెలవుల సందర్భంగా ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టత తెలిపేందుకు ఈ వేడుకలు నిర్వహించామని, కులమతాంతీతంగా జరుపుకునే పండగే సంక్రాంతి పండగ అని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు,తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన రంగవల్లుల పోటీల్లో అందరూ చురుకుగా పాల్గొని ఒకరిని మించిన ఒకరు అనే పందంగా పోటీలు పడి ముగ్గులు వేశారు.విజేతలను నిర్ణయించడంలో న్యాయ నిర్ణేతలకుచాలా క్లిష్టం గా మారింది,విజేతలుగా నిలిచిన వారికి బహు మతులు ప్రదానం చేశారు. విద్యార్థులు రకరకాల గాలిపటాలు ఎగుం వేసి ఆకాశంలో హరివిల్లుని తలపించేలా చేశారు. అనంతరం విద్యార్థినీ వి ద్యార్థు లు, అధ్యాపక బృందం కలిసి ముందుగా భోగిమంటలు వేసి నృత్యాలు చేశారు. చక్కెర పొంగలి,పరమాన్నం వండి ఒకరికి ఒకరు తినిపించుకుని అసం దోత్సాహాల నడుమ ముందస్తు సంక్రాంతి పండుగను అందరాన్నంటే విధంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఫాదర్ అశోక్ తోపాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, అధ్యాపకబృందం పాల్గొన్నారు.

కాలం చెల్లిన ఎస్ డి ఎల్ యంత్రాలను తొలగించాలి

మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్): మందమర్రి ఏరియా జనరేట 1,2గనులలో సింగరేణి అన్ని భూగర్భ గనులలో కాలం చెల్లిన ఎస్ డి ఎల్ యంత్రాలను వదలడానికి ఆపరేటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ ఆధ్వర్యంలో మేనేజర్ ఎస్.కె అల్లాఉద్దీన్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.కాలం చెల్లిన ఎస్ డి ఎల్ యంత్రాల ద్వారా ఉత్పత్తి రావడంలేదని,తరచు అవి రిపేర్ అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.యాజమాన్యం తక్షణమే కాలం చెల్లిన యంత్రాలను తొలగించి ఎస్‌డిఎల్ ఆపరేటర్లకు ప్రమోషన్ ఇవ్వాలని ఆయన కోరారు.కొత్త ఎస్‌డిఎల్ యంత్రాలు తేవకపోవడం వలన అండర్ గ్రౌండ్ గనులు నష్టాల్లో ఉన్నాయనడం బాధాకరమని వెంటనే మాతన ఎస్ డి ఎల్ యంత్రాలను తెప్పించి లక్ష్యాలను అధిగమించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నెల రోజులల్లో కొత్త యంత్రాలు రాకపోతే ఎఐటియూసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మీసుగు లక్ష్మీనారాయణ,రాజేందర్,బి సంపత్,జడెపు రవీందర్, రఘు,రాము,దామోదర్,అనిల్,కొండ కుమారస్వామి, సారయ్య, పరతాల తిరుపతి, శంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి.. ముగ్గుల పోటీలు.

మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్): అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాపు అర్జున్,బాపు అక్షితేష్,శ్రీనివాసం ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ వారి సౌజన్యంతో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఈనెల 14న ఆదివారం తాండూర్ మండల కేంద్రంలోని విద్యాభారతి ఉన్నత పాఠశాల ముందు ఉన్న గ్రౌండ్ లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంతోష్ కుమార్ తెలిపారు.ఈ ముగ్గుల పోటీలు ఉదయం10గంటల నుండి ప్రారంభమవుతాయని 2విభాగాల్లో పోటీలు ఉంటాయని,వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.మొదటిది చుక్కల ముగ్గులు,రెండవది డిజైన్ ముగ్గులు ఉంటాయని,ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలని తెలిపారు.ముగ్గుల పోటీల అనంతరం బహుమతుల ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు.పూర్తి వివరాలకు శ్రీ అభినవ సంతోష్ కుమార్ 8500100108 వాట్సాప్ 8074771108 అనే నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

ఆధ్యాత్మిక చింతతోనే మానసిక ప్రశాంతత

దైవజనులు ఎజనేజర్

మంథని జనవరి 12 (నినాదం న్యూస్): క్రైస్తవులు ఆధ్యాత్మిక చింతతోనే మానసిక ప్రశాంతత కలిగి ఉంటారని తిరుపతి నుండి వచ్చిన దైవజనులు ఎంఎస్ ఎజనేజర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో జరిగిన నూతన సంవత్సర ఆశీర్వాద కూటములో ఆయన వాక్యపదేశం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు బైబిల్ చదువుతూ ప్రార్థనలు చేస్తూ ఆధ్యాత్మిక చింత కలిగి ఉంటే మానసిక ప్రశాంతతతో పాటు ఆత్మీయ అభివృద్ధి అభిస్తుందని, దేవుని దీవెనలు ఆశీర్వాదాలు ముందుగా అభిస్తాయని ఆయన క్రైస్తవులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీయోను ప్రార్థన మందిరం పాస్టర్లు వల్లూరి ప్రభాకర్, పెద్దపల్లి ప్రసన్న కుమార్, అజ్మీరా దయారాజ్, మంథని మార్క్స్ కలువల సామ్యూల్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎం కె జోసెఫ్, మంథని ప్రసాద్, రామగిరి కుమార్, అంబే రమేష్, లతోపాటు కరీంనగర్ నుండి వచ్చిన జాన్ తిమోతి సయికర్ లు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

మంథని జనవరి 12 (నినాదం న్యూస్): మంథని పట్టణంలో సనాతన భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త నిత్య చైతన్య మూర్తి ప్రజాత స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పెద్దపల్లి ఆర్డీ వైర్మన్ మంథని నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంచార్జ్ పుట్ట మధుకర్ కొనియాడారు. యువతీ యువకులకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో హోంగార్డ్ మృతి

పోచం మృతి పట్ల జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ ఐపిఎస్ ప్రగాఢ సానుభూతి

సిర్పూర్, జనవరి 12(నినాదం న్యూస్): కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కాంగార్డు అల్లూరి పోచం అనారోగ్యంతో శుక్రవారము ఉదయం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తన స్వగృహం చింతమనేపల్లి మండలం దాదాసాగర్ లో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ ఐపిఎస్ హెడ్ కాంగార్డ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. జిల్లా ఎస్పీ సురేశ్ కుమార్ ఆదేశానుసారం... కాగజ్ నగర్ డి.ఎస్.పి కరుణాకర్, కాగజ్ నగర్ టౌన్ సిఐ బుద్ధే స్వామి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ హెడ్ కాంగార్డ్ కిరణ్ కుమార్ లు పోచం కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం కింద అంత్యక్రియల నిమిత్తం రూ 10,000 లను అందించారు. కౌటాల సిఐ సాదిక్ పాషా తన వ్యక్తిగతంగా 10,000 రూపాయలను అందించారు.కుటుంబ సభ్యులకి ఎటువంటి సహాయం కావాలన్నా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డీఎస్పీ కరుణాకర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ హెడ్ కాంగార్డ్ కిరణ్ కుమార్ , కాగజ్ నగర్ టౌన్ సిఐ బుద్ధే స్వామి, కౌటాల సిఐ సాదిక్ పాషా, రింతలమానేపల్లి ఎస్సైలు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే

సిర్పూర్, జనవరి 12(నినాదం న్యూస్): స్వామి వివేకానంద యువతకు ఆదర్శమన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత ప్రవర్తనను మార్చుకొని, మంచి సమాజం నిర్మాణం కోసం కృషి చేయాలని సూచించారు. యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తును పదిలంగా మలుచుకోవాలని పిలుపు నిచ్చారు. అంతకు ముందు శుక్రవారం కాగజ్‌నగర్‌లోని సర్ సిల్క్‌లో రామకృష్ణ వివేకానంద సెంటర్‌లో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి సిర్పూర్ అసెంబ్లీ సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. రామకృష్ణ వివేకానంద సెంటర్‌లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి రోగులను పరీక్షించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీ శైలం,పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ చెట్టుపల్లి శ్రీనివాస్, బాల్క శ్యామ్, మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, సుమిత్, మోహన్ నాయక్, కొలిక్ బట్టాచార్య, సొరభ్ ధ్యాత్, మహేష్ సింగ్, సుహేన్ సర్కార్ పాల్గొన్నారు.

జనవరి 18న జాబ్ మేళా

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి: జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు

పెద్దపల్లి, జనవరి 12: (నినాదం న్యూస్): పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు జనవరి 18న గురువారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటీఐ వద్ద ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని, అర్హత గల 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల పదవ తరగతి ఆ పైన మాట్రిడింగ్ లో ఎం.బి. ఏ., హెచ్.ఆర్.మేనేజ్మెంట్, బి.ఎస్సీ అగ్రికల్చర్, డిగ్రీ, డిప్లొమా విద్యార్హతలు కలిగిన యువతీ, యువకులు జాబ్ మేళా కి నేరుగా అన్ని సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో రావాలని ఎంపికైన వారు హైదరాబాదులోని కృషి విజ్ఞాన ఫర్టిలైజర్స్ కంపెనీలో పెద్దపల్లి జిల్లా పరిధిలో పని చేయాల్సి ఉంటుందని, నెలకు వేతనం ఉద్యోగ స్థాయిని బట్టి ఇవ్వబడు తుందని, ఇతర వివరాలకు 8985336947, 9502642441 లలో సంప్రదించాలని తిరుపతిరావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వివాహ వేడుకలకు వివేక్‌ను ఆహ్వానించిన షర్మిల

మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్): తన కుమారుని వివాహ వేడుకలకు తప్పనిసరిగా హాజరుకావాలని మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ ను ఆహ్వానించిన వైయస్ షర్మిల.శుక్రవారం ఎమ్మెల్యే గడ్డం వివేక్ సం ఆయన నివాసంలో కలిసి తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహానికి ఆహ్వానించి వివాహ పత్రికను అందజేశారు.

అవని

ఛీ ఛీ అనుకోకండి.. ఈ నాచు తింటే ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!

కొన్ని చూడటానికి, తినడానికి చిరాకు తెప్పించినా.. వాటితో ఉండే బెనిఫిట్స్ మాత్రం లెక్కలేనన్ని ఉంటాయి. ఇలాంటిదే వాటిని ఏమాత్రం ఆలోచించకుండా వారి డైట్‌లో తీసుకునే వారు చాలా మంది ఉన్నారు.మీరు ఎన్నో రకాల ఫుడ్స్ గురించి విని, చూసి, తినే ఉంటారు. కానీ ఇప్పుడు మనం చెప్పబోయే ఫుడ్ గురించి తెలిస్తే మాత్రం ఖచ్చితంగా షాక్ అవ్వక తప్పదు. ఎందుకంటే ఈ ఫుడ్‌ని నాచుతో తయారు చేస్తారు. దీని పేరు స్పైరులినా. ఇది సముద్రపు నీటిలో పెరిగే నాచు జాతికి చెందిన మొక్క. ప్రస్తుతం వీటికి చాలా డిమాండ్ ఉంది. మరి వీటి ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

స్పైరులినాలో పోషకాలు..

కాపర్, ఐరన్, ఒమేగా 6, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, బీటా కెరోటిన్, సైటోకైనిన్, థయామిన్, యాంటీ ఆక్సిడెంట్లు, ప్రోటీన్, విటమిన్లు, మెగ్నీషియం, పొటాషియం, మాంగనీస్ వంటి పోషకాలు ఉంటాయి. ఇది ప్రతి రోజూ ఒక స్పూన్ తింటే.. శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ అందుతాయి.

కొలెస్ట్రాల్ అదుపు అవుతుంది:

శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో స్పైరులినా ముఖ్య పాత్ర వహిస్తుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఓ అధ్యయనం ప్రకారం.. ప్రతి రోజూ ఒక గ్రాము స్పైరులినా తీసుకుంటే.. మూడు వారాల తర్వాత చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ గణనీయంగా తగ్గుతుంది.

రోగ నిరోధక శక్తి పెరుగుతుంది:

తరచుగా స్పైరులినా తీసుకుంటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో ఉండే ఖనిజాలు.. తెల్ల రక్త కణాలు, ప్రతి రోధకాల ఉత్పత్తిని పెంచుతాయని పలు పరిశోధనలు నిరూపించాయి. ముఖ్యంగా వ్యాధుల బారిన పడకుండా.. దీర్ఘ కాలిక అనారోగ్య సమస్యలు రాకుండా చూస్తుంది.

క్యాన్సర్ నిరోధక లక్షణాలు:

స్పైరులినాలో క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలో వివిధ రకాల క్యాన్సర్ కణితుల పరిమాణం తగ్గించడంలో స్పైరులినా మంచి ప్రభావం చూపించిందన్నారు. ఇందులో ఉండే యాంటీ యాక్సిడెంట్లు.. క్యాన్సర్‌కు కారణం అయ్యే మంటతో పోరాడుతాయి.

కండరాలు బలంగా ఉంటాయి:

కండరాల అలసటను తగ్గించడంలో స్పైరులినా సహాయ పడుతుంది. మెరుగైన కండరాల బలం, ఓర్పును ఇవ్వడంలో మంచి ఫలితాలు ఇస్తుంది.

ఈ డ్రింక్స్‌తో అందం రెట్టింపు

మహిళలు అందంగా కనిపించడం కోసం ఏవేవో ప్రయోగాలు చేస్తూ ఉంటారు. అందంగా కనిపించాలని తగ ప్రయత్నాలు పడుతూంటారు. అలాగే మార్కెట్లో ఉండే ప్రొడక్ట్స్ అన్నీ ఉపయోగిస్తూ ఉంటారు.అందంగా కనిపించాలని బ్యూటీ పార్లర్స్‌కి కూడా క్యూ కడుతూ ఉంటారు. డబ్బు ఖర్చు కూడా ఎక్కువ అవుతుంది. దీని వల్ల చర్మ సమస్యలు కూడా రెట్టింపు అవుతాయి. కానీ సహజ ఆహారం తీసుకుంటే కేవలం అందం మాత్రమే కాకుండా ఆరోగ్యంగా కూడా ఉంటారు. చర్మం కాంతి వంతంగా తయారవుతుంది. ఎన్ని పనులు ఉన్నా ప్రతి రోజూ కనీసం కొన్ని సమయం అయినా మీ అందం కోసం కేటాయించండి. మనం తినే ఆహారంతోనే మనం అందంగా కనిపించవచ్చు. ఈ జ్యూస్‌లు మీకు తప్పకుండ హెల్ప్ చేస్తాయి. అవేంటో ఓ లుక్ వేసేయండి.

టమాటా -కీర దోస జ్యూస్:

టమాటా - కీర దోస జ్యూస్ తాగితే చాలా మంచిది. కేవలం చర్మానికే కాకుండా.. ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఈ జ్యూస్ తాగితే విటమిన్లు ఎ, సి వంటివి లభిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. ఈ జ్యూస్ ఉదయం తాగితేనే మంచిదని నిపుణులు అంటున్నారు. ఈ జ్యూస్ తాగితే చర్మం హైడ్రేట్ అవుతుంది. చలి కాలంలో తాగితే పొడి బారకుండా.. కాంతి వంతంగా కనిపిస్తుంది.

ఆరెంజ్ లేదా బత్తాయి జ్యూస్:

ఆరెంజ్ లేదా బత్తాయి జ్యూస్ చర్మానికి చాలా మంచి చేస్తుంది. అయితే ఆరెంజ్ జ్యూస్ ఉదయం కాకుండా సాయంత్రం తాగాలి. ఉదయం తాగితే గ్యాస్ వంటి సమస్యలు తలెత్తవచ్చు. ఆరెంజ్ జ్యూస్‌లో విటమిన్ సి మెండుగా లభిస్తుంది. ఇది చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. ఆరెంజ్ జ్యూస్ తాగితే చర్మం కాంతి వంతంగా తయారవుతుంది. డల్ స్కిన్, పొడి బారడం వంటి సమస్యలు దూరం అవుతాయి. కేవలం చర్మ సమస్యలే కాకుండా జుట్టు, ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీంతో పలు రోగాలు దరి చేరకుండా ఉండొచ్చు.అంతే కాకుండా నీటిని

ఎక్కువగా తాగుతూ ఉండాలి. కాలం ఏదైనా సరే నీరు తాగడం చాలా ముఖ్యం. దీని వల్ల శరీరం హైడ్రేట్ అవుతుంది. రక్త ప్రసరణ కూడా జరుగుతుంది. దీంతో చర్మంపై ఉండే డల్ నెస్ దూరమై కాంతి వంతంగా కనిపిస్తుంది. అదే విధంగా మంచి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి.

శీతా కాలంలో ఖర్జూరం తింటే కలిగే బెనిఫిట్స్ ఇవే!

శీతా కాలం వచ్చిందంటే అనేక రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ఆరోగ్య పరంగా, చర్మం, జుట్టు పరంగా కేర్ తీసుకోవాలి. లేదంటే మన శరీరాన్ని మనం చూసుకోవడానికి చిరాకుగా అనిపిస్తుంది.చలి కాలంలో తప్పకుండా కేర్ తీసుకోవాలి. అదే విధంగా శరీరంలో రోగ నిరోధక శక్తి అస్సలు తగ్గకూడదు. లేదంటే వ్యాధులు ఎటాక్ చేసేస్తాయి. శీతా కాలంలో శరీరానికి మరింత శక్తిని ఇచ్చే ఫుడ్స్‌లో ఖర్జూరాలు కూడా ఒకటి.ఖర్జూరాలు తీసుకుంటే తక్కువ సమయంలోనే ఎనర్జీ లెవల్స్ పెరుగుతాయి. ఇవి చాలా రుచిగా కూడా ఉంటాయి. 100 గ్రాముల ఖర్జూరాల్లో 144 క్యాలరీల శక్తి ఉంటుంది. అన్ని పండ్లలాగే ఇవి కూడా కాలానుగుణంగా కాస్తాయి. కానీ వీటిని కోల్డ్ స్టోరేజస్‌లో నిల్వ చేసి సంవత్సరం అంతా దొరికేలా అమ్ముతారు.మీరు చక్కెరకు బదులు స్వీట్ ఐటెమ్స్‌లో ఖర్జూరం పేస్ట్‌ని వాడుకోవచ్చు. దీని వల్ల ఆరోగ్యమే కాకుండా సైడ్ ఎఫెక్ట్స్ ఏమీ ఉండవు. జ్యూస్‌లు, పాలు, తీపి వంటకాల్లో ఈ ఖర్జూరాలను ఉపయోగించుకోవచ్చు. ఖర్జూరాలను వేరుగా తినడం ఇష్ట పడని వారు వీటిని... వీటితో స్వీట్స్ కూడా తయారు చేసుకోవచ్చు.ఖర్జూరాలను తింటే రక్త హీనత సమస్య తగ్గుతుంది. ఐరన్ లోపం రాకుండా ఉంటుంది. ముఖ్యంగా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల సీజన్ వారీగా వచ్చే జలుబు, దగ్గు, జ్వరం వంటివి రాకుండా ఉంటాయి. అదే విధంగా పలు దీర్ఘకాలిక వ్యాధులు కూడా రావని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.ఖర్జూరాలు తింటే చర్మానికి, జుట్టుకు కూడా మంచి పోషణ అందుతుంది. దీంతో చర్మం పొడి బారకుండా, జుట్టు రాలిపోకుండా ఉంటుంది. చలి కాలంలో వేడ్స్ తింటే శరీరంలో వెచ్చగా ఉంటుంది. దీంతో చలి నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.

జుట్టు ఒత్తుగా, పొడుగ్గా కావాలనుకునేవారు వీటిని తీసుకోండి!

అందమైన పొడవైన జుట్టు ఉండాలని అనుకోని వారుండరు. ముఖ్యంగా మహిళలకు జుట్టుతో చాలా ఎఫెక్ట్ ఉంటుంది. జుట్టు ఒత్తుగా, పొడుగ్గా ఉంటేనే మరింత అందంగా కనిపిస్తారు. పొడుగైన, ఒత్తైన జుట్టు కోసం ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అలాగే మార్కెట్లో లభించే పలు రకాల ప్రొడక్ట్స్‌ని వాడుతూ ఉంటారు. కానీ వీటితో చాలా రకాల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. కేవలం జుట్టే కాకుండా.. శరీరం కూడా ఆరోగ్యంగా ఉండాలంటే బాహ్య సంరక్షణ కాకుండా అంతర్గత పోషణ చాలా ముఖ్యం. జుట్టు పెరుగుదలలో, జుట్టు అందంగా, దృఢంగా కనిపించడంలో జింక్ ముఖ్య పాత్ర వహిస్తుంది. జింక్ తీసుకుంటే మంచి ఒత్తైన, పొడుగైన జుట్టు మీ సొంతం అవుతుంది. కనుక మీరు తీసుకునే ఆహారంలో జింక్ ఉండేలా చూసుకోండి. జింక్ ఎలాంటి ఆహార పదార్థాల్లో లభ్యమవుతుందో తెలుసుకుందాం.

గుమ్మడి గింజలు:

జింక్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాల్లో గుమ్మడి గింజలు కూడా ఒకటి. గుమ్మడి గింజల్లో అనేక రకాలైన పోషకాలు ఉంటాయి. వీటిల్లో జింక్ కూడా ఉంటుంది. గుమ్మడి గింజలు తీసుకుంటే.. జుట్టు ఒత్తుగా పెరగడంతో పాటు.. జీవ శక్తి కూడా పెరుగు పడుతుంది.

ఆకు కూరలు:

ఆకు కూరల్లో కూడా జింక్ మెండుగా ఉంటుంది. బచ్చలి కూర, ముదురు రంగు ఆకు కూరల్లో జింక్ ఎక్కువ శాతం ఉంటుంది. ఆకు కూరలు తీసుకోవడం వల్ల ఇతర ప్రయోజనాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఇవి తీసుకోవడం వల్ల కూడా ఆరోగ్యకరమైన, పొడవైన జుట్టు మీ సొంతం అవుతుంది.

పెరుగు:

పెరుగులో ప్రోబయోటిక్స్‌తో పాటు జింక్ కూడా ఉంటుంది. పెరుగు తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.

వచ్చేస్తున్నాయ్.. కొత్త ఎలక్ట్రిక్ కార్లు..

లిస్ట్‌లో టాప్ బ్రాండ్లు.. ఓ లుక్కేయండి..

మన దేశంలో విద్యుత్ శ్రేణి వాహనాలు వేగంగా విస్తరిస్తున్నాయి. 2023లో అత్యధికంగా ఎలక్ట్రిక్ వెహికల్స్ అమ్మకాలు జరిగాయి. సంప్రదాయ జీసీఈ ఇంజిన్ వాహనాలతో సమానంగా ఇవి కూడా అమ్ముడవుతున్నాయి.ఈ క్రమంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారులు కొత్త సంవత్సరంలో కొత్త మోడళ్లను తీసుకొచ్చేందుకు సమాయత్తమవుతున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్ కార్ల తయారీదారులు పలు కొత్త మోడళ్లను పరిచయం చేసేందుకు ఎత్తాట్లు వేశారు. ఒకదాని కొకటి పోటాపోటీగా కార్లను లాంచ్ చేసేందుకు ముహూర్తాలు ఫిక్స్ చేసుకున్నారు. ఈ జాబితాలో టాటా, మహీంద్రా, బీవైడీ, మారుతి సుజుకీ వంటి టాప్ బ్రాండ్లు ఉన్నాయి. ఆ కార్ల వివరాలు ఇప్పుడు చూద్దాం..

టాటా పంచ్ ఈవీ..

వినియోగదారులు అత్యంత ఆసక్తి ఎదురుచూస్తున్న లాంచ్‌లలో ఒకటి టాటా పంచ్ ఈవీ. టాటా అల్ఫా ప్లాట్‌ఫారమ్‌పై నిర్మితమైన ఈ కాంపాక్ట్ ఎస్‌యూవీ మన దేశంలో అత్యంత బడ్జెట్-ఫ్రెండ్లీ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీగా నిలువనుంది. ఇది రెండు బ్యాటరీ ప్యాక్ ఎంపికల్లో వస్తుందని భావిస్తున్నారు. లాంగ్-రేంజ్ వేరియంట్ ఒక్క ఛార్జ్‌కు 315 కిమీల పరిధిని అందిస్తుంది.

మారుతి సుజుకీ ఈవీఎక్స్..

మారుతి సుజుకీ నుంచి తన మొట్టమొదటి ఎలక్ట్రిక్ కారును లాంచ్ చేసేందుకు సమాయత్తమవుతోంది. మారుతి సుజుకీ ఈవీఎక్స్ పేరిట ఎలక్ట్రిక్ ఎస్‌యూవీని రంగంలోకి దింపుతోంది. దీనిలో 60కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. ఇది సింగిల్ చార్జ్ పై దాదాపు 550కిలోమీటర్ల పరిధిని అందిస్తుందని చెబుతున్నారు. ఎంట్రీ-లెవల్ వేరియంట్ కోసం చిన్న బ్యాటరీ ఎంపిక కూడా ఉండే అవకాశం ఉంది.

బీవైడీ ఎలక్ట్రిక్ సెడాన్..

చైనాకు చెందిన ప్రసిద్ధ ఎలక్ట్రిక్ కార్ల తయారీదారు బీవైడీ మన దేశంలో ఓ కొత్త ఎలక్ట్రిక్ సెడాన్ ను లాంచ్ చేసేందుకు ప్రణాళిక చేసింది. ఇది ఈ-ప్లాట్ ఫారం 3.0పై ఆధారపడి ఉంటుంది. రెండు బ్యాటరీ ఎంపికలతో వస్తుంది. ఒక్కసారి చార్జ్ చేస్తే 550 కిలోమీటర్లు, 700 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది.

రాబడికి నయా డెఫినిషన్ ఇదే..

ఐదేళ్లల్లో నమ్మలేని రిటర్న్స్..!

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా చాలా మంది స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ కంటే స్థిర ఆదాయ పథకాలనే ఆశ్రయిస్తున్నారు. అయితే కొంచెం ప్రత్యేకంగా ఆలోచించే వ్యక్తులు మాత్రం స్టాక్స్‌వైపు మొగ్గుచూపుతున్నారు.ఇటీవల కాలంలో మల్టీబ్యాగర్ స్టాక్స్ మంచి రాబడినిస్తున్నాయి. ఇప్పుడు అలాంటి మల్టీ బ్యాగర్ స్టాక్స్ గురించి చూద్దాం. అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం, వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ 2024, లక్షద్వీప్ దీవుల కోసం భారతదేశానికి సంబంధించిన సరికొత్త ట్రావెల్ ఫాంటసీ వంటి చాలా ముఖ్యాంశాలను ఈ స్టాక్స్ ఆకర్షిస్తుంది. ఈ కౌంటర్ గత ఐదేళ్లలో 54,000 శాతం అద్భుతమైన రాబడిని అందించింది. జనవరి 2019లో జనవరి 2.40 నాటికి రూ. 2.40 స్థాయి నుంచి జనవరి 10, 2023న రూ. 1,300 మార్కును తాకింది. రూ. 10,000 పెట్టుబడి కంపెనీ రూ. 54 లక్షలకు పైగా లాభాలను అర్జించింది. ఈ స్టాక్స్ గురించి వివరాలను తెలుసుకుందాం.అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ఆ స్టాక్ పేరు ప్రవేగ్. ఈ షేర్ ఒక్కటి రూ. 1,300 వద్ద ఆల్ టైమ్ హైని తాకింది.ఈ స్టాక్ గత సంవత్సరంలో 330 శాతం లాభపడింది. ఇప్పటివరకు 2024 సంవత్సరంలో 75 శాతం లాభపడింది. ఈ స్టాక్ మొత్తం మార్కెట్ క్యాప్ రూ. 3,000 మార్కుకు పరిమితమైంది. అహ్మదాబాద్‌కు చెందిన ప్రవేగ్ లిమిటెడ్ ఎగ్జిబిషన్ మేనేజ్‌మెంట్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, టూరిజం కంటెంట్ హాస్పిటాలిటీ, పబ్లికేషన్ వంటి వివిధ వ్యాపార విభాగాల్లో బలమైన వ్యాపార సామర్థ్యాన్ని కలిగి

ఉంది. ఈ కంపెనీ అయోధ్య, రాన్ ఆఫ్ కచ్, వారణాసి, దామన్ అండ్ దయ్యూ, సర్దార్ సరోవర్ వంటి పలు ప్రదేశాలలో లగ్జరీ రిసార్ట్‌ల సేవలను అందిస్తుంది. డిసెంబర్ 2023లో సూపర్ డైవింగ్, వెన్నెవేషన్ వంటి వాణిజ్య కార్యకలాపాలను అందిస్తుంది.అలాగే లక్షద్వీప్‌లోని ఇగట్టి ద్వీపంలో కనీసం 50 బెంచ్‌ల అభివృద్ధి, అపరేషన్, నిర్వహణ కోసం వర్క్ ఆర్డర్‌ను అందుకున్నట్లు ప్రవేగ్ ప్రకటించింది. పెళ్లి, కార్పొరేట్ ఫంక్షన్లు, మరెన్నో సౌకర్యాలను ఈ కంపెనీ నిర్వహిస్తుంది. ఈ వర్క్ ఆర్డర్ మూడు సంవత్సరాల కాలానికి ఉంది. దానిని మరో రెండేళ్ల వరకు పొడిగించవచ్చు.

ఈ ఇటీవలి విస్తరణతో ప్రవేగ్ ఇప్పుడు అనేక రాష్ట్రాలలో విస్తరించి ఉన్న 580 ఆపరేషనల్ రూమ్‌లకు సంబంధించిన గణనీయమైన పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది. లగ్జరీని పర్యావరణ బాధ్యతతో కలపడం ద్వారా, అగట్టి ద్వీపానికి సంబంధించిన ప్రత్యేక సాంస్కృతిక, సహజ అంశాలను హైలైట్ చేయడం ద్వారా ప్రవేగ్ అతిథ్య పరిశ్రమలో తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది. రూ. 9,500-12,500 సగటు గది ధరతో 55-60 శాతం ఆక్యుపెన్సీని అందుకోవడానికి ప్రవేగ్ వంటి స్టాక్‌లు అన్ని పెట్టుబడిదారులకు మాత్రమే కాకుండా అధిక-రిస్క్ టాలరెన్స్ ఉన్న పెట్టుబడిదారులకు మంచి రాబడిని ఇస్తుంది. తమ పెట్టుబడులు ఈ కౌంటర్లపైనే ఆధారపడి ఉంటుంది. అలాంటి స్టాక్‌లు లాటరీ టికెట్‌లా పనిచేస్తాయి. ప్రవేగ్ లబ్ధిదారులకు తక్కువ ఖర్చుతో కూడిన కార్యకలాపాలతో పాటు అధిక మార్జిన్‌లను కలిగి ఉంటాయి. ఇవి స్టాక్‌లో వేగవంతమైన కదలికకు మద్దతు ఇస్తాయి.

మార్కెట్

మధ్యంతర బడ్జెట్లో ఆరోగ్య రంగానికి పెద్దపీట? సీతమ్మ పద్దు ఎలా ఉండొచ్చు?

సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తరుణంలో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బిరిసారిగా మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది.2024-25కు సంబంధించిన ఈ మధ్యంతర బడ్జెట్ ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ బడ్జెట్ పై అందరిలోనూ ఆసక్తి కనబడుతోంది. ఏ మార్పులు ఉండనున్నాయి? ఎలాంటి కొత్త విషయాలు ఉంటాయి? పథకాలు యాడ్ అవుతాయా? పన్ను చెల్లింపుదారులకు ఏమైనా ఊరట లభించే అవకాశాలున్నాయా? వంటి అంశాలపై సర్వత్రా చర్చ సాగుతోంది. ముఖ్యంగా హెల్త్‌కేర్, ఇన్సూరెన్స్‌కి సంబంధించి అనేక అంచనాలు ఉన్నాయి. ఈ సెక్టార్ లో ఉన్న సవాళ్ళు, అవకాశాల ఆధారంగా కొన్ని మార్పులైతే ఉంటే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయా రంగాల్లో తప్పనిసరిగా ఊరట కలిగించే అంశాలుం దాలని కూడా నిపుణులు నొక్కి చెబుతున్నారు.

ఈ సమస్యలపై దృష్టి పట్టాలి..

మధ్యంతర బడ్జెట్-2024లో ఆరోగ్య సంరక్షణ వ్యయానికి సంబంధించిన సమగ్ర విధానానికి ప్రాధాన్యం ఇస్తే బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు. సాధారణ ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడం, అవసరమైన మందులు ఇవ్వడం, సంరక్షణ వంటి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణపై మన దేశంలో ఎక్కువగా వ్యయం ఉంటుంది. తల్లులు, పిల్లలు, రోగనిరోధకత, ఇతర నివారణ చర్యలు, భారతీయ ఆరోగ్య వ్యవస్థలో ప్రధాన సమస్యలలో ఒకటి. వినియోగానికి తగినట్లు సమానమైన సరఫరా ఉండాలని కోరుతున్నారు. ముఖ్యంగా అట్టడుగు వర్గాలపై దృష్టి సారించడం, ఔట్ పేషెంట్ కేర్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి నూతన వైద్య సాంకేతికతలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఇది అవసరమైన సమయంలో లోపాల జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందని గుర్తు చేస్తున్నారు. అవసరమైన విధానాల కోసం థీమా క్లెయిమ్‌లను వేగవంతం చేస్తుందని చెబుతున్నారు. ఇది మొత్తంగా ఆరోగ్య సంరక్షణ డెలివరీ సామర్థ్యాన్ని పెంచుతుంది. మన దేశానికి ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం మార్గం సుగమం చేయడానికి, బడ్జెట్ ఈ సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే ప్రయత్నాలు చేస్తుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

ఆ స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టిన వారి పంట పండినట్లే.. మూడేళ్లలో షాకింగ్ రాబడి

ధనం మూలం ఇదం జగత్.. అంటే డబ్బు ఆధారంగానే సమాజంలో హోదా దక్కుతుందని అర్థం. అందువల్ల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అందరూ పొదుపు వైపు మొగ్గు చూపుతున్నారు.అయితే స్థిరమైన ఆదాయం కాకుండా కొంచెం రిస్క్ చేసి అయినా మంచి ఆదాయం పొందాలనేకునే స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడుతున్నారు. ఇలా స్టాక్స్‌లో ఓ కంపెనీ ఏకంగా మూడేళ్లల్లో 535 శాతం రాబడినిచ్చింది. మూడు సంవత్సరాల క్రితం ఒక్కొక్కటి రూ.1,083 ట్రేడింగ్ ధర నుంచి ప్రస్తుత ట్రేడింగ్ ధర ఒక్కొక్కటి రూ. 6,875కి అనాలాన్ని తాకాయి. అంటే ఈ కంపెనీ వారి వాటాదారులకు 535 శాతం భారీ రాబడిని అందించింది. ఈ మూడేళ్ల వ్యవధిలో సోలార్ ఇండస్ట్రీస్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెడితే రూ.6.30 లక్షలకు చేరింది. ఈ వృద్ధి సోలార్ ఇండస్ట్రీస్‌ను ఈక్విటీ మార్కెట్లలో స్టాండ్ అవుట్ పెర్ఫార్మర్స్‌లో ఒకటిగా నిలిపింది.ఈ కాలంలో స్టాక్ నిలకడగా చెప్పుకోదగిన లాభాలను ప్రదర్శించింది. ఈ కంపెనీ 2021 క్యాలెండర్ సంవత్సరంలో దాదాపు 122 శాతం మల్టీ-బ్యాగర్ రాబడిని అందించింది. ఆ తర్వాత సంవత్సరంలో 83 శాతం అందించింది. 2023 క్యాలెండర్ సంవత్సరంలో స్టాక్ 54 శాతం గణనీయమైన లాభాలను తోడించింది. కాబట్టి ఈ కంపెనీ గురించి వివరాలను తెలుసుకుందాం. సోలార్ ఇండస్ట్రీస్ పారిశ్రామిక పేలుడు పదార్థాలు,

ఉపకరణాల తయారీ, సరఫరా వ్యాపారంలో నిలువైన ఎగుమతి ఆర్డర్‌లను పొందింది. మూడు దేశాలకు సేవలు అందిస్తుంది. ఇది ప్రధానంగా మైనింగ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, డిఫెన్స్ వంటి రంగాలకు సేవలు అందిస్తుంది. సంస్థ అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ కంపెనీ ఉత్పత్తులపై మంచి డిమాండ్ ఉండడంతో వివిధ దేశాలకు దాని ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంది. జనవరి 09న కంపెనీ రక్షణ వ్యాపారంలో రూ.9.94 బిలియన్ విలువైన ఎగుమతి ఆర్డర్‌ను పొందింది. మూడు సంవత్సరాల డెలివరీ వ్యవధితో అంతర్జాతీయ క్లయింట్‌కు రక్షణ ఆధారిత అప్లికేషన్ కోసం ఉత్పత్తుల సరఫరా చేయాల్సి ఉంటుంది. గత ఏడాది సెప్టెంబరులో అందుకున్న రు.3 బిలియన్ విలువ ఎగుమతి ఆర్డర్ తర్వాత ఇటీవలి సంవత్సరాలలో ఇది రెండవ అతిపెద్ద రక్షణ ఎగుమతి ఆర్డర్. ప్రస్తుత ఎగుమతి ఆర్డర్ విలువ రూ.9.94 బిలియన్లు. అలాగే 7క్యూ2 ఎఫ్వై 24 నాటికి సాయిల్‌కు సంబంధించిన డిఫెన్స్ ఆర్డర్ బుక్ రూ.10.5 బిలియన్లకు చేరుకుంటుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

రక్షణ పోర్ట్‌ఫోలియో విస్తరణ

సోలార్ ఇండస్ట్రీస్ డిఫెన్స్ పోర్ట్‌ఫోలియోను దీర్ఘకాలిక వృద్ధికి, లాభదాయకతకు కీలకమైన డ్రైవర్‌గా విస్తరిస్తోంది. పారిశ్రామిక పేలుడు పదార్థాల పరిమాణంలో 15-20 శాతం పెరుగుదల, రక్షణ విక్రయాలను వ్యూహాత్మకంగా పెంచడం ద్వారా ఎఫ్వై23-26 ఈ ఈ ప్రోకరేజ్ 25 శాతమని అంచనా వేసింది. అలాగే ఈ కంపెనీ రక్షణ అమ్మకాలు ఎఫ్వై 23లో రూ.4 బిలియన్ల నుంచి ఎఫ్వై 24ఈలో రూ.7 బిలియన్లకు పెరుగుతాయని పలు సంస్థలు అంచనా వేస్తున్నాయి. అలాగే ఎఫ్వై 25, 26ఈ కంటే రక్షణ అమ్మకాలు 12 బిలియన్ల నుంచి 15.4 బిలియన్లకు చేరుకుంటాయని అదిపేర్కొంటున్నాయి. ఇది ఎఫ్వై 25 ఈ , ఎఫ్వై 26ఈలో వరుసగా 14.4 శాతం, 16.1 శాతం ఏకీకృత విక్రయాలను కలిగి ఉంటుంది. అదనంగా, రక్షణ అమ్మకాలు ఈబీటీడీఏకు మరింత పెద్ద వాటాను అందించే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

నేటి యువత వివేకానందను స్ఫూర్తితో పనిచేయాలి

- స్వామి వివేకానందుడి సేవలు చిరస్మరణీయం
- వివేకానందకు ఘన నివాళి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

కరీంనగర్, జనవరి 12(నినాదం న్యూస్): జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తరోజు స్వామి వివేకానందకు పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఉదయం తెవ థియేటర్ సమీపంలోని చౌరస్తావద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్ యువతీ యువకులకు యువ సేవా పురస్కార్ అవార్డులను అందజేశారు. ఆ తరువాత ఆర్టీసీ బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న నెహ్రూ యువజన కేంద్రం కార్యాలయంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అదే సమయంలో మహారాష్ట్రలోని నాసిక్ నుండి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేషనల్ యూత్ ఫెస్టివల్ ను ఉద్దేశించి ప్రసంగిస్తుండటంతో బండి సంజయ్ చాలా సేపు మోదీ ప్రసంగాన్ని తిలకించారు. అంతకుముందు బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ, భారత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో నేటి యువత అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలని కోరారు. స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగిస్తున్న నేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని చెప్పారు. ఏడాదిలో 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న ఘనత మోదీదేనన్నారు. నీ వెనుకాల ఏముంది ముందేముంది అనేది నీకు అనవసరం. నీలో ఏముంది అనేది ముఖ్యం. అట్లాగే విజయం కలిగిందని విర్రవీగడం. అపజయం కలిగిందని నిరాశపడటం మానుకోవాలి. ఎందుకంటే విజయమే అంతం కాదు, అపజయమే తుది మెట్టు కాదని గుర్తుంచుకోవాలి. ఏ పరిస్థితులలో ఉన్నా మనకర్తవ్యం మనకు గుర్తుంటే జరగాల్సిన పనులు అవే జరుగుతాయని నేటి యువత తెలుసుకోవలన్నారు.

అసత్యపు ఆరోపణలు చేస్తే

సహించేది లేదు

వెల్గటూర్,జనవరి12(నినాదం న్యూస్): మండల తెరాస పార్టీపై,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఎంపీపీ కుసుమల్ల లక్ష్మి,మండల తెరాస శ్రేణులు పేర్కొన్నారు.శుక్రవారం వెల్గటూర్ మండల కేంద్రంలో మండల తెరాస పార్టీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా స్థంభం పల్లి ఎంపీటీసీ పొడేటి సతీష్ మాట్లాడుతూ.. బైస్ ఎంపీపీ పదవి ఇస్తానని ఆశ చూపి ఎంపీపీపై అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలికేలా చేశారని, చివరి నిముషంలో జరిగిన మోసాన్ని గ్రహించి మద్దతు ఉపసంహరించు కున్నానని అన్నారు.

ఎలాంటి ప్రలోభాలకుగాని, డబ్బులకుగాని లొంగలేదని, డబ్బులు ఇచ్చారనడం అవాస్తవమని అన్నారు. అంబారిపేట ఎంపీటీసీ తనను పరుష పదజాలంతో దూషిం చారని,అది సబబు కాదని అన్నారు.తన ఎంపీపీ పదవి కాలం లో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, ఎలాంటి అవకతవక లకు పాల్పడలేదని కుసుమళ్ళ లక్ష్మి పేర్కొంటూ.. అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే జరిగిందని దుయ్య బట్టారు.హుందాగా ప్రవర్తించాలని,సంస్కార హీనంగా మాట్లా డడం ఆమోద యోగ్యం కాదన్నారు.కొందరు నాయకు లు స్థాయికి మించి మాజీ మంత్రిని విమర్శిస్తున్నారని,అవిశ్వాస తీర్మానం పెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకునేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని,అనవసరపు విమర్శలు మాను కోవాలని మండల తెరాస నాయకులు మూగల సత్యం విమ ర్శించారు. కార్యక్రమంలో తెరాస నాయకులు రాంచందర్ గౌడ్, గంధ సన్నింగరావు, జూపాక కుమార్, పొడెటి రవి, మనీష్, రాజయ్య, శివరాజం, తిరుపతి, సర్దయ్య, అశోక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ సేవాసమితి ఆధ్వర్యంలో..

శ్రీరామ దీక్ష గోడ పత్రిక ఆవిష్కరణ

జగిత్యాల, జనవరి 12(నినాదం న్యూస్): అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ పురస్కరించుకొని శ్రీ కోదండ రామాలయం ఆవరణలో శ్రీరామ సేవా సమితి జగిత్యాల ఆధ్వర్యంలో జనవరి 22న శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణం పట్టాభిషేకం జరుగును ఈరోజు అనగా జనవరి 12న సాయంత్రం 4 గంటలకు శ్రీ వాసుదేవ సదనంలో శ్రీమాన్ నంబి వేణుగోపాల దార్య కౌశిక బ్రహ్మశ్రీ తీగుళ్ల విష్ణు శర్మ, పట్టణ బ్రాహ్మణ సంఘం నాయకుల చేతుల మీదుగా గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సేవా సమితి జగిత్యాల శ్రీరామ సేవా సమితి అధ్యక్షుడు యాద రామకృష్ణ ,నిర్వాహక కార్యదర్శి జిల్లపేట అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు కార్యదర్శులు గాజోజు సంతోష్ కుమార్, మునిపల్లి లక్ష్మీనారాయణ, వకాశ్రీ గుండేటి రాజు, బ్రహ్మాండపురి నరేష్ రేపల్లి, హరికృష్ణ వీరబత్తిని అనిల్ కుమార్, ఎదురుగట్ల పరంధాం, బిట్టు పాల్గొన్నారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

- నగర కాంగ్రెస్ కార్యాలయంలో కేకు కట్‌చేసి వేడుకలు జరుపుకున్న శ్రేణులు

కరీంనగర్, జనవరి 12 (నినాదం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.కేక్ కట్ చేసిన అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి వరేందర్ రెడ్డి మాట్లాడుతూ, పలు రాష్ట్రాలకు ఇంఛార్జిగా,ఇందిరమ్మ వారసురాలిగా ఈ దేశ ప్రజల మన్ననలు పొందుతున్న ప్రియాంక గాంధీ రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి పదవిలో కూర్చోబెడుతారని వారికి ఆభగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్రొద్దిన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జీడి రమేష్,తమ్మడి ఎల్లా,మ్యాకల సర్దయ్య,పెద్దిగారి తిరుపతి,శ్యోబిరెడ్డి, మహమ్మద్ ఖాన్,జమీల్,మంది మహేష్, సలిమొద్దిన్,మామిడి సత్యనారాయణ రెడ్డి, షానవాజ్,సదీమ్, ముదిగొండ మనోహర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు వివేకానంద

- దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దే శక్తి యువత చేతుల్లోనే ఉంది
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్

జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్): దేశ ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడు పుల్లూరి సదానందం అన్నారు. శుక్రవారం జమ్మికుంటలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన సదానందం అనంతరం మాట్లాడుతూ, భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల చాటి చెప్పి యువత మేల్కోండి మీరు లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి అని స్వామి వివేకానంద ఇచ్చిన సందేశం యువతకు అనుసరణీయం కావాలని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం స్వామి వివేకానంద 161వ జయంతి పురస్కరించుకొని 1893వ సంవత్సరం సెప్టెంబర్ 11న చికాగోలో ప్రపంచ మతాల సమ్మేళనంలో ఆయన చేసిన ఉపన్యాసం ఇండియా గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని యువతరాన్ని ఉత్తేజపరిచి వారిలో స్ఫూర్తి నింపిన చైతన్యమూర్తి వివేకానంద అని అన్నారు. లేచండి మేల్కొనండి మీ లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి అని ఆయన పిలుపు ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. యువత వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని భవిష్య త్తులో ముందుకు వెళ్లాలని యువతకు పిలుపునిచ్చారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు శేలుకుంట్ల ప్రశాంత్ సీనియర్ నాయకులు పూదరి శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మహమ్మద్ షానవాజ్

కరీంనగర్, జనవరి 12(నినాదం న్యూస్): కరీంనగర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా బొమ్మకల్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ షానవాజ్ ను నియమిస్తూ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పదాల రాహుల్ జారీ చేసిన నియామక పత్రాన్ని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ షాన వాజ్ కి అందజేయడం జరిగింది.తనకు కరీంనగర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పదవి ఇవ్వడం పట్ల మహమ్మద్ షాన్వాజ్ రాష్ట్ర మంత్రివర్యులు కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, హుస్నాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ కి అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ కి ఇతర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసినారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా యూత్ కాంగ్రెస్ పక్షాన ప్రజలతో మమేకమై యువత సమస్యలను పరిష్కరించడం పట్ల నేను నా బాధ్యతను నిర్వర్తిస్తానని షానవాజ్ తెలియజేసినారు.

ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి చేసిన అధికారులు

- సమర్థవంతంగా పూర్తి అయిన లబ్ధిదారుల వివరాలు
- ఇల్లందకుంట మండల దరఖాస్తుల 10849
- జమ్మికుంట మండల దరఖాస్తుల సంఖ్య11392
- మున్సిపల్ పరిధిలో దరఖాస్తులు 11616

జమ్మికుంట, జనవరి12 (నినాదం న్యూస్): తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తుల లబ్ధిదారుల డేటా ఎంట్రీ పూర్తయిందని జమ్మికుం ట ఎంపీ డీవో కల్పన జమ్మికుంట మున్సి పాలిటీ కమిషనర్ శ్రీనివాస్, ఇల్లందకుంట ఎంపీడీవో శంకర్ రయ్య తెలిపారు. వారు మాట్లా డుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ డిసెంబర్ 28నుంచి జనవరి 6వరకు స్వీకరించామని, తెలంగాణ సీఎస్ శాంతి కుమారి అధికారులకు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈనెల 17లోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయగా జమ్మికుంట మండలం జమ్మికుంట మున్సిపాలిటీ ఇల్లందకుంట మండలంలోని లబ్ధిదారుల దరఖాస్తుల డాటా పూర్తిగా సమర్థవంతంగా ఎంట్రీ చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తిగా మండల రెవెన్యూ అధికా రులు, మండల అభివృద్ధి అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో డేటా ఎంట్రీ చేశామన్నారు. డేటా ఎంట్రీలో ఆధార్ నంబర్, తెల్ల రేషన్ కార్డును ప్రాయాణికంగా తీసుకొని చేశామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఐదు ప్రత్యేక పథకాలకు దరఖాస్తులను స్వీకరించామని మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువ వికాసం పథకాలు ఉన్నాయని అన్నారు.

స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సాయం

జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్) జమ్మికుంట మునిసిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన బలబత్తిన వీరస్వామి గత నెల 12 తేదిన ఆనారోగ్యంతో మృత్యువాత పడ్డారు. శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయంలో 1995-96బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు వీరస్వామి కుటుంబానికి రూ.63వేల నగదు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్ అందజేశారు. తమ స్నేహితుడు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలి

47వ డివిజన్ బస్తీ బాలల పరిరక్షణ కమిటీ ఎన్నిక
కార్పొరేటర్ మహమ్మద్ షర్ఫుద్దీన్

కరీంనగర్, జనవరి 12(నినాదం న్యూస్): బాల్య వివాహాల నిర్మూలన కోసం, బస్తీ పిల్లలపై జరిగే వేధింపుల నివారణ కోసం వారి హక్కులను కాపాడేందుకు బస్తీ బాలల పరిరక్షణ కమిటీ నిధూ ఏర్పాటు చేసి, ఇబ్బందులు ఎదుర్కొనే బాలలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని 47వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ షర్ఫుద్దీన్ అన్నారు. శుక్రవారం శుక్రవారం నగరంలోని 47వ డివిజన్‌లో జిల్లా బాలల పరిరక్షణ అధికారిని పి శాంతా ఎల్‌ఎల్‌బీ రాజుల సమక్షంలో బస్తీ బాలల పరిరక్షణ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నికైంది అధ్యక్షుడిగా కార్పొరేటర్ మహమ్మద్ షర్ఫుద్దీన్, కన్వీనర్ గా బీసీడీపీఓ జరుపు, సభ్యులుగా ఎంజే బేగ్ హెల్త్ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్స్, సర్పింగ్ సిబ్బంది, డివిజన్ కు చెందిన ఉస్మాన్, అక్రమ్, గౌస్, పలువురు మత పెద్దలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ షర్ఫుద్దీన్ మాట్లాడుతూ బస్తీలో ఉన్న పిల్లలను బాల కార్మికులుగా మార్చేందుకు అస్కారం ఉందని పిల్లల అక్రమ రవాణా చేసే ముఠాలపై ఎప్పటికప్పుడు నిఘా పెడతామని బాలల సమస్యలపై పరిష్కారం దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. అందుకే బస్తీబాల హక్కులను పరిరక్షించడం కోసం నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నామని, ఇందులో స్థానిక మత పెద్దలను కలుపుకొని కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.

అక్షర సూరీడు స్వర్గీయ అలిశెట్టి

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, జనవరి 12(నినాదం న్యూస్): అక్షర సూరీడు స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి సందర్భంగా జగిత్యాల పట్టణ అంగడిబజార్‌లో అలిశెట్టి ప్రభాకర్ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఇర్పీ చైర్మన్ దాదా వసంత సురేష్ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్ అడువాల జ్యోతి లక్ష్మణ్,కమిషనర్ అనిల్ బాబు, ఏఈ రాజేశ్వర్, నాయకులు బాలే శంకర్,వజ్లేపు మొగిలి,కాంగ్రెస్ సుధీర్,గౌరీ శ్రీనివాస్,అబ్దుల్ జలీల్,నేలి మాధవ్,పెండెం గంగాధర్,శేఖర్,యూత్ అధ్యక్షులు కత్రోజ్ గిరి,మాతురు శేఖర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం

జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్): ప్రభుత్వ డిగ్రీ బీజీ కళాశాల జమ్మికుంటలో శుక్రవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద. ఆయన బోధనలు ఎప్పుడు యువతకు స్ఫూర్తినిస్తాయని, ఆయన ప్రసంగాలు కూడా యువతలో చైతన్యం నింపేవా ఉంటాయని అందుకే జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటాము అని అన్నారు. దేశ ఔన్నత్యాన్ని, తత్వచింతనను, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు సామాజిక సేవలు విద్యా పర్యావరణ పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషించేలా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి రాజశేఖర్, కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎల్ రవీందర్, డాక్టర్.ఈ.రవి, అధ్యాపకులు భీమ్ రావు , డాక్టర్ రాజ్యాహమ్‌రావు, డాక్టర్ శ్రీలత, డాక్టర్ సువర్ణ,ఆర్.ఈశ్వరయ్య, పి.శ్రీనివాస్, మమత, సుష్మ, సుధాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్): ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పుట్టినరోజు సందర్భంగా హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆమె నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.అనంతరం కార్యాలయంలో కేకుకట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో హుజూరాబాద్ మండల ప్రెసిడెంట్ కొల్లూరి కిరణ్ మహిళా మండల అధ్యక్షురాలు భావన్న పట్టణ మహిళా అధ్యక్షురాలు పుష్పలత బిసిసెల్ మండల అధ్యక్షులు సంపత్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు విజేందర్ మహిళ నాయకురాలు లక్ష్మి, రాధా, సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, పిల్లపతి, ఇంద్రసేనా రెడ్డి, కిరణ్ రెడ్డి ప్రవీణ్, నాగరాజు, కుమార్, వెంకట్ రెడ్డి, ఖలీల్, సదానందం, కుడికాల శ్రీనివాస్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లకు

దూరంగా ఉండాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.
- జగిత్యాలలో ఘనంగా వివేకానందుని జయంతి వేడుకలు

జగిత్యాల, జనవరి 12(నినాదం న్యూస్): వివేకానంద ఆశయాలకు అనుగుణంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద మినీ స్టేడియంలో వివేకానందుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి జిల్లా, రాష్ట్ర దేశానికి అభివృద్ధి పథంలో తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు, ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకుల కోరిక మేరకు నవ్వే యువజన దినోత్సవ వేడుకలలోపు స్వామి వివేకానంద మిని స్టేడియంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్ పర్సన్ దాదా వసంత, జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అనిల్,రాజేశ్వర్, పేట అధ్యక్షులు పదాల విశ్వప్రసాద్, పదాల కృష్ణ ప్రసాద్ ఆజయ్ బాబు, క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు సి ఎచ్ సుధాకర్, ఎస్.కే.ఎస్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆశోక్, ఎస్ కే ఎస్ ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగభూషణం, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రవి కుమార్, యువజన సంఘాల నాయకులు బొడ్డు రాజేష్, విక్రమ్ రెడ్డి, బోలేశ్వర్, విజయ్, విద్యార్థిని, విద్యార్థులు, యువకులు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానం వచ్చి రాష్ట్రస్థాయిలో పాల్గొన్న యువ కళాకారులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందించారు.జిల్లా యువజన శాఖ సిబ్బంది లోకే రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ సెంటిమెంట్‌తో త్రివిక్రమ్ టచ్

గుంటూరు కారంలో ఇరగదీసిన మహేశ్ బాబు

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ కోసం ఎదురు చూస్తున్న మహేష్ అభిమానులకు 14 ఏళ్ల తరువాత 'గుంటూరు కారం' సినిమా రూపంలో అవకాశం వచ్చింది. వాళ్ళిద్దరి కలయికలో వచ్చిన మూడో సినిమా ఇది. ఇందులో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు. ప్రకాష్ రాజ్, మురళి శర్మ, రావు రమేష్, రాహుల్ రవీంద్రన్ ఇతర తారాగణం. సంక్రాంతి పండగ సందర్భంగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ పండగకి విడుదలైన చిత్రాల్లో అత్యధిక బడ్జెట్ పెట్టిన సినిమా ఇదే. సినిమాపై ముందునుంచే భారీ అంచనాలు ఉండడంతో థియేటర్ల వద్ద అభిమానుల సందడి కనిపించింది.

వెంకటస్వామి (ప్రకాష్ రాజ్) ఒక రాజకీయనాకుడు. అతని కుమార్తె వసుంధర (రమ్యకృష్ణ) కూడా రాజకీయాల్లోకి వచ్చి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తుంది. వసుంధరకి మొదట సత్యం (జయరాం) తో వివాహం అవుతుంది వాళ్ళకి పుట్టిన కుమారుడు రమణ (మహేష్ బాబు). కానీ పూర్తి గొడవలు రావటం అందులో ఆమె భర్త ఉండటంతో, భర్తని, కొడుకుని గుంటూరులో వదిలేసి హైదరాబాదులో వున్న తన తండ్రి దగ్గరికి వచ్చేస్తుంది వసుంధర. అక్కడే రెండో సారి నారాయణి (రావు రమేష్) పెళ్లిచేసుకుంటుంది. వాళ్ళకి రాజగోపాల్ (రాహుల్ రవీంద్రన్) అని కుమారుడు ఉంటాడు. వెంకటస్వామి తన నిజమైన వారసుడు రాజగోపాల్ అని చెప్పుకుంటూ అతన్ని కూడా ఎన్నికల్లో పోటీ చేయించడానికి సమాయత్తం అవుతూ ఉంటాడు. అయితే మొదటి వారసుడు రమణని హైదరాబాదు పిలిపించుకొని తనకి అస్తి అవసరం లేదు అని, వసుంధరకి తనకి సంబంధం లేదని దస్తావేజు కాయితాల మీద సంతకం పెట్టమని చెపుతూ ఉంటాడు. వెంకటస్వామి వకీలు పాజీ (మురళి శర్మ) రమణతో ఎలా అయినా సంతకం పెట్టిస్తాను అని చెప్పి తన కూతురు అమ్ములు (శ్రీలీల)ని గుంటూరు పంపిస్తాడు. అమ్ములు, బాలు (చెన్నైల కిషోర్) తో గుంటూరు వెళుతుంది, కానీ అమె రమణతో ప్రేమలో పడుతుంది. ఇంతకీ రమణ సంతకం పెట్టాడా? రమణకి, తల్లి వసుంధర అంటే ఎందుకు కోపం? వెంకటస్వామి తన రాజకీయ భవిష్యత్తు కోసం ఎటువంటి రాజకీయ ఎత్తులు వేసారు? చివరికి ఏమైంది అనే విషయాల కలబోతే 'గుంటూరు కారం' సినిమా.

దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌కి మాటల మాంత్రికుడు అని పేరుంది. అందుకని అయన సినిమాలలో చిన్న చిన్న సరదా మాటలు రాస్తూ ప్రేక్షకులని కట్టి పడేస్తూ వుంటారు. అలాగే అతని మాటల్లో, చిన్న వెటకారం, చిలిపితనం, ప్రాస ఇవన్నీ ఉంటాయి, అందుకే అతని మాటలని ప్రేక్షకులు బాగా ఆనందిస్తూ వుంటారు. ఈ 'గుంటూరు కారం' సినిమాలో త్రివిక్రమ్ శ్రీనివాస్, కేవలం మహేష్ బాబుని అతని అభిమానులకు ఎలా కావాలో అలా చూపించాలని అనుకున్నాడు. అందుకే మహేష్ ని దృష్టిలో పెట్టుకొని మాటలు రాసాడు. తల్లి సెంటిమెంట్ నేపథ్యంగా ఎంచుకొని మహేష్ ని ఒక మాస్ అవతారంలో చూపించారు. సరదాగా సాగుతూ, మధ్యలో మహేష్ బాబు తో దాన్సులు, పోరాట సన్నివేశాలు చేయిస్తూ మొదటి సగం పూర్తి చేయిస్తాడు. ఇక రెండో సగంలో కథ గురించి ఒక్కొక్కటీ విప్పుకుంటూ వెళతాడు. జయరాం, మహేష్ బాబు తండ్రీ కొడుకులు, ఎందుకు గుంటూరులో వున్నారు, మహేష్ బాబు, తల్లి రమ్యకృష్ణను కలుద్దాం అని వస్తే అమె ఎప్పుడూ అతన్ని కలవదు. ఒకరంటే ఒకరికి పడనట్టు వున్నా, వాళ్ళిద్దరి మధ్య వుండే ఆ తల్లి కొడుకుల అనుబంధాన్ని, వాళ్ళ మధ్య వచ్చే భావోద్వేగ సన్నివేశాలని బాగా చూపించగలిగాడు త్రివిక్రమ్. రమ్యకృష్ణ మీద దాడులు జరుగుతాయి, అందరూ అది వేరేవాళ్ళు చేయించారు అని అనుకుంటారు, చివరికి అది ఎవరు చేయించారు అనేది తెలిసాక అందరికీ ఒక షాక్ లా ఉంటుంది. ఈ సినిమాలో మహేష్ లో ఒక కొత్త అవతారం చూస్తారు. అతని దాన్సులు, డైలాగ్ డెలివరీ, గుంటూరు యాస, శ్రీలీలని లీడ్ చేసే విధానం, ఇలా అన్నీ కొత్తగా ఉంటాయి. అభిమానులను దృష్టిలో పెట్టుకొని చేసినవి ఇవన్నీ. స్క్రీన్ మీద పాటలన్నీ బాగుంటాయి. మహేష్ బాబు సినిమాలో ఈమధ్యకాలంలో మొదటిసారి బాగా దాన్సులు బాగా చేసాడు. సినిమా అంతా మహేష్ తన భుజాలమీద మోసుకున్నాడు. కామెడీ, భావోద్వేగాలు, దాన్సులు, పోరాట సన్నివేశాలు, ఒకటేంటి అన్నీ చాలా బాగా చేసి అంతా తానే అయ్యి సినిమాలో కనిపిస్తాడు. శ్రీలీల దాన్సులు అదరగొట్టింది. మీనాక్షి చౌదరి అతిథి పాత్రలో ఉన్నట్టు కనిపిస్తుంది. ప్రకాష్ రాజ్ కి చాలా కాలం తరువాత మళ్ళీ ఒక మంచి పాత్ర వచ్చింది, అతనికి ఇలాంటివి కొట్టిన పిండి, అందుకని చేసుకుపోయాడు. రమ్య కృష్ణ మహేష్ బాబు తల్లిగా చాలా బాగా చేసింది. వెన్నెల కిశోర్ ఈ సినిమాలో చాలా సేపు కనపడతాడు, అలాగే నవ్విస్తాడు కూడా. రావు రమేష్ అక్కడక్కడా కనపడినా, క్లైమాక్స్ లో మాత్రం ఒక్కసారిగా మెరుస్తాడు. బ్రహ్మాజీ పోలీసు ఇన్స్పెక్టర్ గా బాగా చేశారు. ఈశ్వరి రావుకి ఈ సినిమాలో మంచి పాత్ర లభించింది, అమె హుందాగా నటించి మెప్పించింది. అజయ్, అజయ్ ఘోష్, రాహుల్ రవీంద్రన్ ఇంకా మిగతా అందరూ తమ పాత్రల పరిధి మేరకు నటించారు.

కల్కి విడుదల తేదీ ఖరారు

మే 9న విడుదలకు మూవీ మేకర్స్ ఖరారు

ప్రభాస్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ వచ్చేసింది. చాలా కాలంగా వాళ్లు ఎదురుచూస్తున్న కల్కి 2898 సినిమా విడుదలపై స్పష్టత వచ్చేసింది. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. గత వారం రోజులుగా సోషల్ మీడియాలో పైరలే అభిమానులు అన్నట్టుగానే. కల్కి సినిమా రిలీజ్ విషయంలో మెగాస్టార్ సెంటిమెంట్ ను వాడేశారు. వైజయంతి మూవీస్ బ్యానర్ పై వచ్చి సూపర్ హిట్ అయినా జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమా రిలీజైన మే 9న కల్కి ని కూడా రిలీజ్ చేయనున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో ప్రభాస్ లుక్ నెక్స్ట్ లెవల్లో ఉంది. ఆ లుక్ కల్కి సినిమాపై అంచనాలు పెంచుతోంది. ఈ రిలీజ్ డేట్ ప్రమోషన్స్, కార్యక్రమాన్ని రేపు వ్యాప్తంగా ఘనంగా నిర్వహించింది చిత్ర యూనిట్. ఇక సంక్రాంతి పండగ సందర్భంగా కల్కి టీజర్‌ను కూడా విడుదల చేసి ఫ్యాన్స్‌కు సర్ప్రైజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే ఈ విషయంపై కూడా అధికారిక ప్రకటన రానుంది. ఇక కల్కి 2898 సినిమా విషయానికి వస్తే, టాలీవుడ్ ప్రముఖ నిర్మాత సంస్థ వైజయంతి బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొనె, దిశా పటాని నటిస్తుండగా, లోకనాయకుడు కమల్ హాసన్ విలన్ రోల్ లో కనిపించనున్నారు.

ప్రపంచవ్యాప్తంగా విడుదలైన కెప్టెన్ మిల్లర్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ వరుస సినిమాలతో అభిమానులకు ఉపోహాదకుండా చేసేందుకు రెడీ అవుతున్నాడు. ఈ స్టార్ హీరో టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం కెప్టెన్ మిల్లర్.అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 1600కుపైగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. కాగా కెప్టెన్ మిల్లర్ తెలుగు విడుదల తేదీపై ఏదో ఒక వార్త నెట్టింట హాల్ చల్ చేస్తూనే ఉంది. తాజాగా ఈ చిత్రం తెలుగులో ఎప్పుడు విడుదలవుతుందని తెలియజేస్తూ కొత్త డేట్‌ను ప్రకటించారు. కెప్టెన్ మిల్లర్ తెలుగు రాష్ట్రాల్లో జనవరి 25న విడుదల కానున్నట్టు వెల్లడిరచారు. ఈ చిత్రాన్ని తెలుగులో సురేశ్ ప్రొడక్షన్స్, ఏసియన్ సినిమాస్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాయి. ధనుష్, శివరాజ్‌కుమార్, ప్రియాంక మోహన్ తమ యాక్టింగ్‌తో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లారని ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది.

ఓటిటిలోకి వచ్చేసిన సర్కారు నౌకరి

ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయమైన సినిమా 'సర్కారు నౌకరి' సినిమా జనవరి 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో పాజిటివ్ టాక్‌నే సొంతం చేసుకున్న ఈ సినిమా.. సరికొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కిన చిత్రంగా ప్రశంసలు అందుకుంది. ఆకాష్ సరసన భావన హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రాన్ని అర్మే టెలీ షో బ్యానర్ పై దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు నిర్మించారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహించారు. అయితే ఈ సినిమా విడుదలైన 10 రోజులకే ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో జనవరి 12 నుండి ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. సంక్రాంతికి పెద్ద సినిమాలు రిలీజ్ కావడం, థియేటర్లు అన్ని పెద్ద సినిమాలకే బుక్కయిపోవడంతో.. మేకర్స్ ఈ సినిమాని ఓటీటీలోకి వదిలేశారు. ఓటీటీలో కూడా ఈ సినిమా మంచి అదరణనే రాబట్టుకుంటున్నట్టుగా తెలుస్తోంది. 'సర్కారు నౌకరి' కథ విషయానికి వస్తే.. మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన గోపాల్ (ఆకాష్)కు గవర్నమెంట్ ఉద్యోగం వస్తుంది. తన చుట్టు పక్కల ఉండే గ్రామాల్లో నిరోధ్ వాడటం గురించి అవగాహన కల్పించి.. నిరోధ్‌లను ప్రజలకి అందుబాటులోకి తీసుకువచ్చే జాబ్ అది. అయితే ఈ ఉద్యోగం తన భార్య సత్య (భావన)కి నచ్చదు. దీంతో తను కావాలో.. ఉద్యోగం కావాలో తేల్చుకోమని ఇట్టు వదిలి వెళ్ళిపోతుంది. వాళ్ల మధ్య గొడవకి కారణం, కండోమ్‌లు పంచుతున్న తన భర్తని ఆ ఊరి వాళ్లంతా హేళన చేయడం.. వాళ్లని అంటరానివాళ్లుగా చూస్తుందటంతో జాబ్ మానేయమని పోరు పెడుతుంటుంది. అయితే గోపాల్ మాత్రం జాబే కావాలనేంతగా తన భార్యను నిర్లక్ష్యం చేస్తాడు. అందుకు కారణం ఏమిటి? ఆకాశ్ గతం ఏమిటి? 90స్‌లో ఎయిడ్స్‌పై ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉండేది? చివరికి గోపాల్ తన 'సర్కారు నౌకరి'తో ఎలాంటి పోరాటం చేశాడు? తద్వారా ఏం సాధించాడనేదే సినిమా కథ.

ప్రజా సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

మల్కాజిగిరిలో పర్యటించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

మల్కాజిగిరి, జనవరి 12(నినారం న్యూస్): మల్కాజిగిరి నియోజకవర్గం లోని ప్రజా సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కృపానంద్, ఆర్ కె నగర్ ఇండోర్ స్టేడియం, విష్ణుపురి కాలనీ, ఎస్వీ నగర్, పలు కాలనీలలో శుక్రవారం పలు ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ ఎస్ జగదీష్ గౌడ్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు కృపానంద్ తాగునీటి సమస్య, కమ్యూనిటీ హాల్, ఆర్ కె నగర్ లోని ఇండోర్ స్టేడియంలో సీనియర్ సిటిజన్స్ లైబ్రరీ ప్రారంభోత్సవం, రైల్వే సమస్య, సిసి రోడ్లు, విష్ణుపురి కాలనీ లో రిటైనింగ్ వాల్, స్లాబ్స్, రోడ్లు, బాక్స్ డ్రైయిన్, నాలా నుండి పోల్స్ తొలగింపు లాంటి సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే స్థానికులు తమ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు నరసింగరావు, సీనియర్ నాయకులు శ్రీకాంత్, సతీష్, బంటి, రవిందే, నవీన్, మూర్తి, ఉపేందర్, శ్రీధర్ గౌడ్, వసంత, స్థానిక కాలనీల అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులంతా ఓటు హక్కు నమోదు చేసుకోండి

- ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్

కాచిగూడ, జనవరి 12 (నినారం న్యూస్): పట్టభద్రులంతా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి ఖమ్మం,నల్గొండ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్ గా నమోదు చేసుకోవాలని సూచించారు. 2020 వరకు డిగ్రీ పూర్తిచేసిన వారు దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 6వ తేదీ వరకు గడువు ఉందని పేర్కొన్నారు. గతంలో ఓటు వేసిన పట్టభద్రులు కూడా మరలా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలు జతచేసి మండల తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్ సైట్ లో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అర్హులైన గ్రాడ్యుయేట్స్ అందరూ ఓటర్లు గా నమోదు చేసుకోవాలని సూచించారు.

చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ధర్నా

స్నేహ చికెన్ కంపెనీ యాజమాన్యానికి వ్యతిరేకంగా.. ధర్నాకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే మర్రి, కార్పొరేటర్ లక్ష్మి

మల్కాజిగిరి, జనవరి 12 (నినారం న్యూస్): మల్కాజిగిరి చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక్ నగర్ చౌరస్తాలో శుక్రవారం స్నేహ చికెన్ షాప్ అవుట్లెట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమంను నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యాసం రాజ్యలక్ష్మి లు పాల్గొని వారికి మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికెన్ షాప్స్ అసోసియేషన్ వారి నిబంధనలకు విరుద్ధంగా షాప్స్ ను ఏర్పాటు చేయటం వల్ల చిన్న చిన్న చికెన్ దుకాణాలను ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న వారికి అన్యాయం చేసే విధంగా ఉండవద్దని, చిన్న దుకాణం దారుల కడుపు కొట్టవద్దని స్నేహ కంపెనీ యాజమాన్యానికి సూచించారు. అనంతరం చికెన్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు జి రాజు మాట్లాడుతూ మల్కాజిగిరి లోని తమ దుకాణాలకు కోళ్లను సరఫరా చేసే స్నేహ కంపెనీ, పెద్దపెద్ద దుకాణాలు ఏర్పాటు చేసి తమ పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు తమ దుకాణాలకు కోళ్ల సప్లై చేసే స్నేహ కంపెనీ మళ్లీ వాళ్లే సొంతంగా చికెన్ షాపులు తెరిస్తే తాము ఎలా బతకాలని ప్రశ్నించారు. ఇకనైనా స్నేహ కంపెనీ నిర్ణయాన్ని వెనక్కకు తీసుకొని తమ దుకాణదారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కార్పొరేటర్ ఎకే ముదుగోడ్, సీనియర్ నాయకులు ఐదుం పరశురాం రెడ్డి, రాము యాదవ్, మల్కాజిగిరి చికెన్ షాప్స్ అసోసియేషన్ ఓనర్స్ సభ్యులు హిదాయత్, ఆజం, శ్రీనివాస్ రెడ్డి, కాసిం, విజయ్ కుమార్, అజయ్ గౌడ్, పాషా, కన్నా యాదవ్, నరేష్, కాండల్, నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సోయల్, యాదగిరి, పెద్ద ఎత్తున అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S), Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741